ఆదివారం
గత వారంరోజుల్లో వార్తలపై వ్యంగ్యాస్త్రాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, ONGOLE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 279, పేజీలు : 10+2 వెల : 6.50


పంజాబ్ రైతులు వ్యర్థాల కాల్చివేత ఆపేయాలి: సుప్రీం

జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత

9లో

మంచి చెడులు గుర్తించి

# అండగా నిలవండి



మంగళవారం పుటపర్తిలో బహూకరించిన నాగలితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

## అన్నివర్గాల ప్రజాసంక్షేమానికి అహరహం కృషి చేశా..

## సత్యసాయి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి

## ఎన్నో విప్లవాత్మక మార్పులతో మీ భవిష్యత్తుకు బాటలు వేశా: సిఎం జగన్

## రైతుభరోసా నిధులను పంపిణి చేసిన ముఖ్యమంత్రి

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఓ విప్ల వాత్మకమైన మార్పులుతీసుకువచ్చి మంచి చేశామని, ఆ మంచే ప్రజా దరణగా మారి నన్ను ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళ వారం పుట్టపర్తిలో రైతుభరోసా, పిఎంకిసాన్ 5వ సంవత్సరం రెండవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించండి అని ఆయన కోరుకున్నారు. ప్రజాసంక్షేమంలో ఏ ప్రభుత్వం ఏమి చేసిందో తేడాను గుర్తించి ఆ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకున్నారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులు మాకు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు ప్రజా సంక్షేమంకంటే స్కాముల కోసమే ఆ నాడు ఆలోచించారు తప్ప అభి వృద్ధి చేసింది శూన్యమన్నారు. 14 సంవత్సరాల బాబు హయాంలో విప్లవాత్మకమార్పులు శూన్యమని, నేడు ఎన్నో విప్లవాత్మక మార్పులతో ప్రజా సంక్షేమానికి బాటలు వేశామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో అబద్ధాలు, మోసాలు ఎక్కువ అవుతాయి జాగ్రత్త సుమా, ప్రతి ఇంటికి కెజి బంగారం, బెంజ్ కారు అంటూ మోసాలకు గురి చేసే పరిస్థితులు దాపురిస్తాయన్నారు. 4సంవత్సరాల వైఎస్ఆర్‌సిపి పాల నలో మీ కుటుంబంలో మంచి జరిగిందా?లేదా? తెలుసుకొని మీ బిడ్డ లకు తోడుగా నిలవండని కోరారు. గెలవడానికి దేవుని దయ ప్రజలకు మంచిచేసినందుకు మీ దయా తప్ప ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.53లక్షల మంది ≫2



మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఫిర్యాదు చేస్తున్న నారా లోకేష్ ఇతర టిడిపి నేతలు

## అణచివేత వైఖరితో

# నిరంకుశ ప్రభుత్వం

## జగన్ సర్కార్‌పై గవర్నర్‌కు లోకేష్ బృందం ఫిర్యాదు

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభుత్వం నిరంకుశంగా, అణచివేత వైఖరితో వ్యవహరిస్తుందని తెలుగుదేశంపార్టీ నాయకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విపక్షాలపై అడుగడుగునా కక్షసాధింపు వైఖరితో వ్యవహరిస్తుందని అభియోగించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా ≫2



మంగళవారం కర్నూలులో రైతుగర్జన ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైతు గర్జన మహార్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గిడుగు

## అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వాలు

## ముఖ్యఅతిథిగా రఘువీరా రాక

# రైతును ఆదుకోండి

**కర్నూలుకలెక్టరేట్, నవంబర్7,ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని పల్లెలు దేశానికి పట్టుకొమ్మలమని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారని కాని నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను చిన్న చూపు చూస్తున్నాయని,రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నా నివారణ చర్యలు చేపట్టడంలేదని ఆంధ్ర ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు. మంగళవారం కర్నూలు,నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీగా రైతుగర్జన ర్యాలీ స్థానిక అంబేద్కర్ భవన్ నుండి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు,రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిడుగు రుద్ర రాజు మాట్లాడుతూ గుంటూరు, నర్సరావుపేట, ఆదోని, అనంతపురం జిల్లాల్లోని కరువు ప్రాంతాల ను పరిశీలించడం జరిగిందని ఇటీవల పల్నాడు ప్రాంతంలో శ్రీకాంత్ అనే యువరైతు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో విచారకరమని కౌలుకు తీసు కున్న భూమిని సాగుచేసుకోలేక పెట్టుబడి అధిక భారమై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆలూరు ప్రాంతంలో సుమారు 15 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్రంలో 685 మండ లాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 13 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం జాతీయ విపత్తు సంస్థ అంచనాల ప్రకారం వర్షాభావాన్ని బట్టి సుమారు 449 మండలాలు కరువు మండ లాలుగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపితే ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీ యమన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుం బాలకు రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పంటనష్టం కింద ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం, వినతిపత్రాన్ని కలెక్టర్ ద్వారా ముఖ్యమం త్రికి పంపాలని కోరడం జరిగిందని ఈ విధమైన రైతు గర్జన కార్యక్రమాలు రాష్ట్రం మొత్తం మీద చేపట్టడం జరుగుతుందని ఈనెల 9వ తేదీ విజయ నగరంలో,10వతేదీ శ్రీకాకుళంలో రైతుగర్జన ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రమం తా కరవు విలయతాండవం చేస్తుందని రాష్ట్రంలో చినుకు పడటంలేదని కాలువల కింద సాగుచేసు కున్న పంటలు కూడా పండటంలేదని అన్ని పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన ≫2



## చంద్రబాబు ఐఆర్‌ఆర్ కేసు ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. తదుపరి విచారణ ను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసారు. స్కిల్‌డెవలప్మెంట్ కేసులో చంద్ర బాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నందున ఆ గడువు వరకు ఆయనను అరెస్ట్ చేయబోమని ఏపీప్రభుత్వ అడ్వోకేట్ జనరల్(ఏజీ) హైకోర్టు తెలిపారు. మధ్యం తర బెయిల్ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. తొందరపాటు చర్యలేమీ తీసు కునే ఉద్దేశంలేదని ఏజీ తెలిపారు. రాజధాని నగర బృహత్ ప్రణాళిక,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నా యంటూ అందిన ఫిర్యాదుతో ఏపీ సీఐడీ చంద్రబాబుపై కేసు నమోదు చేసారు. చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఆయనకు బెయిల్ లభించింది. మంగళవారం ఆయన హైదారాబాద్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ చికిత్స చేయించుకున్నారు.

**ఇసుక స్కామ్‌లో చంద్రబాబుపై నమోదైన నేడు విచారణకు వచ్చే అవకాశం:** ఉచిత ఇసుక పథకం పేరుతో స్కామ్‌కు పాల్పడ్డారన్న అభియోగంతో చంద్ర బాబుపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు ≫2

# చత్తీస్‌గఢ్‌లో పోలింగ్ ఉద్రిక్తం

## సుక్మాజిల్లాలో నక్సల్స్ కాల్పులు, జవాన్‌కు గాయాలు

## మిజోరంలో 77.61%, చత్తీస్‌గఢ్‌లో 71% పోలింగ్

**రాయపూర్,నవంబర్7:** మధ్యాహ్నం 1గంటల వరకు మిజోరంలో 52.73శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 44.55శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈశాన్య రాష్ట్రం మిజోరంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగు తోంది. 11జిల్లాల వ్యాప్తంగా 40 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం 1గంట వరకు 52.73 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సెర్చిప్ జిల్లాలో రికార్డు స్థాయిలో 60.37శాతం పోలింగ్ నమోదు కాగా, లౌంగల్లాయ్ జిల్లాలో 59.31 శాతం పోలింగ్ నమోదైంది.

రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి లియాంజలా వెల్లడించారు. మొత్తం 40స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తుండగా..174 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అధికార మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్), ప్రధాన ప్రతిపక్షం జోరం పీపుల్స్ మూమెంట్ (జడ్‌పీ ఎం) అన్నిస్థానాలకూ ప్రాతిని ధ్యం వహిస్తుండగా.. బీజేపీ20, ఆప్ 4 స్థానాల్లో పోటీ చేస్తోంది. చత్తీస్‌గఢ్‌లో తొలి విడతగా 20స్థానాలకు



జరుగుతున్న పోలింగ్‌లో మధ్యా హ్నం 1గంటవరకు 44.55శాతం పోలింగ్ నమో దైంది. పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

సుక్మాజిల్లాలో నక్సలైట్లు జరిపిన కాల్పుల్లో ఒక సీఆర్‌పీఎఫ్ కమాండో తీవ్రంగా గాయపడ్డారు. అదే జిల్లాలోని బాండా పోలింగ్ స్టేషన్ సమీపంలో నక్స లైట్లకు భద్రత నడుమ పోలింగ్ కొనసాగిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికా రులు వెల్లడించారు.

తొలి విడతలో పోలింగ్ జరిగే 20స్థానాల్లో 223 మంది అభ్యర్థులు పోటీపడుతు న్నారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో మొత్తం 90స్థానాలుం డగా మిగతా 70స్థానాలకు ఈ నెల17న పోలింగ్ జరగనుంది.

## దొంగ ఓట్ల కేసు విచారణ నుంచి తప్పుకొన్న 'సుప్రీం'న్యాయమూర్తి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ దొంగ ఓట్లపై సుప్రీం కోర్టులో మంగళ వారం విచారణకు వచ్చింది. ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినందున ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు మిశ్రా ప్రకటించారు. ఏపీలో దొంగ ఓట్లపై మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఆధ్వర్యంలోని సిటిజెన్స్ ఫర్ డెమె క్రసీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేప ట్టింది. ఈ క్రమంలో కేసు విచారణ నుంచి తాను తప్పుకుంటున్నట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రకటించారు. దీంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలతో మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి బిఆర్ గవాయి సూచించారు. జస్టిస్ పికే మిశ్రా గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా వెళ్ళారు. దొంగ ఓట్ల కేసు విచారణ సందర్భంలో తన పూర్వ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకునే పీకే మిశ్రా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేసారు. అంతకు మించి ఆయన ఎటువంటి వా ఖ్యానం చేసారు. ఈ కేసు విచారణ ఏ బెంచి లిస్టు అవుతుందనే విషయంపై రెండు,మూడు రోజుల్లో స్పష్టత వచ్చే

## అంగన్‌వాడీ కేంద్రాల్లో

# పలు సంస్కరణలు

## పిల్లలకు పైలట్ ప్రాజెక్టుగా ఫ్లేవర్డ్‌మిల్క్ అందజేత

## ఆదివాసీ గురుకుల పాఠశాలల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియామకం

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ, శిశు సంక్షేమం ప్రధాన అభివృద్ధి లక్ష్యంగా అం గన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలను చేపట్టి నట్లు సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యంలో భాగంగా రక్తహీనత సమస్య పరిష్కారాన్ని ఒక నిర్దేశిత లక్ష్యంతో పూర్తి పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామీణ స్త్రీలల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. బాలింతలు,చూలింతల ఆరోగ్యం విష యంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇదే సందర్భంలో రూ.3,364 కోట్లతో సంక్షేమ హాస్ట ళ్ళతోసహా అన్ని గురుకుల పాఠశాలల్లో నాడు, నేడు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి హాస్టల్‌లో 10 రకాల వస్తువులను వంటగదిలో ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లా డుతూ హాస్టళ్ళ సంక్షేమానికి మొదటి విడుతలో భాగంగా హాస్టళ్ళ కోసం రూ.1500కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పనులన్ని వచ్చే యేడాది జనవరిలో ప్రారంభానికి కార్యచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. అంగన్‌వా డీలలో సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేసా మన్నారు. అంగన్‌వాడిల్లో పాలసరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వాటి ఫలితాలను సమీ క్షించాలన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరుశాతం పంపిణీ జరిగినట్లు అధికారులిచ్చిన సమాచారం పట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. డిసెంబరు 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్లేవర్డు మిల్క్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నా మన్నారు. మొదట పైలెట్ ప్రాజెక్ట్ కింద ముందుగా కొన్ని అంగన్‌వాడీ అమలు చేస్తా మన్నారు,ఆ తరు వాత మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీల్లో సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాల న్నారు, అంగన్‌వాడీలలో టాయిలెట్లు నిర్వహణ, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలన్నారు,మొత్తం మూడు దశల్లో నాడు,నేడు కార్యక్రమం అమలవు తుందన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళతో కలిపి 3013చోట్ల నాడు,నేడు పనులు జరుగుతు న్నాయన్నారు. ఇందులో భాగంగా సుమారు 1366 చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని హాస్టళ్ళన్నిం టిని కుడా నాడు,నేడులో యుద్ధప్రతిపాదికన బాగు చేయాలని సీఎం జగన్ సమావేశంలో ఆదేశించారు. హాస్టళ్ళు,అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్షేమానికి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్లు ప్రత్యేకంగా ఉం డాలన్నారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ్ కార్య క్రమం అమలులో లోపాలు తలెత్త కూడదన్నారు. ఈ పథకం కింద మనం మహిళలు,పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడు లేని రీతిలో రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ఆదిశలో మనం చర్యలను ≫2

## రూ.200 కోట్లతో బెజవాడ దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 7, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే భక్తులకు సౌక ర్యాలు కల్పించడమే గీటురాయిగా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. మంగళవారం ఆయన దుర్గమ్మ ఆలయాభివృద్ధికి రు.200 కోట్లతో రూపొందించ బోతున్న ముసాయిదా ప్రణాళికను ప్రజాప్రతినిధుల తో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలయా భివృద్ధికి కేటాయించిన ఈ నిధులతో దసరా ఉత్స వాలు, భవానీ మాలలు వంటి రద్దీ రోజుల్లో కూడా భక్తులకు సులభంగా దుర్గమ్మ దర్శనం, భోజన వసతి,తదితర అన్ని సౌకర్యాలను ఇందులో పొందుపరుస్తున్నామన్నారు. ఇప్పటివరకు 500 మంది ఒకేమారు భోజనం చేసే వసతిని సుమారు 2500మందికి భోజనం ఒకేసారి చేసేలా అన్నదాన ప్రాంగణంఏర్పాటు చేస్తామన్నారు. అలాగే భక్తులకు వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కనకదుర్గానగర్ వద్ద మల్టీలెవల్ కార్‌పార్కింగ్ ఏర్పా టు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్‌స్కామ్‌లో బయటపడిన చంద్రబాబు అక్రమాలు



## సిఎం జగన్ గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు లేదు: మంత్రి జోగి రమేష్

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మాజీ మంత్రి నారా లోకేష్‌కు సీఎం జగన్ గురించి మాట్లాడే కనీస అర్హత లేదని ఏపీ గృహనిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. సాక్షాత్తు రాజ్‌భవన్ వెలుపల లోకేష్ దురహంకా రంతో తమకు అడ్డువచ్చిన వారిని తొక్కుకుంటూ పోతామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ను ఉద్దేశించి మాట్లాడారన్నారు. తప్పులు చేస్తే చట్టం తన పనితాను చేసుకుంటూ పోతుందన్నారు. మంగళవా రం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఏపీ ప్రజ లు టీడీపీని ఓడించి,తుంగలో తొక్కారన్నారు. మళ్ళీ వచ్చే ఎన్నికల్లోను ఇదే పరిస్థితి అన్నారు. ఆయన తండ్రి చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా అనేక అక్రమాల్లో అడ్డంగా దొరికిపోయాడన్నారు. ఒక్కొ క్కటిగా ఆయన పాపాలు బయటకు వస్తున్నా యన్నారు. ఇందులో సీఎం జగన్ పాత్ర ఏమిటో చెప్పాలన్నారు. భయంలేని వాడు ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారో వెల్లడించాలన్నారు. ఏపీ గవర్నర్‌ను కలిసిన అనంతరం టీడీపీ నేత నారాలో లోకేష్ మీడియా ఎదుట చేసిన వ్యాఖ్యలపై మంత్రి జోగి రమేష్ తీవ్రంగా స్పందించారన్నారు. నారా లోకేష్‌కు ఈడీ,ఐటీ ఎవరి పరిధిలో ఉన్నాయో తెలియదా ? అని ప్రశ్నించారు.,లోకేష్ ఎటువంటి క్రూర మన స్తత్వం కలిగిన వాడే ఆయన మాటలే చెబుతున్నా యన్నారు..అణిచివేత,అక్రమాలు టీడీపీ లక్షణాల న్నారు. అందుకే బలహీనవర్గాలు ఆ పార్టీని పక్కన పెట్టాయన్నారు. అధికార మదంతో ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మా ఎంపీలు,ఎంఎల్ఏలను లాక్కున్నప్పుడు ప్రజా స్వామ్యం గుర్తుకు రాలేదా? అన్నారు. గవర్నర్‌కు ప్రజాస్వామ్యం,చట్టం గురించి తెలియదని లోకేష్ అనుకుంటున్నారు. సిద్ధార్థ లూథ్రా వంటి గంటకు రూ.కోటిన్నర తీసుకునే లాయర్లతో వాదించినా ఎందుకు బెయిల్ రాలేదో లోకేష్ చెప్పాలన్నారు.



మంగళవారం పుటపర్తిలో రైతుభరోసా మెగా చెక్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# మంచి చెడులు గుర్తించి అండగా నిలవండి

≫ రైతన్నలకు 2204.77 కోట్ల రైతుభరోసా పిఎం కిసాన్ సాయాన్ని నేడు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయన్నారు. నేటి ప్రభుత్వంలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేదన్నారు. రాష్ట్రంలో అర ఎకర ఉన్న రైతాంగం 50శాతం ఉన్నారని, పెట్టుబడికై రైతులు అప్పులు చేసి ఇబ్బంది పడుతున్న దృష్ట్యా రైతన్నలకు వైసిపి ప్రభుత్వం వైఎస్ఆర్ రైతుభరోసా అందజేసి అండగా నిలుస్తోందన్నారు. ప్రతి యేటా ఒక్కొక్క రైతుకు రూ.13,500ల చొప్పున ఇప్పటి వరకు ప్రతి రైతుకు రూ.65,500ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వ హయాంలో రైతుభరోసా క్రింద 33,209.81 కోట్లు రైతులకు అందించామన్నారు. 14సంవత్సరాలపాటు 3సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నచంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి నిరుపేద, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఏమిచేశారో చెప్పాలని ప్రశ్నించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో 10,700 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతన్నను చెయ్యిపట్టుకొని నడిపించే పరిస్థితి ఈ ప్రభుత్వంలో జరుగుతున్నదన్నారు. వైసిపి,టిడిపి ప్రభుత్వాలలో రైతు సంక్షేమంలో తేడాను గుర్తించాలన్నారు. గతటిడిపి ప్రభుత్వంలోఎప్పుడూ కరువు కాటకాలతోరైతులు తల్లడిల్లేవారని,నేడు వాటికి తావేలేదన్నారు.ఇన్‌పుట్ సబ్సిడీ, పంటనష్టపరిహారం సకాలంలోఅందిస్తున్నది వైసిపి ప్రభుత్వమేనన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి అందులో కనీస మద్దతు ధరకై ఆర్‌బికెల ద్వారా 8వేల కోట్లను వెచ్చించి రైతులకు అందించామన్నారు. గతంలో సున్నావడ్డీ,రుణమాఫీ, వంటివి అటకెక్కాయని, సున్నావడ్డీ అంటే ప్రస్తుత ప్రభుత్వంలో నిజమైన అర్థంతో అందిస్తున్నామన్నారు. భూముల రికార్డులను ఆధునీకరిస్తూ సమగ్ర భూ సర్వే చేపట్టడంతో పలు సమస్యలకు శాశ్వత పరిష్కారంకు మార్గం సుగమం అయ్యిందన్నారు. 20 సంవత్సరాలకు పైబడ్డ అసైన్డ్ భూములకు, చుక్కల భూములకు శాశ్వత భూ హక్కు కల్పిస్తున్నామని, ఆనాడు చంద్రబాబునాయుడు వీటిపై ఎందుకు దృష్టి సారించలేదని సిఎం ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో కరువు చూశాం,కరువు ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశారంటే రుణమాఫీ చేస్తామని రైతాంగాన్ని మోసం చేశారన్నారు.గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో రైతు సంక్షేమం కోసం 15వేల కోట్లు కేటాయించగా, నేడు 53 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి 1.75 లక్షల కోట్లు వెచ్చించామన్నారు. నేడు అక్కచెల్లమ్మల కోసం రూ.2.40 లక్షల కోట్లు వారి ఖాతాల్లోకి చేర్చామని, అవి చంద్రబాబు హయాంలో ఎవరిజేబుల్లోకి వెళ్ళాయో తెలియజేయాలన్నారు. చంద్రబాబుకు అధికారం ఎందుకు కావాలి? రాష్ట్రాన్ని దోచుకునేందుకు, పంచుకునేందుకా? అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభ్యర్థన మేరకు నియోజకవర్గంలోని 31రహదారుల అభివృద్ధికి రూ.35కోట్లు మంజూరుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కాగా, ముఖ్యమంత్రి ప్రసంగం ఆద్యాంతం ఎక్కడా కూడా శ్రీసత్యసాయిజిల్లా ప్రస్తావన లేకుండా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో అంటూ ముఖ్యమంత్రి ఉచ్చరించడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్ది రెడ్డిరామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, ఉష శ్రీ చరణ్, కాకాని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి ఛైర్ పర్సన్ బోయగిరిజమ్మ, ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తిప్పేస్వామి,మాలగుండ్ల శంకర్‌నారాయణ, సిద్ధారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి,అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, రాష్ట్ర రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగన్న, ప్రభుత్వ విద్యాసలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు,ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా వైస్ ఛైర్‌పర్సన్ జి.లక్ష్మీనరసమ్మ, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లీఃత, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సిడబ్ల్యూసి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, వాల్మీకి బోయ కార్పోరేషన్ ఛైర్మన్ పోగాకు రామచంద్రలతో పాటు వివిధ శాఖల రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అణచివేత వైఖరితో నిరంకుశ ప్రభుత్వం

≫ లోకేష్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ప్రభుత్వంపై పలు అభియోగాలతో కూడిన వినతి పత్రం అందజేసారు.టీడీపీ సామాజికవర్గాలపై 60వేలకు పైగా కేసులు ఎటువంటి ఆధారాలు లేకుండా పెట్టారన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి రాకుండా అడ్డుకున్నారన్నారు.గవర్నర్‌ను కలుసుకున్న అనంతరం నారా లోకేష్ రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై ఆధారాలు లేకుండా కేసులు పెట్టారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని గవర్నర్‌ను కోరామన్నారు. 53నెలల జగన్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీలపై జరిగిన దాడుల గురించి గవర్నర్‌కు వివరించామన్నారు.పదో తరగతి చదివే బాలుడు అమర్నాథ్‌గౌడ్ హత్యోదంతం మొదలుకుని దళితుడైన శ్యామ్‌కుమార్‌పై మూత్రంపోసి దాడి చేసిన ఘటన వరకు వివరించామన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి తెలియజేసామన్నారు. ప్రజల కోసం పోరాడితే దొంగకేసులు పెడుతున్నారన్నారు. భయం మా బయోడేటాలోనే లేదన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తా మన్నారు.దొంగఓట్లు చేర్చడంపై మా పోరాటం కొనసాగిస్తామన్నారు.ముఖ్యమంత్రి పేరుపైనా దొంగ ఓట్లు ఉన్నాయన్నాయన్నారు.అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం బృందం బుధవారం ఎన్నికల సంఘాన్ని కలుస్తుంది,జనసేనతో సంప్రదింపులు జరిపామన్నారు.త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సమస్య ఉందన్నారు.ఈ సమస్యలపై జనసేనతో కలిసి ప్రజాఉద్యమం చేపడతామన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,పీతల సుజాత,ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబు,దూళిపాళ నరేంద్ర గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబుకు కేటరాక్ట్ ఆపరేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కేటరాక్ట్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.ఇప్పటికే రెండు సార్లు గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చంద్రబాబు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఏఐజికి వచ్చిన చంద్రబాబు ఒకరోజు అక్కడే ఉండి పలు వైద్య పరీక్షలు చేయించుకొని ఇంటికి వెళ్లారు. సోమవారం మరోసారి ఆసుపత్రికి వెళ్లిన ఆయనకు వైద్యుల బృందం వివిధ వైద్యపరీక్షలు చేయడంతోపాటు చర్మ సంబంధిత చికిత్స అందించింది. మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో కేటరాక్ట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

# రైతును ఆదుకోండి



మంగళవారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

≫ పెట్టుబడి వృథాగా మట్టిపాలవుతుందని కావునా రైతుల బాధలను అర్థం చేసుకుని కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.రైతులను ఆదుకోకపోతే దూరప్రాంతాలకు వలస వెళ్లడం కూలీలుగా మారి ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ సె క్రటరీలు,టీడీ మయప్పన్,టీడీ జేడీ శీలం,కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్,రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎం.తులసిరెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఛైర్మన్ తాంతియ కుమారి,రా ష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏ.కరుణాకర్‌బాబు, కర్నూలు సిటీ అధ్యక్షులు జాన్ విల్సన్,ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బాబురావు :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మంత్రాలయ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాబురావు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలల్లో రాబోయే కాలంలో కాంగ్రెస్ రా ష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సహాయ సహకారాలు తీసుకుంటామని కాం గ్రెస్ నాయకులు అయినటువంటి రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వారి ఆదేశాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్తానని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



మంగళవారం ఉత్తరాఖండ్‌లోని కేదారనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ గాంధి

# ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

≫ న్యాయవాదులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు.ఈ కేసు బుధవారం విచారణకు వచ్చే అవకాశ మున్నట్లు ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు..ఉచిత ఇసుక పథకం పేరుతో చంద్రబాబు తదితరులు అనుచిత లబ్ధి పొందారని ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని ఏపీఎండీసీ డైరెక్టర్ సిఐడికి ఫిర్యాదు చేసారు. దాని మీదట సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారంలో చంద్రబాబు ఏపీ హైకోర్టును ముందస్తు బెయిల్ కోసం ఆశ్రయించారు.ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై సీఐడీ కేసు నమోదు చేయటం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటీషన్‌లో పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలు

≫ వేగవంతంగా చేపట్టాలన్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లబ్ధిదారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ తమ పాలనలో అమ్మ ఒడి,రైతు భరోసా, ఫించను కానుక,సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన,వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465 కోట్లు సుమారు నాలుగు కోట్ల లబ్ధిదారు బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు ఇచ్చామన్నారు. 45-60 ఏళ్లలోపు మహిళలకు చేయూతను అందిస్తామన్నారు.ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ.18,750లు ఇస్తామన్నారు. మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.దాదాపు కోటి మందికిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మందికిపైగా మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.తద్వారా కోటి మంది మహిళలకు చేతికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు,మహిళలు ఆర్థికంగా కుటుంబాలను స్థిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మహిళల జీవితాలను మారుస్తుం దన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుం దన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన మహిళలకు ఈ వైఎస్సార్ చేయూత ద్వారా పూర్తి ప్రయోజనం జరుగుతుందన్నారు.పారదర్శకంగా,సంతృప్త స్థాయిలో తాము ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ వర్గాల మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారనా న్నారు.వీరు సమర్ధకులు నుండి నిరాదరణకు గురయ్యారన్నారు. వీరంతా స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారన్నారు.చేయూత కింద ఎంపిక అయిన మహిళలకు అందించే సహాయం వారి జీవితాలను మార్చేందుకు ఉపయోగపడాలన్నారు.స్థిరమైన ఆదాయాలను కల్పించే దిశగా వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు.మహిళలకు సున్నా వడ్డీ రుణాలతో ఇప్పటికే ప్రయోజనం కలిగించామన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళల్లో రూ.45వేలు నగదు ప్రోత్సహం అందజేస్తున్నామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు.ఈ ఏడాది రూ.600కోట్లు కేటాయించామన్నారు.ఈ పథకం పట్ల అగ్రవర్ణ మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 864873
2nd Prize Rs.7000/- 69771
3rd Prize Rs.3500/-
03461 12979 32651 62112 66740
72364 72802 73632 96848 98978
4th Prize Rs.200/-
0799 1426 1701 1784 2382 3154 5831
6689 6875 8492
5th Prize Rs.100/-
0679 4811 5102 5478 5700 5847 5975
6679 6984 9900
6th Prize Rs.50/-
0134 1772 2887 5193 6391 7905 9254
0163 1911 2914 5306 6523 8032 9428
0237 1914 3101 5362 6543 8134 9474
0348 1936 3125 5527 6650 8176 9555
0526 1950 3293 5587 6674 8209 9582
0719 2000 3317 5620 6739 8257 9593
0838 2058 3414 5663 6746 8370 9616
1165 2303 3489 5750 6766 8526 9648
1422 2316 3576 5816 6922 8825 9707
1452 2442 3927 5875 7202 8927 9805
1506 2444 4354 5895 7459 8956
1614 2470 4553 5921 7605 8998
1631 2553 4571 6184 7669 9110
1681 2595 4949 6246 7773 9194
1761 2702 4963 6281 7876 9232

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 659509
2nd Prize Rs.7000/- 96749
3rd Prize Rs.3500/-
06814 14594 15543 19509 28069
40551 58941 70885 78443 91943
4th Prize Rs.200/-
0240 0440 0463 1238 1675 2396 2639
2903 2938 9153
5th Prize Rs.100/-
0309 0465 2413 4930 6820 7448 8249
8611 9679 9834
6th Prize Rs.50/-
0124 1841 3166 4746 6156 7223 8758
0265 1843 3300 4995 6252 7365 8818
0297 1873 3475 5009 6337 7416 8885
0349 2128 3781 5359 6396 7619 9021
0351 2137 3880 5431 6410 7671 9169
0371 2145 3950 5436 6471 7681 9212
0430 2337 4030 5445 6568 7735 9523
0562 2343 4065 5551 6633 7737 9552
0745 2490 4077 5646 6674 7800 9609
0802 2560 4151 5650 6687 8409 9857
1211 2563 4220 6026 6731 8482
1277 2615 4495 6039 6791 8483
1412 2718 4526 6058 6848 8555
1551 2774 4617 6084 6872 8624
1827 3081 4685 6142 7020 8728

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 757728
2nd Prize Rs.7000/- 54125
3rd Prize Rs.3500/-
07068 17973 33632 50548 53494
55543 61428 66107 66920 69661
4th Prize Rs.200/-
1316 1321 1580 2572 3630 4741 4871
8564 8571 9805
5th Prize Rs.100/-
0045 1262 1804 3692 4687 5017 5567
6844 7242 9267
6th Prize Rs.50/-
0293 2244 3330 4324 5523 7862 8899
0506 2276 3375 4340 5585 7957 8941
0580 2317 3400 4429 5597 7999 9065
0647 2355 3424 4491 5934 8020 9068
1015 2490 3492 4565 6016 8025 9350
1081 2582 3783 4639 6282 8063 9503
1201 2585 3884 4826 6473 8067 9542
1204 2762 3951 5054 6984 8104 9706
1297 2825 3971 5154 7298 8160 9855
1313 2974 3978 5162 7316 8185 9957
1372 3061 3982 5189 7416 8320
1750 3097 4085 5232 7489 8556
1890 3235 4195 5412 7543 8632
1969 3326 4212 5441 7736 8674
2109 3329 4271 5472 7831 8859

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 568192
2nd Prize Rs.7000/- 43546
3rd Prize Rs.3500/-
01023 28904 33225 40054 64487
68119 76878 80857 82382 83371
4th Prize Rs.200/-
0651 1461 2442 2882 4313 4782 5174
6369 8186 9136
5th Prize Rs.100/-
0022 2534 4742 5065 5103 5440 6999
7575 8280 8762
6th Prize Rs.50/-
0077 1315 2822 4469 5871 7132 8824
0138 1454 3033 4470 6024 7359 8865
0149 1485 3211 4523 6171 7373 9215
0238 1743 3237 4552 6383 7454 9228
0350 1795 3344 4597 6404 7578 9285
0488 1857 3355 4738 6610 7675 9401
0611 1981 3434 4816 6643 7697 9453
0763 2053 3636 4975 6764 7707 9489
0863 2165 3974 5157 6771 7832 9843
0888 2199 4064 5253 6792 7935 9931
0962 2220 4269 5288 6987 7937
1178 2254 4296 5533 7038 8353
1230 2373 4314 5572 7057 8463
1260 2426 4353 5638 7088 8532
1281 2434 4395 5826 7094 8562

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 998611
2nd Prize Rs.7000/- 19913
3rd Prize Rs.3500/-
25766 46670 47349 54939 56110
61381 67345 75874 77628 87695
4th Prize Rs.200/-
0134 0812 2014 2315 2586 4701 5256
6174 7616 9797
5th Prize Rs.100/-
0564 0579 3511 4240 4560 4582 5515
7017 8365 8593
6th Prize Rs.50/-
0204 1433 2838 4050 6202 7429 8412
0435 1468 2959 4150 6206 7553 8823
0479 1614 2981 4174 6231 7731 9014
0617 1664 2987 4199 6235 7739 9086
0785 1781 3081 4764 6274 7873 9244
0829 1872 3137 4783 6340 8010 9698
1040 2089 3309 4907 6576 8101 9765
1061 2206 3336 5109 6689 8114 9844
1086 2244 3449 5146 6808 8121 9925
1088 2582 3498 5649 6834 8139 9928
1105 2618 3513 5692 7067 8250
1140 2622 3544 5856 7226 8286
1181 2660 3612 5928 7245 8315
1187 2737 3614 6104 7397 8391
1270 2792 3678 6151 7418 8406

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 672916
2nd Prize Rs.7000/- 71199
3rd Prize Rs.3500/-
04407 16422 29038 31047 41857
44643 47748 52985 53916 63224
4th Prize Rs.200/-
1041 1890 2046 2240 2567 3321 4712
5361 8122 8182
5th Prize Rs.100/-
2468 3516 4390 5132 6148 6834 7036
7270 8384 9418
6th Prize Rs.50/-
0027 2199 3870 5150 6470 7335 9133
0394 2284 3995 5310 6486 7388 9320
0475 2292 4037 5318 6560 7429 9421
0676 2312 4040 5380 6566 7501 9431
0730 2321 4048 5393 6591 7541 9522
0955 2738 4292 5534 6811 7607 9537
1149 2926 4295 5782 6873 7672 9547
1216 2955 4458 5822 6920 7715 9656
1345 3025 4660 5957 6974 7864 9816
1630 3070 4724 6063 7055 8080 9879
1649 3184 4766 6171 7093 8317
1705 3278 4887 6189 7142 8914
1744 3285 4997 6303 7165 8929
1758 3328 4998 6441 7226 9052
2074 3745 5141 6466 7331 9122

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 276167
2nd Prize Rs.7000/- 76687
3rd Prize Rs.3500/-
02369 14781 30697 30980 40887
46726 56841 63101 73828 87924
4th Prize Rs.200/-
0901 1871 2056 3560 3984 5731 6320
7386 8335 9549
5th Prize Rs.100/-
0208 0448 4472 5042 6149 7319 7902
8013 8671 9656
6th Prize Rs.50/-
0057 1138 2953 4183 6137 7748 9187
0205 1269 2994 4301 6267 7766 9305
0259 1488 3106 4504 6328 7944 9463
0267 1875 3160 4638 6388 8011 9471
0313 1919 3258 4808 6396 8255 9569
0356 2063 3326 4878 6647 8288 9645
0381 2085 3650 5105 7151 8511 9676
0385 2256 3722 5173 7175 8585 9890
0669 2335 3773 5464 7211 8834 9945
0767 2409 3889 5516 7217 8885 9980
0771 2434 3935 5532 7270 8887
0846 2518 3939 5717 7328 8894
0951 2746 4019 6003 7392 8919
1062 2752 4048 6050 7562 8986
1107 2802 4131 6120 7726 9076

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 494385
2nd Prize Rs.7000/- 29316
3rd Prize Rs.3500/-
02846 05902 07528 23493 50210
64574 83088 91790 94688 98398
4th Prize Rs.200/-
0400 1294 1912 3462 5372 6445 7023
7359 8253 8545
5th Prize Rs.100/-
0980 3442 3977 4291 5740 6776 7268
7973 8429 9709
6th Prize Rs.50/-
0054 1173 2641 3778 6062 7245 9218
0074 1297 2644 3797 6301 7333 9248
0136 1303 2760 3876 6311 7506 9394
0173 1462 2822 3916 6320 7510 9431
0197 1515 2880 4396 6422 7596 9642
0431 1549 2916 4439 6432 7766 9824
0451 1579 2992 4441 6447 7884 9840
0547 1680 3046 4514 6502 8011 9847
0549 1749 3079 4899 6505 8017 9934
0566 2018 3203 5033 6590 8170 9978
0664 2158 3299 5545 6660 8440
0745 2195 3392 5664 7095 8533
0792 2325 3471 5697 7130 8733
1024 2570 3608 5949 7172 8812
1029 2620 3712 5979 7210 9056

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 358284
2nd Prize Rs.7000/- 47590
3rd Prize Rs.3500/-
11259 18383 25138 28744 33648
37200 50112 56345 88311 98410
4th Prize Rs.200/-
0637 0776 1114 5019 5716 7594 8695
9501 9860 9930
5th Prize Rs.100/-
1706 2634 3901 4686 4713 4890 5351
6094 7344 8963
6th Prize Rs.50/-
0106 1458 3126 5237 6202 7171 8865
0230 1474 3127 5279 6317 7235 8956
0337 1580 3161 5327 6349 7281 8974
0436 1598 3278 5330 6390 7461 9183
0482 1678 3627 5426 6469 7588 9395
0576 1693 3730 5818 6470 7819 9423
0725 1869 3755 5841 6629 7848 9495
0824 1936 3839 5860 6644 7971 9626
0846 2082 3891 5866 6678 8029 9714
0936 2111 3902 5903 6871 8097 9925
1018 2130 3948 5948 6983 8147
1032 2399 3998 6003 6988 8189
1083 2462 4336 6061 6997 8486
1218 2516 4837 6142 7068 8503
1452 2934 5018 6176 7129 8856

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 946846
2nd Prize Rs.7000/- 34714
3rd Prize Rs.3500/-
03950 09574 36805 58004 64813
68213 76485 79996 84122 93064
4th Prize Rs.200/-
0538 1066 1150 1820 2909 4572 5217
5773 8143 8622
5th Prize Rs.100/-
0185 1022 1024 2246 2954 3884 3944
5399 7952 8221
6th Prize Rs.50/-
0065 1948 3135 5033 6581 7654 9140
0190 1974 3148 5081 6582 7860 9186
0727 2151 3240 5116 6683 7866 9540
0792 2258 3257 5183 6720 8013 9683
0810 2438 3813 5391 6728 8028 9697
0862 2511 3917 5611 6776 8086 9713
1054 2535 3985 5781 6816 8301 9750
1221 2582 4118 5981 7069 8334 9901
1293 2638 4203 5985 7182 8375 9902
1504 2684 4292 6051 7340 8402 9932
1507 2815 4378 6124 7431 8425
1575 2840 4405 6175 7501 8800
1707 2914 4637 6267 7531 8868
1761 2999 4876 6440 7559 8949
1870 3094 4906 6506 7580 8983

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 173336
2nd Prize Rs.7000/- 95206
3rd Prize Rs.3500/-
16501 27273 27904 38421 38898
49942 51230 62648 73927 84349
4th Prize Rs.200/-
0128 0274 0976 2620 4350 5431 5598
5962 6911 8033
5th Prize Rs.100/-
0265 0934 1039 2166 3334 4710 7219
7284 7540 9126
6th Prize Rs.50/-
0001 1643 2940 4658 6004 7606 8950
0085 1731 3019 4782 6243 7684 8963
0133 1773 3088 4950 6250 7758 8977
0183 1779 3135 5173 6381 7922 8982
0245 2005 3290 5310 6684 8039 9262
0350 2092 3325 5319 6704 8136 9462
0429 2248 3365 5377 6729 8221 9498
0495 2361 3385 5644 6744 8242 9551
0580 2476 3663 5658 6871 8315 9559
0947 2492 3781 5675 7099 8486 9990
1015 2582 3909 5696 7207 8630
1207 2593 4244 5729 7225 8706
1549 2679 4286 5772 7240 8750
1577 2778 4303 5780 7441 8831
1583 2809 4612 5907 7446 8907

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 761109
2nd Prize Rs.7000/- 72782
3rd Prize Rs.3500/-
15541 26477 37168 48752 59744
61456 72394 83765 94343 94838
4th Prize Rs.200/-
0299 2901 2920 3111 3837 7322 7504
9150 9662 9736
5th Prize Rs.100/-
0347 1503 3661 3927 6116 6815 6991
7777 8885 9622
6th Prize Rs.50/-
0025 0920 2870 4479 6081 7265 9288
0045 0937 3177 4536 6228 7351 9297
0329 1309 3259 4952 6231 7450 9384
0333 1436 3420 5024 6241 7568 9452
0337 1494 3486 5148 6303 7861 9471
0362 1508 3496 5319 6330 7879 9663
0365 1544 3508 5406 6347 8007 9684
0580 1549 3609 5478 6365 8284 9690
0632 1708 3682 5481 6377 8402 9863
0711 1753 3831 5620 6406 8435 9914
0735 1772 3942 5688 6585 8454
0762 2274 3952 5780 6756 8588
0794 2497 4110 5933 7183 8644
0815 2836 4130 5961 7185 8958
0870 2855 4392 6049 7211 9196

# కుమారుడికి బర్త్‌డే గిఫ్ట్‌గా గ్రెనేడ్
## అదికాస్తా పేలి మిలటరీ అడ్వైజర్ మృతి..!

**మాస్కో,నవంబర్7:** ఉక్రెయిన్‌కు చెందిన ఓ సైనిక సలహాదారుడికి గ్రెనేడ్‌ల పెట్టే బహుమతిగా వచ్చింది. దీనిని అతడి కుమారుడికి చూపే క్రమంలో ఒకటి పేలింది. తన కుమారుడికి గ్రెనేడ్‌ను చూపించే క్రమంలో ఉక్రెయిన్ అత్యున్నత సైనిక అడ్వైజర్ ఒకరు ప్రాణాలు కోల్పోయారు. అతడు ఆ దేశ మిలటరీ కమాండర్ ఇన్ చీఫ్ సలహాదారుడిగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకొంది. "నా స్నేహితుడు, సహాయకుడు మేజర్ హెన్నాడి చెస్ట్యకోవ్ విషాదకర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయాడు. అతడికి వచ్చిన బహుమతుల్లో గుర్తు తెలియని పరికరం పేలి మృతి చెందాడ్ను అని జనరల్ వాలేరి జలుజ్నీ ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనపై ఆ దేశ ఇంటరీయర్ మినిస్టర్ ఇగోర్ క్లైమెంకో వెల్లడించారు. హెన్నాడి కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా బహుమతుల రూపంలో ఒక గ్రెనేడ్‌ల పెట్టె వచ్చింది. దీనిని అతడు తన కుమారుడికి చూపించాడు. ఆ సమయంలో ఆ బాలుడు గ్రెనేడ్‌ను చేతిలోకితీసుకొని దూరంగా వెళ్లాడు. ఈ క్రమంలో అది పేలింది. హెన్నాడికి దానిని ఎవరు గిఫ్ట్‌గా ఇచ్చారో గుర్తించాం. మరి కొన్ని గ్రెనేడ్లు కూడా ఆ బహుమతుల్లో ఉన్నట్లు కనుగొన్నాం. దర్యాప్తు కొనసాగుతోంద్ధి అని వెల్లడించారు. ఈ ఘటనలో 13 ఏళ్ల హెన్నాడి కుమారుడు కూడా తీవ్రంగా గాయపడ్డారు. తొలుత పోలీసులు దీనిని గిఫ్ట్‌బాంబు ఘటనగా అనుమానించారు. కానీ ఆ తర్వాత అది సహచరుడి నుంచి అందిన బహుమతిగా గుర్తించారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రష్యాతో యుద్ధం మొదలైన నాటి నుంచి అతడు చురుగ్గా ఉక్రెయిన్ సైనిక వ్యూహాలను నడుపుతున్నారు. గతేడాది ఇలానే ఓ బొమ్మలో పేలుడు పదార్థాలను ఉంచి క్రెమ్లిన్ సన్నిహితుడిగా పేరున్న ఓ మిలటరీ బ్లాగర్‌కు పంపాను. అది పేలి అతడు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# బీహార్ కీలక నిర్ణయం.. రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రతిపాదన

**పాట్నా, నవంబర్ 7:** బీహార్‌లో ప్రసుతమున్న 50శాతం రిజర్వేషన్లను 65శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రతిపాదించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింద. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన వారికి న్యాయ సర్వీసులు, ప్రభుత్వ న్యాయ కళాశాలలు, యూనివర్సిటీలోలన 10శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు నీతీశ్ ప్రభుత్వం ఇటీవేల ప్రకటించిన విషయం తెలిసిందే తాజాగా ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ లభిస్తుంది. ప్రస్తుతం ఓబీసీ, ఈబీసీలు కలిపి 30శాతం ఉండగా.. తాజా పెంపుతో అవి43శాతం కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.దీంతో రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి చేరుకుంటాయి.

# క్రికెట్ బోర్డును రద్దు చేసిన శ్రీలంక
## భారత్‌పై 55 రన్స్‌కే ఆలౌట్ పర్యవసానం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రపంచ కప్‌లో శ్రీలంక ఘోరంగా పరాజయం పాలైంది. ఇప్పటి వరకూ ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన లంక జట్టు బంగ్లాదేశ్‌పై గెలిచి ఈ మెగా టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత మళ్లీ ఓటముల దారి పట్టింది. ఇంగ్లాండ్‌పై విజయం మినహా ఈ టోర్నీలో శ్రీలంక టీమ్‌కు చెప్పుకోవడానికి ఏమీ మిగల లేదు. ప్రధానంగా భారత్‌పై 55 పరుగులకే శ్రీలంక టీమ్ ఆలౌట్ కావడం జట్టు మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసింది. ఈ మ్యాచ్‌లో కనీస ఆట తీరును కూడా ప్రదర్శించలేకపోయి భారత్‌పై అవమానకర రీతిలో ఓడిపోవడం జరిగింది. శ్రీలంక జట్టు ఏకంగా 5 గురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఈ విధంగా వరుస పరాజయం పాలవుతున్న శ్రీలంక టీమ్ వ్యవహారి శైలి, సమర్థత పట్ల ఆ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ నేపథ్యంలోనే శ్రీలంక క్రీడా శాఖ మంత్రి రోషన్ రణసింఘే సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా లంక క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ కీలక నిర్ణయాన్ని అమలు చేశారు. క్రికెట్ టీమ్‌లో అవినీతి ఎక్కువగా ఉందని, తక్షణమే మధ్యంతర బోర్డును ఏర్పాటు చేస్తూ తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కొత్త మధ్యంతర బోర్డుకు అర్జున రణతుంగను ఛైర్మన్‌గా నియమించారు. ఈ ప్యానెల్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, క్రికెట్ బోర్డు మాజీ ప్రెసిడెంట్‌తో కలిపి ఏడుగురు సభ్యులను నియమించారు. మరి ఈ సారి ఈ నూతన బోర్డు ఎటువంటి జట్టును ఎంపిక చేస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా తయారయింది.

# దేశంలో కరోనా తాజా కేసులు-8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,392 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,904మంది కోలుకోగా 194 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 08-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి ఉ.8.23, పుబ్బ రా.7.19
వ.రా.3.18-5.08
దు.ఉ.11.28-12.13
శుభసమయం ఉ.6.00-7.00
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభప్రదమైన చర్చలలో పాల్గొంటారు. కష్టించి పనిచేసే తత్వం వలన లాభపడతారు.

**వృషభం :** విదేశీయాన యత్నాలు సానుకూల పడతాయి. కొత్త వారితో పరిచయం ఏర్పడుతుంది.

**మిథునం :** ఆర్థికపరమైన సర్దుబాట్లు నేర్పుగా చేయగలుగుతారు. ఆర్థికంగా ఇబ్బందులు చోటు చేసుకోవు.

**కర్కాటకం :** గృహోపకరణ వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రశాంతత కలిగి ఉంటారు.

**సింహం :** కాంట్రాక్టుదారులకు లాభసాటిగా ఉంటుంది. రాయబారాలు సాగిస్తారు.

**కన్య :** క్రమబద్ధమైన ప్రణాళికలను రూపొందించుకుంటారు. ఇరువర్గాల మధ్యలో సయోధ్యను కుదర్చగలుగుతారు.

**తుల :** ఉచిత సలహాలు ఇచ్చేవారి వలన విసుగు కలుగుతుంది. నూతన వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** ప్రతి విషయంలోనూ ఆచితూచి నేర్పుగా వ్యవహరిస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**ధనుస్సు :** మీ పరోక్షంలో మీపై నేరారోపణలు చేస్తున్న వారిని గుర్తించగలుగుతారు.

**మకరం :** వాయిదా వేయకుండా పనులను సానుకూల పరచుకోవడం చెప్పదగినది.

**కుంభం :** ముఖ్యమైన అగ్రిమెంట్లలోని కీలకమైన లోపాలు మీ దృష్టికి వస్తాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## మరో యేడాది పాటు ఎస్వీబిసి ఛైర్మన్‌గా సాయికృష్ణయాచేంద్ర

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు జరిగే నిత్యకైంకర్యాలు, సేవలతోబాటు ఇతరత్రా ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు, దేశంలోని హిందూ ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు ఎస్వీబిసి ప్రసారం చేస్తోంది. ఈ ఛానెల్ అభివృద్ధి, పాలనా వ్యవహారాలు, నాణ్యమైన కార్యక్రమాలు పర్యవేక్షణ, నిర్వహణకు నియమితులైన ఛైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణయాచేంద్ర పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ దేవాదాయ రెవెన్యూశాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ యాచేంద్ర ఆధ్వర్యంలో ఎస్వీబిసి మెరుగైన నాణ్యమైన కార్యక్రమాలు ప్రసారమవుతున్నాయి.

## రాష్ట్రంలో రైల్వే కారిడార్ పనులతో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. గుంటూరు న ఉంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి 19 వరకు, డోన్ ను ంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 20 వరకు వారం రోజులపాటు రద్దు చేశారు. గుంటూరు-కాచిగూడ-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17251/52 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 13 న ఉంచి 19 వరకు రద్దు చేశారు. కాగా విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఈ నెల 14 న ఉంచి 20 వరకు రద్దు చేశారు. కాచిగూడ-నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92, ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07783 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-మాచర్లల మధ్య తిరిగే నెంబర్ 07779 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, మాచెర్ల-నడికూడి-మాచెర్లల మధ్య తిరిగే నెంబర్ 07580/79 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మాచర్ల-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 07780 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 0 7788 ప్రత్యేక రైలు సర్వీసులను ఈనెల 13 నుంచి 19 వరకు రద్దు చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

**రాజంపేట అర్బన్, నవంబరు 7 ప్రభాతవార్త** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించాలని నిర్ణయం తీసుకుంది. జగన్‌సర్కార్ తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో భాగంగా సచివాలయాల వారిగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు సిద్ధం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ యేడాదిలోగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని నిర్ణయం తీసు కున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించే పనిని అప్పగిం చేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. ఈ పనిని వైద్య ఆరోగ్యశాఖ మౌళిక సదుపాయాల సంస్థకు అప్పగించింది.

# 'ప్రయోగాత్మకంగా బండారుపల్లిలో పశుఆరోగ్య సురక్ష' శిబిరం

### - జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి



పశువైద్యశిబిరంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పశు ఆరోగ్య సురక్ష ప్రయోగాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల సుమారు పాతిక గ్రామాల నుంచి వేలాది పశువులను రైతులు తీసుకొచ్చి వైద్యపరీక్షలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని పశుసంవర్ధక శాఖ సంచాలకులు అమరేంద్ర కుమార్, అదనపు సంచాలకులు వెంకటరావు, సత్యకుమారిలో పర్యవేక్షించారు. నోరులేని జీవాలకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వటం జరిగింది.

**మనుషులకు ఆరోగ్యశ్రీ:పశువులకు పశుఆరోగ్య సురక్ష:** పశువైద్యశిబిరాన్ని పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ముఖ్యమంత్రి దీర్ఘాలోచనను ప్రశంసించారు. ప్రభుత్వం మనుషులకే కాకుండా నోరులేని జీవాలు పశువుల సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకొని వైద్యశిబిరాలను నిర్వహించటం సమాజం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి గల గుర్తింపుకు, మానవత్వానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో పశు ఆరోగ్య సురక్ష ఒకటని దీనిని తిరుపతి పుణ్యక్షేత్రం జిల్లా మరో పుణ్యక్షేత్రం, పాడి పరిశ్రమలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం బండారుపల్లిలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పశువైద్యశిబిరం విజయవంతం అయ్యిందన్నారు. ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమను గుర్తించిన పశుసంవర్ధక శాఖ అధికారులు ఏర్పాటు చేయటం వారిలోని వృత్తి ధర్మానికి నిదర్శనం అన్నారు. గ్రామంలోనూ పరిసర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు, వాలంటీర్లు ఇంటింటా తిరిగి పశువులను గుర్తించారన్నారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసారని తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసారన్నారు. ఈ శిబిరంలో పాడిరైతులకు సంబంధించిన పశువులకు ఇంటి వద్దనే నాలుగు రకాల వైద్యపరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపినట్లు వివరించారు. భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో శిబిరాలు నిర్వహించుటకు పశుసంవర్ధకశాఖకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓ వైపు రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తూ వారిని ఆదుకొనుటకు రూ.74కోట్లు ఖాతాల్లో వేసారన్నారు. ఇక మనుషులకు జగనన్న ఆరోగ్య సురక్ష'కార్యక్రమాలను 45 రోజుల పాటు నిర్వహించారన్నారు. పశుసంవర్ధక శాఖ పశువులకు టోకెన్లు జారి చేసి వైద్యపరీక్షలు నిర్వహిస్తారని టోకెన్లు అందని వారు ఽకూడా శిబిరాలకు పశువులను తీసుకొస్తే వైద్యపరీక్షలు జరపటానికి ఆదేశించామన్నారు. ఈ శిబిరాలకు సంబంధించి రైతుల సూచనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే తాము ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇక రైతుల భూములకు రక్షణ కల్పించుటకు పక్కా హద్దులు ఏర్పాటు చేసామన్నారు. ఽభూరక్ష-భూహక్కు' కార్యక్రమాల ద్వారా వివాదరహిత భూములకు భూ హక్కు పత్రాలు అందజేస్తామన్నారు. పశుసంపద ఆరోగ్య పరిరక్షణ దిశగా జగనన్న పశుఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది మీ ఇళ్ళకు వచ్చి సర్వే చేసారా? అని కలెక్టర్ రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ఇలాంటి వైద్యశిబిరాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్‌డిఏ ఛైర్మెన్ సంతోష్, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, జడ్పిటిసి తిరుమలయ్య, మండల వైకాపా అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్ అధ్యక్షుడు జనార్ధన్‌యాదవ్, బండారుపల్లి సర్పంచ్ జీవిత, మాజీ మండలాధ్యక్షుడు ఎం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖునికిషోడశాభిషేకాలు

## సందడిగా సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వ రాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడ షాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా



కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టు కుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.


కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి హరిప్రకాశ్‌ను తొలగించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆర్.హరి ప్రకాశ్‌ను తొలిగిస్తూ ఏపీ ప్రభుత ్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్‌ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ పేరుతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. సేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న హరి ప్రకాశ్‌పై పలు ఆ శాఖ ఉద్యోగుల నుంచే ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగులను వేధించడం, కొన్ని సందర్భాల్లో అకారణంగా చార్జ్ మోములు ఇవ్వడం చేస్తున్నారనే అభియోగాలున్నాయి. అంతే కాకుండా ఆయన పలు అక్రమ బదిలీలు చేసారంటూ ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు. కొందరు ట్రెబ్యునల్‌కు వెళ్ళే ప్రయత్నాల్లోను ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై శాఖపరమైన విచారణలో కొన్ని అభియోగాలకు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ పరిస్ధితుల నడుమ ఆయనను స్టేట్ ఆడిట్ డైరెక ్టర్ ఇన్‌చారి ్జ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలిగించింది. ఈ బాధ్యతను స్టేట్ ఆడిట్ విభాగంలోని సంయుక్త సంచాలకురాలు విజయభారతీకి పూర్తి అదనపు బాధ్యతలపై అప్పగించాలని ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్‌ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ తన ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## ఓవర్ యాక్షన్ ఎందుకు జోగి?

### - అయ్యన్నపాత్రుడు ట్వీట్



**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓవర్ యాక్షన్ ఎందుకు జోకర్ జోగి? విషయం లేక ప్రజల గుండెల్లో గుండుసున్నాగా మిగిలింది జగన్... ప్రజల పక్షాన నిలబడి హీరో అయ్యింది లోకేష్.. అంటూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు మంగళవారం సాయంత్రం ట్వీట్ చేశారు. జగన్ టెన్త్ పేపర్లు కాపీ కొట్టి ఫెయిల్ అయ్యారని, లోకేష్ స్టార్‌ఫోర్డ్‌లో ఎంబిఏ చేశారన్నారు.. జగన్‌కి జైల్ మేట్స్ ఉంటే లోకేష్‌కు క్లాస్‌మేట్స్ ఉన్నారని తెలిపారు. లోకేష్ ది కాలేజ్ లైఫ్..జగన్‌ది జైల్ లైఫ్ అంటూ పేర్కొనానరు. జోకర్ జోగి మా వాడు మంత్రిగా పనిచేసిన రెండున్నర ఏళ్లలో25వేల కి.మీ సిసి రోడ్డుతో పాటు అనేక కార్యక్రమాలుచేశారని, మీ వాడు ఏమి పీకాడో చెప్పే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు.. నీకో ఓపెన్ ఛాలెంజ్ టైం అండ్ డేట్ నువ్వు ఫిక్స్ చెయ్యి. ఎవరు హీరోనో, ఎవరు జీరోనో తేల్చుకుందాం.. 38 కేసులు, లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ గురించి గొప్పలు చెప్పటం మాని, దమ్ముంటే చంద్రబాబు ఒక్క రూపాయి అవినీతికి పాల్పడ్డారు అని ఆధారం చూపించు..అంటూ అయ్యన్నపాత్రుడు ట్వీట్ చేశారు. ఇపుడిది వైరల్ అవుతోంది.

# వ్యవసాయం పండగ చేసిన ఘనత సిఎం జగన్‌దే

### - మంత్రి మేరుగు నాగార్జున

**యర్రగొండపాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త**అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండగచేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి



మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైయస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకంలో భాగంగా వరుసగా ఐదో ఏడాది రెండో విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్న సందర్భంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్-బాబుజగ్జీవన్‌రావ్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్‌కుమార్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంత్రి నాగార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న రైతులకు రూ122.03కోట్ల విలువైన బ్యాంకు చెక్కును వారు ఈ కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి సరికొత్త నిర్వచనం సృష్టించారని ఆయన అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా విత్తన సరఫరా నుంచి పంట విక్రయం వరకు క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రతి పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఏ సీజన్లోని పరిహారాన్ని ఆ సీజన్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నటు చెప్పారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలోనే డబ్బులు జమచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుదని, అందుకే వ్యవసాయరంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. సాగు చేసూ ్త పంటల వివారాలను ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరికి రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. రైతులకు ఏ విధమైన సహాయం కావాలన్నా గ్రామస్థాయిలోనే రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం తీర్చుతున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట అధునిక దేవాలయాలుగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్ళు పంపిణీ చేసారన్నారు.

## తిరుమల సమాచారం



## పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తాం

### - దాతలు 15 పరదాలు విరాళం

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో కార్తీకబ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలో పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు అంగరంగవైభవంగా, భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల ఆరంభానికి ముందు మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అమ్మవారి ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు. గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగందద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, నాగసత్యం, సుబ్బరాజు , ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విజిఒ బాలిరెడ్డి, ఎఇఒ రమేష్ ,పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్‌లు శ్రీవాణి, శేషగిరి, బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి, మణికంఠస్వామి తదితరులు పాల్గొన్నారు.

-15పరదాలు వితరణ: కార్తీకబ్రహ్మోత్సవాలకు ముందు మంగళవారం జరిగిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం పలువురు దాతలైన అమ్మవారి భక్తులు పరదాలను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలు, గుంటూరుకు చెందిన అరుణ్‌కుమార్ .పద్మావతి, తిరుచానూరుకు చెందిన పవిత్ర, రజిని 4పరదాలు విరాళంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

-రేపు అంకురార్పణ: పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం ఘట్టాలు నిర్వహిస్తారు.

## 17న నాగులచవితి

### - ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కార్తీకమాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గవరోజు నాగులచవితి వేడుకలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరించనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాధునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారు రూపంగా నిలిచేప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలసి విహరిస్తూ భక్తులను



కటాక్షించనున్నారు. 17వతేదీ రాత్రి 7నుండి 9వరకు పెద్దశేషవాహనం సేవ జరగనుంది.

## రాష్ట్రంలో సంక్షేమపథకాలు ప్రజలందరికీ మేలుచేస్తున్నాయి

### -మంత్రి కారుమూరి



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత నాలుగన్నరేళ్ళుగా సంక్షేమపథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని, దీనివల్ల అన్ని వర్గాల వారికి మేలుజరుగుతోందని రాష్ట్రపౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా అన్ని విధాలా ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతుందన్నారు. మళ్ళీ సిఎంగా జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## ప్రాచీనమండపం కట్టడాలను ధ్వంసం చేయకండి

### - తిరుమలలో పార్వేటమండపాన్ని పరిశీలించిన బిజెపి నేతలు

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో రాజులు పరిపాలన చేసినపుడు పురాతనకట్టడాలు నిర్మించారని, అప్పట్లో సుమారు 500 సంవత్సరాలక్రిందట నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు ధ్వంసం చేసి ,పునర్నించడాన్ని తప్పుపడుతూ బిజెపి నాయకులు మండపం పరిశీలన చేశారు. ప్రాచీన కట్టడాన్ని కాపాడి భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విజయనగరసామ్రాజ్య రాజులు తిరుమలలో నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు విధ్వంసం చేసి కట్టడం బాధాకరమన్నారు. హిందూ ధార్మికక్షేత్రం తిరుమలలో పార్వేటమండపాన్ని ప్రాచీన కళాఖండాలను నిర్వీర్యం చేసి టిటిడి అధికారులు భారతదేశం పురాతన చరిత్రను కనుమరుగు చేశారన్నారు. అలాంటిది పార్వేటమండపాన్ని తొలగించి మరొకటి కట్టడం చరిత్రను కనుమరుగు చేశారని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి నేతలతో కలసి మంగళవారం ఉదయం పార్వేటమండపాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, న్యాయవాది అజయకుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అయితే ఇదిలా ఉండగా తిరుమల, తిరుపతిలో పురాతన



కట్టడాలు, ప్రాచీన మండపాలు శిథిలావస్థకు చేరుకోవడంతోనే పునర్నిర్మాణం చేపడతామని , రెండు మండపాల పునర్నిర్మాణం కూడా పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేసిన విషయం విదితమే. ఇవి పురావస్తుశాఖ పరిధిలో లేవన్నారు. పార్వేటమండపం, అలిపిరి పాదాలమండపం వద్ద విశ్రాంతిమండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఖండించారు కూడా.

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు, ఆశ్చర్యపరిచేవాడు.

- డేవిడ్ మెకాల్నే

# ఎవరి గోలలో వారు..

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరొకపక్క అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు అతలాకుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఉన్న చట్టాలను కూడా అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడం, పాలకులు చేస్తున్న ప్రగల్భాలను చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో ఏ పార్టీఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. కానీ నల్లబజారు వ్యాపారులకు మాత్రం రానురాను భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కొందరు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే సర్దుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు. అక్రమ వ్యాపారులపై మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ వ్యాపారాన్నే తీసుకున్నా, గ్యాస్ ఏజెన్సీలు తీసుకున్నా కాంట్రాక్టు వ్యాపారాలు పరిశీలించిన ఏయే నాయకులకు చెందినవో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. లాభసాటిగా ఉండే అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్లకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందడానికి రాజకీయమే కారణమని చెప్పొచ్చు. ఎందరో రాజకీయ నాయకులు విద్యావ్యాపారంలో కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా తనిఖీల పేరుతో హడావుడి చేస్తే వారికి శంకరగిరి మాన్యాలు తప్పవనే భయాందోళనలు నెలకొన్నాయి. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరోమాటలో చెప్పాలంటే దుర్భిని పెట్టి వెతికినా అలాంటి వారు దొరకకపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ప్రతి ఎన్నికలకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగుడో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదారువందల కోట్లరూపాయలకుపైగా వెచ్చించారంటే ఎన్నికల వ్యయం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోలీసుల తనిఖీల్లో 130కోట్లు పట్టుబడితే ఈసారి ఇప్పటికీ 400 కోట్ల రూపాయలకుపైగా పెరిగిపోయింది. సరఫరా, పంపిణీ అవుతున్న డబ్బులో ఐదుశాతం కూడా పట్టుబడి ఉండదని అధికారవర్గాలే అభిప్రాయపడుతున్నాయి. ఈఎన్నికల వ్యయం కోసం చందాల రూపంలో కొందరు వ్యాపారులు, నిధులు అందించడంతో ఇద్దరి మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఇలా ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆతర్వాత అవి రాబట్టుకోవడంకోసం ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటిగా మారిపోయింది. చివరికి ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా ఈఅక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి నిత్యావసర సరుకుల ధరలను సైతం సామాన్యులు అందుకోలేనంతగా పెంచుతున్నాయి. పప్పు బెల్లాలే కాదు నిత్యం అవసరమయ్యే బియ్యం, నూనె, పాలు లాంటి నిత్యావసర వస్తువులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. బియ్యం ధర గతంలో ముప్ఫై రూపాయల నుండి ఏకంగా అరవై రూపాయల వరకు చేరుకున్నది. నూనెల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈసారి చింతపండు అందకుండాపోతున్నది. నలభై, యాభై రూపాయలు ఉండే చింతపండు ఇప్పుడు ఏకంగా రూ.150 నుంచి రూ.200లకు చేరుకున్నది. కూరగాయల ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఎప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో తెలియని గందరగోళ పరిస్థితి. వీటిని అదుపు చేయాల్సిన అధికారులు ఎవరో? ఎక్కడ ఉంటారో? అసలు ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పిప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఈ ధరలను అదుపు చేయకపోతే ఏమనుకోవాలి? అలాగే ప్రజాసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణా తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మేధావి తాను పొందిన వాటికన్నా ఎక్కువ అవకాశాలు కల్పిస్తాడు.



ఫ్రాన్సిస్ బేకన్

# ఐరాస సంస్కరణలతోనే ప్రపంచ శాంతి

*గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నదిస్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజా స్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.*

**ఎన్.సీతారామయ్య**

ప్రపంచంలో శాంతి, దేశాల భద్రత కాపాడేందుకు మారణకాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్యసమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ నివారణలో భాగంగా గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలను భద్రతా మండలిలో అమెరికా అడ్డుకుంది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందని, అందువలన అది చేస్తున్న దాడులు సమర్థనీయమే అంటూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని చైనా,రష్యా వీటో చేశాయి. దాడులను నిరసిస్తూ మెజారిటీ ఆమోదించిన ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానం దేనికి కొరగాకుండాపోయింది. 1948లో ఐరాస చరిత్రలో ఐరాస సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందుకు ఒక్కటంటే ఒక్కటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇదే సందర్భంలో శాంతి పరిరక్షక దళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసిన దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరిచిపోదు. ఉద్రిక్తతలు తలెత్తిన ప్రాంతాల్లో శాంతిపరిరక్షక దళాల ఏర్పాటును విజయంగా కొందరు వర్ణిస్తారు. అంతిమంగా సాధించింది ఏమిటన్నదే గీటురాయి. ఇప్పటివరకు గడిచిన ఏడున్నర దశాబ్దాల్లో వివిధ ప్రాంతాలు,దేశాల్లో ఇరవై లక్షల మంది శాంతి దళాలను ఏర్పాటు చేశారు. వివిధ దేశాల్లో జరిగిన దాడులు, ప్రతిదాడుల ఉదంతాల్లో 4,200 మందికి పైగా ఈ దళాల్లోని సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ అరబ్ కాల్పుల విరమణ ఒప్పందాల అమలును పరిరక్షించేందుకు 1948లో భద్రతా మండలి అక్కడికి శాంతి పరిరక్షక దళాలను పంపాలని నిర్ణయించింది. అవి చేసిందేమీ లేకపోగా తరువాత దురహంకారులు ఇరుగు పొరుగు దేశాల మీద, పాలస్తీనా ప్రాంతాల మీద దాడులుచేసి వాటిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు. సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్లప్పగించి చూడటం తప్ప ఐరాస చేసిందేమీ లేదు. ప్రచ్ఛన్న యుద్ధం వలన ప్రపంచంలో శాంతి కొరవడిందని అనేక మంది చెబుతారు. దానికి సోవియెట్ యూనియన్ అని కూడా నిందించే వారు లేకపోలేదు. దాన్ని 1990 దశకంలో విచ్ఛిన్నం చేశారు. అప్పటికి వివిధ ప్రాంతాల్లో పదకొండు వేలమంది శాంతి పరిరక్షణ దళాలు ఉన్నాయి. పదహారు చోట్ల 2014 నాటికి లక్షా 30వేలకు పెరిగారు. దీనికి అమెరికా దాని మిత్రదేశాలే కారణం. ఆఫ్రికా, ఆసియా,ఐరోపా, మధ్యప్రాచ్య ప్రాంతంలో పన్నెండు సమస్యాత్మక ప్రాంతాల్లో 87వేల మంది పనిచేస్తున్నారు. ఘోరమైన వైఫల్యాలుగా చెప్పుకోవాల్సి వస్తే 1994లో ఆఫ్రికా దేశమైన ర్వాండాలో టుట్సీ హుటు తెగలమధ్య తలెత్తిన హింసాకాండను నివారించుటలో చేతులెత్తేసింది. ఫలితంగా ఎనిమిది లక్షలమంది ప్రాణాలు పోయాయి. ఐరోపాలో 1995లో జరిగిన బోస్నియా దాడుల్లో ఎనిమిదివేల మంది ముస్లింలను చంపివేసినా చేసిందేమీ లేదు. 1950 దశకంలో ఉత్తర కొరియా మీద జరిపిన దాడుల్లో పదిహేను లక్షల మందికిపైగా మరణించగా ప్రతిదాడుల్లో దాదాపు పది లక్షల మంది దక్షిణ కొరియన్లు చనిపోయారు. దీనికి ఐరాస చేసిన నిర్ణయమే కారణం. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చైనాకు బదులు కొద్ది మంది తిరుగుబాటుదారుల్లో తైవాన్‌లో తిష్టవేసిన ప్రభుత్వానికి బదులు ప్రధాన భూభాగంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్నే గుర్తించాలని కోరుతూ సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతా మండలి తిరస్కరించింది. దాంతో తాము 1950 జనవరి 13 నుంచి ఐరాసను బహిష్కరిస్తున్నట్లు సోవియట్ ప్రకటించింది. సరిగ్గా ఆ సమయంలో ఉత్తర కొరియా దురాక్రమణకు పాల్పడిందనే సాకుతో అమెరికా, దాని మిత్రదేశాలు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందడంతో ఉత్తర కొరియా మీద దాడి జరిగింది. దాంతో సోవియెట్ చైనా రెండూ ఉత్తర కొరియా రక్షణకు రంగంలోకి దిగాయి. 1953 కాల్పుల విమరణ ఒప్పందం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు అదే కొనసాగుతోంది తప్ప సాంకేతికంగా యుద్ధ విరమణ జరగలేదు. ఉభయ కొరియాల విలీనానికి ఇంకా తగిన తరుణం రాలేదనే పేరుతో అమెరికా ఇతర దేశాలు అడ్డుపడుతున్నాయి. చైనాలో తైవాన్ ఒక



రాష్ట్రం తప్ప దేశం కాదంటూ ఐరాస గుర్తించి అంతకుముందు దానికి ఉన్న గుర్తింపును రద్దు చేసి కమ్యూనిస్టు చైనాను గుర్తించి నాలుగు దశాబ్దాలు దాటినా తైవాన్ విలీనం బలవంతంగా జరగకూడదు అంటూ దానికి అడ్డుపడుతున్నారు. ఒక దేశంగా పరిగణించి ఆయుధాలు పెద్దఎత్తున అందచేస్తూ చైనా మీద తిరుగుబాటుకు మద్దతు ఇస్తున్నారు. ఇలా తాను చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు తరువాత తానే వెనక్కు తగ్గడం లేదా అసమర్థంగా ఉండటం, ఇతర అనేక అంశాల పరిష్కారంలో ఐరాస విఫలమైంది. వర్తమాన అంశం పాలస్తీనాలో జరుగుతున్నది కూడా అదే. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడ్డుకొనేవారే లేరా అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతిరోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికీ వీటోచేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది. ఒక నిర్వాసిత శిబిరం, ఒక ఆస్పత్రి అనిలేదు. జనం ఎక్కడ ఉంటే అక్కడ బాంబులు వేస్తూ మారణకాండ సాగిస్తున్నది. దానికి అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొని సాయం చేస్తున్నది. గాజా ప్రాంతం మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ మిలిటరీకి అవసరమైన సమాచారం అందించేందుకు గాజా ప్రాంతం మీద మానవరహిత డ్రోన్లను అమెరికా ఎగురవేస్తున్నది. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారి కోసమే అలా చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ నిర్ధారించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పనిచేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందలమందిని హతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు. బందీల ప్రాణాలెంత విలువైనవో పాలస్తీనా అమాయక పౌరుల ప్రాణాలు కూడా అంతే విలువైనవి కాదా! డ్రోన్లతో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది తప్ప మెరుగుపడుతుందా? ఐరాస చేసిన తర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత ప్రతి ఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు శాంతి నెలకొనేందుకు, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ పాలస్తీనాకుమద్దతుగా ప్రవేశపెట్టిన 42తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇప్పటివరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తంవీటోలే 83కాగా సగానికిపైగా ఇజ్రాయెల్‌ను కాపాడేందుకు ప్రయోగించిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. దురహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబనాన్‌పైదాడి, సిరియా గోలనగుట్టలను ఆక్రమించుకోవడంతోసహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికాఅడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జెరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాసచేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అనిఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దానిభవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది. 1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్‌కు కాపుకాసేందుకే. పాలస్తీనా ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ. ఉగ్రవాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు. గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం. గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121దేశాలు అనుకూలంగా, 14వ్యతిరేకంగా ఓటుచేయగా మనతోసహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి. ఇప్పుడు మెజారిటీ దేశాలు అన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డుకొనేందుకు వీటోను ఆయుధంగా చేసుకుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పనప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.●

# ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ బ్యాంకుల పాత్ర

**గుర్రం రాంమోహన్ రెడ్డి**

ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. నష్టాలను అధిగమించి ఆర్థిక వృద్ధి సాధించినప్పటికీ ప్రభుత్వరంగ బ్యాంకులను ఒక పథకం ప్రకారం విధ్వంసం చేసి కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు, ధారాదత్తం చేసేందుకు గత పదేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు జరిగాయి. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు సమిష్టి కృషిలో శ్రమించడంతో కొన్ని బ్యాంకులు ఆర్థిక వృద్ధి నమోదు చేసుకొని దేశ అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు 2014 అధికారాన్ని తొలి కైవసం చేసుకున్న నాటినుంచి ప్రభుత్వ బ్యాంకులను ప్రమాదంలో నెట్టివేశాయి. 2019 మే రెండవసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నతర్వాత బ్యాంకింగ్ రంగంపై కన్నేసింది. ప్రైవేటీకరణ యత్నాలు ప్రారంభించిన క్రమంలో ప్రజల నుంచి నిరసన వెల్లువకావడంతో ఉద్దేశపూర్వకంగా పలు బ్యాంకులను కీలక బ్యాంకుల్లో విలీనం చేసినప్పటికీ ఆర్థిక ప్రగతిని బ్యాంకులు సాధించడం విశేషం. ఎస్.బి.ఐలో ఎస్‌బిహెచ్‌ను ఇండియన్ బ్యాంకులో అలహాబాద్ బ్యాంకును, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును, ఇలా బ్యాంకులను విలీనం చేసినప్పటికీ ఏనాడు కూడా ప్రభుత్వ బ్యాంకింగ్‌రంగం ఒడిదొడుకులు ఎదుర్కోకుండా ఆర్థిక వృద్ధిని సాధించడంతో పాటు, నిరకలాభాలను ఆర్జించాయి. 2020-2021, 2021-2022, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక ఫలితాలను విశ్లేషిస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు, బరోడా బ్యాంక్ ఇలా కొన్ని బ్యాంకులు 40 నుంచి 43 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకున్నాయి. బ్యాంకింగ్ రంగాన్ని పాలకులు దెబ్బతీయాలని చూసినప్పటికీ గడిచిన నాలుగు, ఐదేళ్ల కాలంలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఆర్థిక ఫలితాలను గమనిస్తే అనూహ్య లాభాలు నికరలాభాలు ఆర్జించాయి. 2021-22, 2022-23 వార్షిక సంవత్సరాలు 40 శాతంపైగా వృద్ధిని నమోదు చేసుకున్నాయి. ఆయా సంవత్సరాలకు భిన్నంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రెండవ త్రైమాసికంలో 43 శాతం నికరలాభాలను ఆయా బ్యాంకులు ఆర్జించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు 2023-24 రెండవ త్రైమాసికంలో 1,757 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2021-22 రెండవ త్రైమాసికానికి పోల్చి చూస్తే 4 నుంచి ఐదు శాతం అధికం. గత సంవత్సరం రెండవ త్రైమాసికంలో 41.2 శాతం కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయం గత యేడాదికి పోల్చిచూస్తే 26వేల కోట్ల రూపాయల లాభాలను సాధించింది. ఇండియన్ బ్యాంకులో అలహాబాద్‌ను విలీనం చేసిన తరువాత గణనీయంగా 2023-24 రెండవ క్వాటర్‌లో 1900 కోట్ల రూపాయలు లాభాలు సాధించి 62 శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ ఆదాయం ఎప్పుడూ లేని విధంగా 2023-24లో పది వేల కోట్ల నుంచి 13వేల కోట్ల రూపాయలకుపైగా లాభాలు సాధించింది. కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును విలీనం చేసిన అనంతరం 2వ క్వాటర్ ముగిసే నాటికి 1600 కోట్ల రూపాయలకుపైగా లాభాలు నమోదు చేసుకుంది. ఇలా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభాలు ఆర్జించి దినదినం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంటే పాలకులు నిర్వీర్యం చేసి ప్రైవేట్‌పరం ప్రయత్నాలు ఆరంభించాయి. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ బ్యాంకులంటనే జాతి సంపదగా గుర్తించాలి. ●

# ప్రపంచ బ్యాంకు చైనాకి పోటీదారు అవుతుందా?

**బి. లలితానంద ప్రసాద్**

గత సంవత్సర కాలంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ 79 సంవత్సరాలుగా తమ నేతృత్వంలోని ప్రపంచ బ్యాంకుకు కొత్త ఊపిరిలు ఊదాలని, నూతన జవసత్వాలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేదరిక నిర్మూలనకు, కొవిడ్ మహమ్మారి నుండి కోలుకునేందుకు లాంటి వాటితోపాటు వాతావరణ మార్పులు అరికట్టే పర్యావరణ పరిరక్షణ లాంటి సత్సంకల్పం కొరకు వీటన్నింటితోపాటు మారుతున్న ప్రపంచ పరిణామాలలో చైనా కన్నా తన ఆధిక్యతను చాటుకునేందుకు అనేది సుస్పష్టం. అయితే దక్షిణ ప్రపంచం (గ్లోబల్ సౌత్) ఇదే రీతిలో సమకాలీన పరిణామాల్ని పరిగణించడం లేదనేది వాస్తవం. ఇది గత సంవత్సరం ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించలేకపోవడం, రష్యాపై రుద్దిన ఆంక్షలను బలపరచకపోవడం దీన్ని రుజువు పరుస్తున్నాయి. ఇదే సమయంలో ఈ దాడి లేక చొరబాటు సందర్భంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలన్నీ ఐక్యతారాగం ఆలపించడం ప్రదర్శితమైంది. వారి అందరి తీవ్ర అసంతృప్తికి అసలు కారణం దక్షిణ ప్రపంచం అంతటిమద్దతు వారికి లభించడం లేదనేది. ఈ మద్దతు కొరతకు కారణాలు అనేకం. అందుకు వారిలో కొందరికి గల చారిత్రక సంబంధాలు ఒకటి ముఖ్య కారణం. కొన్ని దేశాల విషయంలో వారికి పశ్చిమ దేశాలపట్ల దీర్ఘకాల నిరాశ, నిస్పృహ చెప్పుకోదగినవి. వారి దృష్టిలో సొంత సమస్యలు అభివృద్ధి కన్నా ఉక్రెయిన్ వారికి ప్రాధాన్యత గలదిగా అవతరించడం, ఆవిర్భవించడం మరొకటి. కొందరికి అయితే సైనిక, జాతీయ భద్రత నియంత్రణ సైతం డాలర్‌తో, అంతర్జాతీయ నిబంధనలతో ముడిపెట్టడంపై తీవ్ర తిరస్కరణ పాలవుతుంది అగ్రరాజ్యం. అంతిమంగా ద్రవ్యమారక చెల్లుబాటు, సర్దుబాట్లు అన్ని విధాల అన్ని స్థాయిల్లో పరస్పర సంబంధాలను పలురీతుల్లో ప్రభావితం గావిస్తాయి. గత దశాబ్దంలో చైనా ప్రపంచ బ్యాంకు కన్నా మిన్నగా సమకూర్చగలిగింది. ఈ అసమానతను సరిదిద్దుటకు యెల్లెన్ లక్ష్యం ఆయన మాటల్లో ఈ దేశాలు కచ్చితంగా సంపన్నదేశాలు తమ దృష్టిని వారిపై కేంద్రీకరించేలా చేశాయి. ప్రపంచ బ్యాంకు వాటాదారులలో అత్యధిక శాతం గల అమెరికా రుణ సామర్థ్య పెంపును రాబోవు దశాబ్దంలో 50 బిలియన్ డాలర్లకు పెంచేలా సమ్మతి తెలిపింది. బ్యాంకు వార్షిక సమావేశం అక్టోబరు నెలలో మొరాకోలో జరిగింది. ఈ సమావేశంలో మరొక 100 బిలియన్ డాలర్లు అదనంగా సమకూర్చేందుకు చర్చలు జరిపారు. ఈ జూన్ నాటికి బ్యాంకు దాని అనుబంధ సంస్థలకు 460 బిలియన్ డాలర్ల రాబట్టవలసిన రుణాలు ఉన్నాయి. ఈ ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి 1944లో బ్రెట్టన్వుడ్స్ నెలకొల్పారు. ఐఎంఎఫ్ తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణాలు ఇస్తుంది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక అభివృద్ధిని వేగవంతం



చేయడం కోసం దీర్ఘకాల రుణాలు అందిస్తుంది. 1970-80లలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు పశ్చిమ దేశాలరుణాల బారిన పడ్డాయి. అవి పునర్వ్యవస్థీకరణతో ముగిశాయి. 1996లో ఈ రెండు సంస్థలు పేదదేశాలలో రుణభారాన్ని సంపూర్ణ రద్దుగావించుటకు చొరవ తీసుకున్నాయి. అనంతరం ఆర్థికసాయం అంతా గ్రాంట్స్ రూపంలోనూ, రాయితీల రుణాల రూపంలోనూ కొనసాగాయి. ఇవి సాపేక్షకంగా తిరిగి సులభ చెల్లింపుల షరతులకు అనుగుణంగా కలవు. ఎంతో నైపుణ్యంతో ఎన్నెన్ని కల్లబొల్లి మాటలతో నగిషీగా చెప్పినప్పటికీ షరతులు పాటించి తీరవలసిందే. ఎంతో మృదువుగా పరస్పర ప్రయోజనాలకు అవి ఎల్లప్పుడూ ఏకపక్షం అనేది అక్షరాల జగమెరిగిన సత్యం. అయితే ప్రపంచ బ్యాంకుకు పేద దేశాల్లో వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పరచడానికి అవసరమైన విధాన నిబద్ధతగాని, బ్యాలెన్స్ షీట్ సామర్థ్యం గాని సానుకూలంగా లేవు. బ్రాడ్ సెట్సర్ అంతర్జాతీయ ద్రవ్యనిపుణులు, విదేశీ సంబంధాల కౌన్సిల్ సమావేశంలో ఆయా పేద దేశాలలో పాతకాలపు హైవేస్ ఏర్పాటు స్థానంలో వైద్యరంగ బలోపేతానికి, బలహీన వర్గాల సమతుల్య అభివృద్ధికి తమ వ్యూహాలలో ప్రాధాన్యతనిచ్చి నిధులు సమకూర్చాలని సంకల్పించింది. అనేక బడుగు దేశాలలో అవసరాలు ఎవరికోసం ఆగవు. ఆశించిన వారి నుండి అవసరానికి కావలసినవి అందనప్పుడు అక్కడ సంక్షోభంతోపాటు శూన్యం ఏర్పడుతుంది. అటువంటి ఆందోళనకర శున్యాన్ని నింపడానికి చైనా సరైనసమయంలో చొరవ తీసుకుంది. సెట్సర్ లెక్కల ప్రకారం 2011 నుండి 2019 మధ్య ప్రపంచ బ్యాంకు, ఇతర బహుళ బ్యాంకులు స్వల్ప, మధ్య ఆదాయ దేశాలకు అందించినది 241 బిలియన్ డాలర్లు. ఇదే కాలంలో చైనా బ్యాంకులు ఇతర దేశాలకు ఇచ్చింది 473 బిలియన్ల డాలర్లు. రెండింటి మధ్య దాదాపు రెట్టింపు వ్యత్యాసం తెలుపుతుంది ఏమి జరిగింది అనేది. మారుతున్న పరిస్థితుల్లో ఎవరి పాత్ర ఏమిటి అనేది కూడా. ప్రపంచ బ్యాంకు వారి ప్రాంతీయ సహా సంస్థలకు భిన్నంగా చైనా బ్యాంకులో రుణసదుపాయాలన్నీ, వాణిజ్యపరమైనవి. అవి సహజసంగానే చైనా సంస్థల ప్రయోజనాలు కాపాడేవి. అంతేగాక వారు పశ్చిమ దేశాలలో వారిలా అవినీతి, మానవహక్కులు, పర్యావరణ ప్రభావాలు లాంటి ఇబ్బందికర ప్రశ్నలు అడగరు. అయితే పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. బహుళపక్ష రుణదాతలు కొవిడ్‌కాలంలో తమకార్యకలాపాలను ముమ్మరంచేశారు. సెట్సెర్స్ డేటాప్రకారం చైనా బ్యాంకులు ఇదే సమయంలో పాత రుణాలు తిరిగి రానందున వెనక్కు తగ్గాయి. కొన్ని పేద దేశాల రుణాల పునఃసమీక్ష ప్రయత్నాలు చైనా బ్యాంకుల తిరస్కరణ కారణంగా ఫలించలేదు. ఈ రెండింట్లో ఎవరైనా రుణదాతలు రుణదాతలే. వారిదే ఎల్లప్పుడూ పైచేయి. రుణగ్రహీతలు గ్రహీతలే. ఎన్నెన్ని రూపాల్లో ఎన్నెన్ని విధాల చెప్పినా వారు ఎల్లప్పుడూ పరాధీనులే. ఎన్నెన్ని వ్యూహాలతో బడుగు బలహీన దేశాల ఉద్ధరణ పేరుతో వారి వారి పబ్బం ఎంతగా గడుపుకున్నారు అనుటకు గత చరిత్ర అంతా సాక్ష్యం. ఈ గత, ప్రస్తుత అనేక చేదు అనుభవాలున్నింటిని పేద దేశాల వారందరూ తప్పక పరిగణ నలోకి తీసుకోవాలి. అంత సులభతరం కాకపోయినా పరాధీనత నుండి తప్పించుకునేందుకు లేక విముక్తి పొందేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలి.●

# ప్రజావాక్కు



## పాత పెన్షన్‌పై వ్యాఖ్యలు సరికాదు

ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం అమలుచేస్తేదేశ ఆర్థికవ్యవస్థ నాశనం అవుతుందని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ వ్యాఖ్యలు సమంజసం కాదు. దేశంలో ఉన్న ఉద్యోగులందరూ సంఘటితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని పోరాటం చేస్తుంటే ఒక ఉద్యోగిగా, రిటైర్డ్ సీనియర్ ఐఎస్ జయప్రకాశ్ మద్దతు ఇవ్వాల్సిందిపోయి ఇలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ దాదాపు 35 సంవత్సరాలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగులకు పెన్షన్ తీసేసి ఐదు సంవత్సరాలు పదవిలో ఉండే ఎంపి, ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వడం సమంజసంకాదు. ఓపిఎస్ పునరుద్ధరిస్తే దేశం దివాలా తీస్తుందంటూ జేపి వ్యాఖ్యలు చేయడం, ఉద్యోగులకు అన్యాయం చేసేలా మాట్లాడడం తగదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పాడిపరిశ్రమను ఆదుకోవాలి

గ్రామాలలో చాలా మంది గేదెల ద్వారా పాలు ఉత్పత్తి చేసి జీవనం గడిపేవారు. అయితే కాలక్రమంలో తమ పిల్లల చదువులు, తమ పిల్లల ఉద్యోగాలనిమిత్తం చాలా మంది పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారు. ఈ కారణంగా పాలు ఉత్పత్తి చేసే వారు బాగా తగ్గిపోతున్నారు. పాడిపరిశ్రమ అనేది తగ్గిపోతుండడం బాధాకరం. గతంలో ప్రభుత్వాలు పాడిపరిశ్రమకు సముచిత స్థానం ఇచ్చి, తగురీతిలో ప్రోత్సాహం ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి ప్రోత్సాహం పాడి పరిశ్రమకు ఇవ్వాలి. ప్రభుత్వం పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనాధారం సాగించే వారికి బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రాంతీయ భాషల్లో బోధన మేలు!

మనదేశంలో ఇటీవల ఇంగ్లీషు మీడియం చదువులకు గిరాకీ ఎక్కువైంది. కాని ఇంగ్లీషు మీడియం వలన విద్యార్థులకు ఏమి ఒరుగదు. విషయ పరిజ్ఞానం పెరగదు. అదే తెలుగు మీడియంలో అయితే విషయాలు విద్యార్థిని విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతాయి. అందువలన ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన చేయాలి. విదేశీ చదువులు, ఉద్యోగాల మోజుతో విద్యార్థినీవిద్యార్థులు ఇంగ్లీషు చదువులకు ఎగపడుతున్నారు. ఇది మంచిది కాదు. కావునా ప్రభుత్వాలు ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనకే ప్రాధాన్యత ఇవ్వాలి.

- సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## అభ్యర్థుల గుండెల్లో టెన్షన్

రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో వివిధరాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం గాడ్‌ఫాదర్ల చుట్టూ తిరగడం, తిరిగి తిరిగి టికెట్లు సంపాదించుకోవడం ఒక ఎత్తు అయితే అలిగిన వారిని బుజ్జగించడం, జంపుజలానీలకు అడ్డుకట్ట వేయడం, ఆలనా పాలన, ఆర్థిక సామాజిక రాజకీయ హామీలతో అలక విరమింపచేయడంజరుగుతుంది. దాదాపు ఒక నెలరోజులు గడువు ఉన్న సమయంలో ఓట్లను రాబట్టడంకోసం శ్రమించడం ప్రతి ఓటర్‌ను కలవడం, ఎన్నికల వరకు రాజకీయ ఎత్తుగడలు వేయడం, డిసెంబర్ 3న ఫలితాల కోసం వేచి చూడడం అనేది అభ్యర్థుల గుండెల్లో అనుక్షణం ఆలోచనలు, ఆశయాలు అమలు విధానం గురించి ఎప్పటికప్పుడు కార్యకర్తలతో కలిసి సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఐదు సంవత్సరాల్లో హాయిగా ఉన్న నాయకులు ఎలక్షన్ టైం దగ్గర పడుతుండడంతో తినడానికి కూడా తీరిక లేకుండా బిజీబిజీగా ఉన్నారు. ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే 119నియోజకవర్గాల్లో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలి

ఎన్నికలు రాగానే రాజకీయ పార్టీలకి ప్రజలపట్ల ఎనలేని ప్రేమాభిమానాలు పుట్టుకొస్తాయి. ఆరోగ్యంపట్ల శ్రద్ధ, ఉద్యోగాల నోటిఫికేషన్‌లు, వగైరా అభివృద్ధి పనులు గుర్తుకొస్తాయి. ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు? ఉద్యోగాలు అనేవి లేవు. ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తేనే మనీ సర్కులేషన్ సాగుతుంది. ప్రైవేట్ సంస్థల వల్ల మనీ సర్కులేషన్ చాలా తక్కువ. కనుక కనీసం పది శాతం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే కొనుగోలు శక్తి పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టాలి.

-కె.స్వామి, దొండపర్తి, విశాఖపట్నం

## దర్జీ కులస్తులకు చేయూతనివ్వాలి

రెడీమెడ్ దుస్తుల్లో కంపెనీ కుట్టిన దుస్తులు మానవ శరీరాకృతి అనుసరించి కొలతలు లేకపోవడం, నాసిరకం వస్త్రాలతో డ్రస్సులు ఉండడం వలన త్వరగా బట్టలు చినిగిపోవడం జరుగుతుంది. కుట్టుయంత్రాలపై పనిచేసేవారు తగ్గిపోవడం, కుట్టుకూలీ రేట్లుపెరగడంవలన ప్రజలరెడీమెడ్ దుస్తులకు మొగ్గుచూపడం జరుగుతుంది. కావున ప్రభుత్వం దర్జీ కులవృత్తిని ఆదరించి ఆర్థికసాయం అందించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జగన్‌ది స్టిక్కర్ల ప్రభుత్వమని రుజువైంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త: జగన్ ప్రజారవాణా వ్యవస్థను అన్ని విధాల నాశనం చేశారని, జగన్‌ది స్టిక్కర్ల ప్రభుత్వం అని మరోసారి తేలిందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. మంగళవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఆర్టీసి ప్రజల్లో పెంచుకున్న నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. రాష్ట్రంలో నడుస్తున్నది జగన్‌రెడ్డి స్టిక్కర్ల పాలన అని మరోసారి ఆధారాలతో సహ నిరూపణ అయిందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రచార ఆర్భాటం తప్ప జగన్ ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. ఈ విషయం తెలుగుదేశం పార్టీ మొదటినుంచి చెబుతూనే ఉందని, ఇప్పుడు మరింత స్పష్టంగా అందరికి తెలిసి వచ్చినట్లైందని అన్నారు. కేంద్ర ప్రాయోజిత పధాకాలకు జగన్ ముద్ర వేయడంపై కేంద్రం కన్నెర్ర చేయడమే అందుకు నిదర్శనమన్నారు. నవరత్నాల పాలన అని



ప్రచారం చేసుకోవడం తప్ప జగన్ సర్కారు కొత్తగా చేసింది కూడా ఏమీలేదన్నారు. కేవలం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన పధకాలు, అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలకు పేర్లు మార్చి జనాల్ని ఏమార్చుతున్నారన్నారని ప్రత్తిపాటి చురకలు వేశారు. అందులో కూడా అమలుచేసే సత్తా,వనరులు లేక కేంద్రం విధులు మళ్లిస్తూ, అక్కడి పధకాలే ఇక్కడ పేరు మార్చి అమలుచేస్తూ ఇంతకాలం షో చేశారన్నారు. ఆ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇప్పుడు కేంద్రం దాదాపు 4వేల కోట్ల రూపాయిలు నిధులు నిలుపుదల చేయడంతో అసలు వాస్తవాలు ప్రజలకు తెలుస్తున్నాయని, వీటన్నింటిపై జగన్ ప్రభుత్వం ప్రజలకు ప్రజలకు ఏం సమాధానం చెబుతుందో చూడాలన్నారు. పేదలఇళ్లనిర్మాణం నుంచి చిన్నపిల్లల పోషకాహారం వరకు అన్నింటా ఇదే పనిచేశారని, ఇప్పుడు విధిలేని పరిస్థితులలలో వాళ్లపేర్లు స్టిక్కర్లను వాళ్లే తొలగించు కోవాల్సి వచ్చిందని, ఇవన్నీ సిగ్గుచేటుగా అనిపించడం లేదా అని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు.అన్నింటిమీద తన పేరు ఫోటో వేసుకోవడం తప్ప చేసింది సున్నా అనిప్రత్తిపాటి విమరి ్శంచారు. సిఎం జగన్ ప్రజారవాణా వ్యవస్థను అన్నివిధాల నాశనం చేశారని, ఎన్నో దశాబ్దాలుగా ప్రజలలో పెంచుకున్న నమ్మకాన్ని కూడా ఆర్టీసి కోల్పోతుందని ప్రత్తిపాటి ఆరోపించారు. ఆర్టీసి దుస్థితికి విజయవాడ ప్రమాదం ఒక ఉదాహరణ మా త్రమేనని ఆయన పేర్కొన్నారు. మానవ తప్పిదమంటూ తప్పులు కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారన్నాని ప్రత్తిపాటి దుయ ్యబట్టారు. ఆర్ ్టసి బస్సెక్కితే క్షేమంగా గమ్యం చేరుతామన్న నమ్మకం పోయిందని, ఆర్టిసి బస్టాండ్ వద్దకు వెళ్లినా ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకోవాలలిసిందే అని ప్రత్తిపాటి అన్నారు.ఆర్టీసిలో తీవ్రస్థాయిలో ఉన్న డ్రైవర్లకొరతకు ఎవరు భాద్యులు అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఆర్టీసిలో రెండువేలకు పైగా డ్రైవర్ల పోస్టులు ఖాళీగా ఉనా ్నయని ఎందుకు భర్తీచేయలేదని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తుక్కుదశకు చేరిన బస్సులు జగనన్న రోడ్ల దెబ్బకు కుదేలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో రోడ ్ల దుస్థితికి తక్కుతుక్కుగా మారుతున్న రోడ్లే నిదర్శనం అని ప్రత్తిపాటి తెలిపారు. డీజిల్ విడిభాగాల ధరలు భారీగా పెరిగినా ప్రభుత్వం పట్టించుకోవటంలేదని, నట్టు బోల్ ్టలు వంటి చిన్న చిన్న అవసరాలకు ఆర్టీసి వద్ద డబ్బులేని దుస్థితి నెలకొందన్నారు. ఆర్టీసి ఉద్యోగుల విలీనం పేరుతో ఆర్టిసి ఆస్తులు ఆదాయంపై కన్నేశారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసిలో ఎన్ని కొత్తబస్‌లు కొన్నారో సమాధానం చెప్పాలన్నారు. జగన్ ప్రభుత్వం అనాలోచిత దుర్మార్గమైన విధానలతో ఆర్టీసి తీవ్రంగా

## పేటెంట్ రైట్స్ పొందిన శివరాంప్రసాద్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు7, ప్రభాతవార్త: వర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ ఆచార్య రామినేని శివరాంప్రసాద్ పేటెంట్ రైట్స్(మేథో సంపత్తి హక్కులు) పొందారు. ఐఒటి ఆధారంగా ఉద్యోగి సామర్థ్యం లెక్కించేలా స్మార్ట్ మానిటరింగ్ పరికరం



రూపకల్పనకు గాను ఆయనకు పేటెంట్ రైట్స్ దక్కాయి. ఇప్పటికే వినూత్న అంశాలపై నాలుగు పేటెంట్లు పొందిన శివరాంప్రసాద్‌కు ఇది ఐదవది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ను ఉపయోగించి ఉద్యోగి సామర్థ్యం, ఉత్పాదకతను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో ఈ స్మార్ట్ మానిటరింగ్ పరికరాన్ని రూపొందించారు. పేటెంట్లు, డిజైన్ల చట్టం-2000 నిబంధనలను అనుసరించి ఈ ప్రాజెక్ట్‌కు భారతప్రభుత్వ మేథో సంపత్తి హక్కుల పేటెంట్ కార్యాలయం పేటెంట్‌ను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఆచార్య శివరాంప్రసాద్ మాట్లాడుతూ రిమోట్ ఏరియాలో పనిచేసే ఉద్యోగికి సంబందించిన ఉత్పాదకతను ఎప్పటికప్పుడు ఈ సా ్మర్ట్ డివైజ్ ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగికి సంబందించిన డేటా, చేయవలసిన ఉత్పాదకతలకు సంబందించిన అంశాలను ఐఒటి విధానంలో ముందుగానే కంప్యూటర్‌కు అనుసంధానం చేయటం ద్వారా గణనీయమైన ఫలితాలను రాబట్టవచ్చన్నారు. ఆయా సంస్థల సిఇఒలు జిపిఎస్ విధానాన్ని రిమోట్ ఏరియాలో పనిచేసే ఉద్యోగికి అనుసంధానించడం ద్వారా ఎప్పటికటప్పుడు పూర్తి సమాచారాన్ని పొందగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రతీ చోటా తెలివైన అధునిక మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం కల్పించి కార్మికుల ఉత్పాదకతను పెంపొందించడమే కాకుండా సమాజాన్ని మరింత ప్రభావవంతంగా మార్చగలుగుతామని వివరించారు.

## విద్యార్థులకు వినియోగ చట్టంపై అవగాహన

పెదకాకాని,నవంబర్7.ప్రభాతవార్త: మండల పరిధిలోని వెనింగడ్ల గ్రామం మైత్రికళ్యాణమండపంలో వినియోగదారుల చట్టంల గురించి వెనిగండ్లగ్రామములోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విత్యార్ధులందరికి వినియోగదారుల వ్యవహరముల పై ప్రత్యేక సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా ప్రొ.ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్‌పబ్లిక్ అడ్మిన్‌స్టేషన్ న్యూఢిల్లీ సురేష్ మిశ్రా మరియు పి.వి.వి.ఎస్.మూర్తి రాష్ట్రకన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు



పాల్గొని.విద్యార్ధులకు వినియోగదారుని చట్టముపైఅవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్ధులకు వినియోగదారుల పాథమికహక్కులు,బాధ్యతలు,వివిధ స్థాయిలలోనికన్స్యూమర్ ఫోరముల గురించి వివరించారు.తూనికలు,కొలతలు,వస్తువు ముగింపు కాలపరిమితి, గరిష్ఠధర.ఐ.ఎస్.ఐ.మార్కు వివరములపై పిల్లలకు అవగాహన కల్పించారు.విద్యార్ధుల కుటుంబములోని వారందరికి వినియోగదారుల హక్కుల పై అవగాహన ఏర్పాడాలనే ఉదేవ్యంతో ప్రభుత్వ పాఠశాలలో కన్స్యూమర్ క్లబ్బులు ఏర్పాటు చేసి ఈ విధమైన శిక్షణ ఇప్పించడం ప్రబుత్వ లక్ష్యమని తెలిపారు.ఈకార్యక్రమంలో చదలవాడ హరిబాబు,డి.సి.ఐ.సి.,కొండారెడ్డి,తూనికలుశాఖ ఇన్స్పెక్టర్,వెనింగడ్ల హెడ్ మాస్టరు,పెదకాకాని తహశిల్ధారురత్నం తదితరులు పాల్గొన్నారు.

## వివిఐటిలో అన్వేషి యూనిట్ సందడి

పెదకాని,నవంబర్7.ప్రభాతవార్త: మండలసాబ్‌పరిధిలోని వివిఐటి కళాశాలలో అన్వేషి చిత్రబృందం సందడి చేసినంది.యువనటీనటులు విజయ్‌ధరన్,సిమ్రాన్‌గుప్తా హిరో,హీరోయిన్లుగా వకీల్‌సాబ్‌ఫేమ్ అనన్యనాగ కీలక పాత్రలో ఏజే కన్నా దర్శకత్వంలో అరుణశ్రీఎంటర్ట ్న్మెంట్ బ్యానర్ పై మిస్టరీ థ్రిల ్లర్గా రూపొందుతున్న చిత్రం అన్వేషి ఈ చిత్రం తేది.17న విడుదల కానున్ననేపథ్యంలో చిత్రప్రచారంలో భాగంగా చిత్రబృందం వివిఐటికళాశాలలో సందర్శించారు.ఈ కార్యక్రమంలోజబర్ధస్ హస్యనటులు నాగి,నరేష్,వివిఐటిప్రిన్సిపాల్‌డా॥వై.మల్లికార్జున రెడ్డి పాల్నొన్నారు.



# గుంటూరు వార్త

## పర్యావరణ ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్

గుంటూరు విద్య,నవంబర్ 7,ప్రభాతవార్త : స్థానిక రైలుపేటలోని కన్నా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మంగళవారం పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ డాక్టర్ టి.ఎన్.వరప్రసాద్ పర్యావరణ చిత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కన్నామాస్టారు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి



మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి చెట్లను పెంచడం,జంతువులను రక్షించడం ముఖ్యమైన మార్గమని తెలిపారు.విద్యార్థులు చిన్నతనం నుంచే జీవితాన్నిచ్చే పర్యావరణంపై మక్కువ పెంచుకోవాలని,జాగ్రత్ ్తగా కాపాడుకోవాలని సూచించారు.ఫోటో ఎగ్జిబిషన్ ను విదా ్యర్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.తమ కోసం గొప్ప చిత్రాలను ప్రదర్శించినందుకు ఫోటోగ్రాఫర్ వరప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ

- ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్య సంరక్షణే లక్ష్యం
- సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త : ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పని చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం 12వ వార్డులో జరిగిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. అనేక సంస్కరణలతో ప్రజలకు చేరువైందని వివరించారు. వైద్య



రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రాత్మకమన్నారు. చాలా మందికి తమ శరీరంలో ఏ ఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయన్నారు. బీపి, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారంపర్యవ్యాధులు ఈ కోవకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు నేరుగా వచ్చి రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా వారికి ఏ రకాల జబ్బులు ఉన్నాయో తెలుసుకొని వెంటనే వారికి చికిత్సను ప్రారంభించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహదపడుతుందన్నారు. ప్రతి శిబిరంలో ఇద్దరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లతో పాటు గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీల నుంచి ఇద్దరు చొప్పున మొత్తంగా నలుగురు వైద్యులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఉచితంగా పరీక్షలు, మందులు ప్రతి క్యాంప్‌లో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచారన్నారు. గత పరిపాలనలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో నేరుగా వైద్య శిబిరాలను నిర్వహించలేదని, ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా స్పెషలిస్ట్ వైద్య సేవలు గడప వద్దకే రావటం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లోకా కళ్యాణి, పక్కాల సూరిబాబు, వైస్ ఛైర్మన్ కోటేశ్వరరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, లోకామాధవ్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్జీరంగా పురస్కారాల ప్రదానం అభినందనీయం

### --రాష్ట్ర పాఠశాలల విద్య మానిటరింగ్ కమిటీ చైర్మన్ జస్టిస్ రామలింగేశ్వరరావు

గుంటూరు కల్చరల్,నవంబర్ 7,ప్రభాతవార్త : రైతు జన బాంధవుడు,ప్రజా నేత ఆచార్య ఎన్జీరంగా పేరున సాహితీ అవార్డుల ప్రధానం చేయడం ఎంతైనా అభినందనీయమని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి,ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ జస్టిస్ ఏ.రామలింగేశ్వరరావు పేర్కొన్నారు.ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ రంగ 123వ జయంతి వేడుకలు మరియు రంగ సాహిత్య పురస్కారం-2023స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి



దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య రంగ స్వాతంత్ర్య సమరయోధునిగా,ప్రముఖ పార్లమెంటేరియన్‌గా రైతు జన బాంధవుడిగా,రచయితగా,సాహితీవేత్తగా బహుముఖంగా రాణించారని కొనియాడారు.సభాధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు మాట్లాడుతూ రంగా చేసిన త్యాగాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేందుకు ఆచార్య రంగ అభిమానులుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధమబహుమతి సాధించిన ఎం.వి.రామిరెడ్డి(అనిర్వచనం), ద్వితీయ బహుమతి సాధించిన అప్పలనాయుడు (అరచేతిలో బువ్వ పువ్వు) లను ఘనంగా సత్కరించి నగదు పురస్కారం అందజేశారు.గ్రంధ సమీక్ష అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ చేయగా,పురస్కార నివేదిక డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ సమర్పించారు.సభను డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు నిర్వహించగా కార్యక్రమంలో డాక్టర్ పాపినేని శివశంకర్,మోదుగుల పాపిరెడ్డి,హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కేజి శంకర్,పలువురు సాహితీవేత్తలు,రచయితలు తదితదరులు పాల్గొన్నారు.

## గుంటూరు క్రీడాకారుల విజయ దుంధుబి

గుంటూరు స్పోర్ట్ ్స,నవంబర్ 7,ప్రభాతవార్త : హైదరాబాద్ బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో గుంటూరుకు చెందిన బ్రేవ్ బ్లాస ్టర్స్ జట్టు విజయదుంధుభి మోగించింది.మొత్తం ఆరు కంపెనీ ప్రతినిధులు ఆక్షన్‌లో తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం 100మంది క్రీడాకారులను తీసుకొని ఈ లీగ పోటీలు నిర్వహించారు.పోటీల్లో ఆరు జట్లుగా పాల్గొనగా అందులో ఛాంపియన్‌షిప్ గుంటూరు బ్రేవ్ బ్లాస్టర్స్ జట్టు నిలవడం అభినందించదగ్గ విషయం,ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ పాల్గొనగా ఫైనల్స్‌లో బ్రేవ్ బ్లాస్టర్ అండ్ డేరింగ్ జాగ్వార్స్ తలపడగా బ్రేవ్




బ్లాస్టర్ ్స విజయం సాధించినట్లు జట్టు మేనేజర్ సతీష్ చౌదరి తెలిపారు.గత 5సంవత్సరాలుగా హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఎస్ఎలి ్వ బ్యాడ్మింటన్ అకాడమీలో చాలెంజర్స్ చైర్మన్ మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయని ఈ ఏడాది గుంటూరు బ్రేవ్ బ్లాస్టర్స్ జట్టు విజయం సాఫించడం ఎంతో గర్వకారణం అని కొనియాడారు.గెలుపొందినవారికి రూ.1లక్ష బహుమతితోపాటు ట్రోఫి,మెడల్స్‌ను క్రీడాకారులకు మహేష్‌రెడ్డి అందజేశారు.ప్రధానంగా ప్రతిభ కనబరిచిన గుంటూరు క్రీడాకారులైన చంద్ర గోపినాథ్,సతీష్ చంద్ర,జితేంద్ర, విజయసాయిరెడ్డి, రాము,అప్పారావు, మౌళి,శశాంక్,ఫణి,రాజు తదితరులను సీనియర్ క్రీడాకారులు బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## చిన్నారి వైద్యానికి విజయసాయిరెడ్డి భరోసా

### -జగనన్నకు రుణపడి ఉంటామన్న తల్లిదండ్రులు

అమరావతి, నవంబర్7, ప్రభాతవార్త ప్రతినిధి: చిన్నారి వైద్యానికి అయ్యేఖర్చు భరిస్తామని విజయవాడలో పెద్ద కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తామని 11 ఏళ్లచిన్నారికి దక్షిణ కోస్తా జిల్లాల వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి భరోసా నిచ్చారు. సామాజిక యాత్రంలో భాగంగా



మంగళవారం వినుకొండలో స్థానికులతో నిర్వహించిన సమావేశంలో చిన్నారి తల్లిదండ్రులు తమ కుమార్తె ఆరోగ్యసమసనయను విజయ సాయిరెడ్డికి వివరించారు.. సమస్యపై తక్షణమే స్పందించి సిఎం సహాయ నిధి నుంచిచిన్నారు వైద్యానికి ఆర్థిక తోడ్పాటు అందిస్తామని భరోసా నిచ్చారు.



## ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న ఎన్జీరంగా

గుంటూరు కల్చరల్,నవంబర్ 7,ప్రభాతవార్త : భారతీయ రాజకీయ కురుక్షేత్రంలో రైతురంగా గా దేశప్రజల హృదయాల్లో తనస్థానం పదిలంగా ఉంచుకున్న ఎన్జీ రంగా సుదీర్ఘప్రజా జీవనంలో కడిగిన ముత్యంలా నిలిచారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్నవారు నివాళులరి ్పంచారు.సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఎన్జీ రంగా జయంతి కార్యక్రమానికి విదా ్యవేత్త చంద్రయ్య అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా తన జీవితాంతం ప్రజాసేవకే అంకితం చేసిన ఎన్జీరంగా 1930నుంచి 1991 వరకు ఆరు దశాబ్దాలకు పైగా పార్లమెంట్ సభ్యుడిగా ఉండి ఉత్తమ పార్లమేంటేరియన్‌గా దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారన్నారు.విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ వివిస్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యత్వం మినహా మరే పదవిని చేపట్టని రంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు.కార్యక్రమంలో రాజన్నమాస్టారు,రైతు నాయకుడు బంగారు శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.

## చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

గుంటూరు విద్య,నవంబర్ 7,ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైసూ ్కల్లో బాలోత్సవ్-6లో భాగంగా మంగళవారం వస్త్రధారణ పోటీలు జరిగాయి.ఇందులో భాగంగా చిన్నారులు తెలుగమ్మాయి,ఝాన్సీ లక్ష్మీబాయ్,రాణిరుద్రమదేవి,అల్లూరి సీతారామరాజు, రాజమాత,



టీచర్,నెహ్రు,కేరళ అబా ్బయి,రైతు,సైనికుడిగా వివిధ రకాల జాతీయ వేషధారణలో చిన్నారులు సందడి చేశారు.చిన్నారుల వారి వేషధారణలకు తగినట్లుగా సంభాషణలతో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం!



పెదకాకాని,నవంబర్7.ప్రబాతవార్త: మండలపరిధిలో విధ్యుత్ కార్యలయం పక్కన స్వర్ణపూర్ణకాలనీ నందు గతరెండురోజుల నుంచి విద్యుత్‌తీగలపై తాటియట్టలపడి మంటల వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు సమాచారం ఇచ్చిన నేటివరకు విద్యుత్‌అధికారులు అ పక్కకి కూడా చూడలేదు ప్రమాదం సంభవించినప్పుడు వస్తారాలేదా అని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు

# పల్నాడు జిల్లా వార్త

## తప్పుడు సమాచారంపై రాజకీయపార్టీల ఆగ్రహం

చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త: స్దానిక తహసిల్దార్ కారా ్యలయంలో మంగళవారం ఓటర్‌నమోదు అధికారి జి వసంతబాబు అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటు నమోదు పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు నూతన ఓట్లు ధరఖాస్తుల వివరాలు పూర్తిగా తప్పుడు తడకగా ఉండటంతో సమావేశంలో పాల్గొన్న వైసిపి మినహా పాలొ ్గన్న రాజకీయపార్టీల నేతలు ఓటర్ నమోదు అధికారిపై తీవ్ర ఆగ్రహా ం వ్యక్తం చేశారు. సమావేశంలో అక్టోబర్ 31వ తేది నుండి నవంబర్ 7 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం 155 ఫారం6లు, నూతన ఓటర్ల కోరకు ధరఖాస్తుల రూపంలో అందాయని రాజకీయ పార్టీలకు స్దానిక ఎన్నికల అధికారులు అందించారు, అధికారులు ఇచ్చిన సమాచారానికి, కేంద్ర ఎన్నికల సంఘం వారి డేటాకు తీవ్ర వ్యత్యాసం ఉందని టిడిపి నాయకులు ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ తప్పుడు సమాచారాన్ని ఆక్షేపిస్తూ అక్టోబర్ 31నుండి నవంబర్ 5వ తేదీ వరకు ఫారం6 వివరాలను తేదీల వారిగా అధికారులకు టిడిపి నాయకులు అందిచడంతో అధికారులు ఖంగుతిన్నారు. మొత్తం 6 రోజులలో 644 ధరఖాస్తులు రాగా అధికారులు 155 అని ఇవ్వడం పట్ల వైసిపి మినహ అన్ని రాజకీయపార్టీలు ఆక్షేపణ వ్యక్తం చేశారు. కేవలం గత 5 రోజులుగా అధికారపార్టీ వారు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలనుండి దొంగ ఓట్లుకోసం ధరఖాస్తులు పెడుతున్న డేటాను మరుగున పడవేసేందుక ఇలా చేయడం ఏమిటి అని రాజకీయపార్టీల ప్రతినిధులు సమావేశంలో ఓటరునమోదు అధికారి జి వసంతబాబును ప్రశ్నించారు. ఈ సందర్భంగా అధికారులు పొరపాటుగా సదరు డేటాను ఇవ ్వడం జరిగిందని, మరోమారు ఇది పునరావృతం కాకుండా చూసుకుంటామని తప్పు ఒప్పుకోవడంతో వివాదం సద్దుమణిగింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మురకొండ మల్లిబాబు, అజారుద్దిన్, కాంగ్రెస్‌నాయకులు యం రాధాకృష్ణ, వైసిసి తరుపున విడదల శ్రీనివాసరావు, బీఎస్పీ తరుపున నల్లపు కోటి,జనసేన తరుపున సుభాని తదితరులు పాల్గొన్నారు.




**దొంగ ఓట్లుకు ధరఖాస్తుచేసుకున్న వారిపై చర్యలు ఏవి : టిడిపి నాయకులు**

నియోజకవర్గంలో దొంగ ఓట్ల కొరకు ధరఖాస్తులుచేసుకున్న వారిపై చర్యలు ఏవి అని టిడిపి నాయకులు ఓటు నమోదు అధికారి జి వసంతబాబును ప్రశ్నించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత 6రోజుల నుండి పట్టణంలోని శివారు ప్రాంతాలలో అధికారపార్టీ బలీయంగా ఉన ్న ప్రాంతాలలో దొంగ ఓట్లు కోసం షుమారు 400 ధరఖాస్తులు అందించడం జరిగిందని టిడిపి నాయకులు అన్నారు. అధికార పార్టీ వారి కార్యాలయంనుండి ఈ ధరఖాస్తులు పెడుతున్నారని, సదరు ధరఖాస్తుదారులు సంకురాత్రిపాడు, సొలస, సంజీవనగర్, వరపర్ల గ్రామాల ఓటర్ల లిస్టులో ఉన్నట్లు పూర్తి ఆధారాలతో ఎన్నికల అధికారికి పిర్యాదుచేయడం జరిగిందన్నారు. అయితే సదరు పిర్యాదు పై ఏం చర్య తీసుకున్నారని ప్రశ్నించడం జరిగిందన్నారు. ధరఖాస్తుదారులకు నోటీసులు ఇచ్చి వివరణ కోరుతున్నామని ఎన్నికల అధికారులు తెలిపారన్నారు. అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా దొంగ ఓట్లకు ధరఖాస్తుచేసిఉంటే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారని అన్నారు. ఏ ఒక్కరూ దొంగ ఓట్ల కోరకు ధరఖాస్తులు చేయవద్దని, స్దానిక బిఎల్ఓలు కూడా ధరఖాస్తులను పూర్తిస్దాయిలో దర్యాప్తు చేసి అన్ని ధృవీకరణ పత్రాలు పరిశీలన చేసిన తరువాత మాత్రమే ఓటు నమోదు చేయాలని అధికారులు తెలిపారన్నారు. ఇతర వ్యక్తుల జోక్యంతో ఓటు ఇవ్వడం గుర్తిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపినట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి ప్రతినిధులు మురకొండ మల్లిబాబు అజారుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## సాదినేని చౌదరయ్యకు ఘననివాళి

చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సాదినేని చౌదరయ్య స్కూల్ వ్యవస్దాపకులు సాదినేని చౌదరయ్య 24వ వర్దంతి కార్యక్రమాన్ని చౌదరయ్య స్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరక్టర్ నన్నపనేని రాఘవరావు, డైరక ్టర్ ఎం లింగయ్య చౌదరి, సాధినేని హనుమంతరావు, స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పేర్ని వీరనారాయణ,చిలకలూరిపేట విద్యాసంఘం చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పంగులూరి సుబ్బారావు తదితరులు పాల్గొని చౌదరయ్య విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## అయ్యప్పల అన్నసమారాధనకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ రూ.లక్ష విరాళం

చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త: పట్టణంలో ఉన్న అయ్యప్పసా ్వమి దేవస్దానంలో నిర్వహించే అయ్యప్పల అన్నసమారాధనకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ తరుపున చైర్మన్ షేక్ జాన్‌సైదా రూలక్ష విరాళాన్ని కమిటి సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్దానం కమిటి అధ్యక్షులు వెల్లంపల్లి రవిశంకర్, పసుమర్తి రామ్మూర్తి, నాగభైరు జగన్మోహన్ రావు, కోశాధికారి పెన్నా సాంబశివ రావు, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాషా, గోంటు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి వెయ్యిరోజులు నేడు విద్యాసంస్థల బంద్ పిలుపు



చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టి నేటికి వెయ్యిరోజులు అవుతున్న సందర్భంగా కెజినుండి పిజి వరకు విద్యాసంస్దలు బంద్ చేయాలని కోరుతూ విద్యార్ది సంఘాలు, ప్రజాసంఘల నేతలు పట్టణంలో అన్ని విద్యాసంస్దల ప్రతినిధులను కలసి బంద్‌కు సహకరించమని కోరుతూ నోటీసును అందచేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో అధికారులు విఫలం : లోక్‌సత్తా

చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నా తగు నివారణ చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యుడు మాదాసు భానుప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న విజయవాడ ఎపీఎస్ఆర్‌టిసి బస్టాండ్ లో పా ్లట్‌ఫాం పై యాక్సిడెంట్ కారణంగా ముగ్గురు ప్రాణాలు కోలో ్ఎయారన్నారు.నివారించదగిన ప్రమాదాల నుండి పాఠాలు నేర్వని కారణంగా అనేకమంది చనిపోవడం పరిపాటిగా మారిందని, ఒక సంఘటన జరిగినప్పుడు హడావుడి చేయడం మినహ తగు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు. దక్షణ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలొ ఆర్టీసి చార్జిలు వసూలు చేస్తున్నారని అయినప్పటికి ప్రయాణీకలు సౌకర్యాల కల్పన అంతంత మాత్రంగానే ఉందని మాదాసు భాను ప్రసాద్ తెలిపారు. అధికారులు కళ్లు తెరచి నివారించదగిన రోడ్డు ప్రమాదాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## వివాహితకు రూ.10 వేలు వైఎస్సార్ బీమా అందజేత



సత్తెనపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మాగం రాజు అనే (43) సంవత్సరాల వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న 6వ వార్డు సచివాలయ అధికారి రెహమాన్ వారి సిబ్బందితో కలిసి వైఎస్సార్ బీమాకు అర్హురాలైన మృతుని భార్య నాగేశ్వరికి మట్టి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ.10 వేల నగదును 6 వ వార్డు కౌన్సిలర్ భర్త, వైకాపా నాయకులు సదనం హరి, యేసుబాబు, 6వ వార్డు కన్వీనర్ కృపరావు, 8వ వార్డు ఇన్‌చార్జి చంటి సమక్షంలో అందజేశారు.

## ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

సత్తెనపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త : ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని చెంచుకాలనీలో మంగలవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ సి.ఐ. ప్రేమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కళ్ళజోళ్ళను అందించడం సంతోషకరమన్నారు. శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళను సి.ఐ.ప్రేమయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ పి.విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ ఆదమ్ ఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య ఎన్జీ రంగా జయంతి

సత్తెనపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త : స్వర్గీయ ఆచార్య ఎన్జీ రంగా జయంతిని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్దానిక తాలూకా సెంటర్ అమరావతి బస్టాండ్ వద్ద గల ఎన్జీ రంగా విగ్రహానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగా అందించిన సేవలను కన్నా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కన్నా వెంట మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, టిడిపి నాయకులు ఉన్నారు.




## ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో అధికారుల సమావేశం

సత్తెనపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త : గత నెల 27న ప్రచురించబడిన ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సూచనల గురించి మంగళవారం వివిధ రాజకీయ పార్టీలతో ఆర్డీవో రాజకుమారి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో గతంలో ప్రచురించబడిన తుది జాబితాలో ఇప్పటివరకు చేర్చబడిన, తొలగించబడిన, సవరించబడిన జాబితాను రాజకీయ పార్టీల వారికి తెలియజేశారు. జీరో డోర్ నెంబర్‌లు, పది కన్నా ఎక్కువ మంది ఓటర్లు కలిగిన డోర్ నెంబర్లు, వంద సంవత్సరాలు పైబడిన ఓటర్ల వివరాలు సవరణలు చేయుటకు తీసుకున్న చర్యల గురించి వివరించారు. అనంతరం ఈ వారం చేయబడిన దరఖాస్తుల వివరాల గురించి నియోజకవర్గంలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధుల నుండి సూచనలను, సలహాలను స్వీకరించినట్లు ఆర్డీవో రాజకుమారి తెలియజేశారు.



## ఓటర్ల ముసాయిదా జాబితా పట్ల టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి : కన్నా

సత్తెనపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త : ఓటర్ల ముసాయిదా జాబితా పట్ల టిడిపి శ్రేణులు చాలా అప్రమత్తంగా ఉండాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురాంనగర్‌లో గల కన్నా కార్యాలయంలో మంగళవారం సాయంత్రం టిడిపి పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో కన్నా మాట్లాడుతూ పార్టీ నేతలు ఓటరు జాబితాలను పరిశీలించి డబల్ ఎంట్రీలు, మరణాలు, గ్రామాల్లో లేని వారు ఉంటే తొలగించాలన్నారు. అలాగే కేవైసీ చేయించాలన్నారు. ఎన్నికల్లో కేవైసీ చాలా ముఖ్యమన్నారు. పట్టణంలోని క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు పార్టీలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ గురించి వార్డులో ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. పట్టణంలోని జనసేన నాయకులను కలుపుకొని పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. టిడిపి పరిశీలకులు తాత జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలన్నారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ ఐక్యంగా శ్రమించాలన్నారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి పలు విషయాలను పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. ముందుగా ఎన్టీఆర్, కోడెల విగ్రహాలకు కన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, నాయకులు ఆతుకూరి నాగేశ్వరరావు, పి.ఆంజనేయులు, మార్కెట్ రాజు, నూర్‌బాషా, జానీబాబు, ఎల్లినేడి లక్ష్మి, తులసి శ్రీనివాసరావు, బండారు నాగరాజు, ప్రకాష్, ఎల్.రవి, పి.వెంకటకోటయ్య, హరేకృష్ణ, తోట అంబికా, జూరిగే శ్రీనివాసరావు, మారెళ్ళ తదితరులు పాల్గొన్నారు.






## 'విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం'

చిలకలూరిపేటటౌన్,నవంబర్7,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్దులు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ మండిపడ్డారు. మంగళవారం నరసరావుపేట సెంటర్‌లోని గిరిజన సంఘాల ఐక ్యవేదిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగానే ఉన్నాయని విమర్శించారు.పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలోలని ఎస్సీ,ఎస్టీ,బీసి బాలుర, బాలికల వసతి గృహలలో నెలకొన్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్‌చేశారు. చలికాలం మొదలైంది కాబట్టి విద్యార్దులకు నూలు దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు. అదేవిధంగా గిరిజన గురుకులాల్లో ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బి చిన్ననాయక్, ఉపాధ్యక్షులు దేవరడేవిడ్, పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 'అంజిరెడ్డి'లో ఆపరేషన్ల విజయంతం అభినందనీయం



నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : పట్టణంలోని అంజిరెడ్డి హాస్పటల్‌లో కాంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను నిర్వహించి పుట్టుకతో వినికిడి సమస్యలు ఉన్న చిన్నారులకు పూర్తిగా నయం చేయడం సంతోషమని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. మంగళవారం వైద్యశాలలో అంజిరెడ్డి హాస్పటల్స్ ఎం.డి.డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు నగరాలలో మాత్రమే కాంక్లియర్ సర్జరీలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట అంజిరెడ్డి హాస్పటల్స్‌లో ఇటువంటి వైద్యసేవల ద్వారా 4-8 సంవత్సరాలలోపు చిన్నారులు రక్షిత, షేక్.నబియా, సందీప్, వై.శాంతిలకు వినికిడి లోపంతో ఉన్న సమస్యలను నయం చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంప్లాంట్‌కు రూ.8 లక్షలకు పైగా వ్యయం అవుతుందని తెలిపారు. అయితే ఆరోగ్యశ్రీ, సిఎంఆర్‌ఎఫ్ పథకాల ద్వారా నలుగురు చిన్నారులకు పూర్తి ఉచితంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు ఈ శస్త్ర చికిత్సలు చేయడం అభినందనీయమన్నారు. శస్త్ర చికిత్సలు నిర్వహించిన డాక్టర్ రాజేష్, డాక్టర్ రజిత, వారి బృందాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్.శివశంకర్ అభినందించారు.

## కొండవీడు ఇ.యన్.టి. హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. వైద్యశాలకు రెండు రోజుల క్రితం 40 సంవత్సరాల మహిళ ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందిగా ఉందని, ఊపిరి తీసుకునే సమయంలో శబ్దం వస్తుందని ఆరోగ్య సమస్యతో తమను సంప్రదించడం జరిగిందన్నారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎండోస్కోపి ద్వారా సమస్యను గుర్తించామన్నారు. గాలి తీసుకునే శ్వాస గొట్టంలో అడ్డుగా ఉన్నటువంటి దానిని గుర్తించడం జరిగిందన్నారు. ఇటువంటి ఇబ్బందిని బైలేట్రల్ వోకల్‌కార్డుప్లాజీ అని అంటారని తెలిపారు. గాలి తీసుకునేటప్పుడు పెద్దగా అవ్వవల్సిన శ్వాస గొట్టం పూర్తిగా తెరుచుకోకపోవడం వలన ఇబ్బంది వస్తుందన్నారు. శస్త్ర చికిత్స నిర్వహించాల్సిన మహిళ కనీసం నడవలేని స్థితిలో ఉందన్నారు. ఇది వెయ్యిలో ఒకరికి ఇద్దరికి మాత్రమే ఈ సమస్య వస్తుందన్నారు. వైద్యులు అత్యవసరంగా మహిళ ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక సర్జరీని నిర్వహించారని తెలిపారు. శ్వాసగొట్టం పెద్దదిగా అయ్యే విధంగా శస్త్ర చికిత్స నిర్వహించామని డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవర్షిణి, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## కృష్ణవేణి కళాశాలలో వర్క్‌షాప్

నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు అధ్యక్షత వహించారు. డైరెక్టర్ శ్రావ్య మాట్లాడుతూ కళాశాలలో మిషన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ జరగడం సంతోషమన్నారు. మిషన్ లెర్నింగ్ అనే అంశం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో చాలా ఉపయోగాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిబి శబరినాథ్‌ను ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రావ్య సత్కరించారు. టెక్నాలజీలో మంచి, చెడు రెండు ఉంటాయని, మంచి కోసం మాత్రమే టెక్నాలజీని వినియోగించుకోవాలని డైరెక్టర్ శ్రావ్య విద్యార్థినులకు సూచించారు.

## ప్రకాష్‌నగర్ వైపు టిక్కెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : రైల్వేస్టేషన్ ప్రకాష్‌నగర్ వైపు కూడా టిక్కెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలుకు పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుంచాల స్వామి మాట్లాడుతూ నరసరావుపేట మీదుగా నంద్యాల వరకు నూతన ఎలక్ట్రికల్ రైల్వే లైన్‌లతో పాటు డబల్ రైల్వే లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైల్వేస్టేషన్‌లో కూడా నూతన రైల్వేలైన్లు విస్తరింపజేస్తున్నారని తెలిపారు. విస్తరణలో భాగంగా రైల్వేస్టేషన్‌కు రెండవ వైపు అనగా ప్రకాష్‌నగర్ వైపు కూడా టిక్కెట్ బుకింగ్, గేటు ఏర్పాటు చేయాలన్నారు. రైల్వేస్టేషన్‌లో వృద్ధులు, దివ్యాంగులు ఎటువంటి ప్రమాదాల భారిన పడకుండా నేరుగా ప్లాట్‌ఫాం వద్దకు వచ్చేందుకు లిఫ్టులు కూడా రెండు వైపులా ఏర్పాటు చేయాలని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలును కోరామన్నారు. దీనిపై ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు సానుకూలంగా స్పందించారని కుంచాల స్వామి తెలియజేశారు.



## ఉప్పలపాడులో పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో ర్యాలీ



నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ప్రసన్న సాయిరామ్ కళ్యాణ మండపంలో పిరమిడ్ ధ్యాన మం దిరం ఆధ్వర్యంలో మంగళ వారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వివరాలను ని ర్వా హ కు లు ఎన్.రామాంజనేయరెడ్డి తెలియజేశారు. ధ్యాన మందిరం ఆధ్వర్యంలో సప్తాహం ముగింపు రోజు నిర్వహించామని ఆయన తెలిపారు. ధ్యానం చేసే వారు వంద మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ముఖ్యంగా మాంసాహారానికి దూరంగా ఉండాలని సూచించారు. శాకాహార విశిష్టతను తెలియజేశారు. ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కరపత్రాల ద్వారా గ్రామంలో ప్రచారం నిర్వహించినట్లు రామాంజనేయరెడ్డి తెలియజేశారు.

## చంద్రబాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : చంద్రబాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని 22వ వార్డు పరిధిలో ఉన్న రామిరెడ్డిపేట ప్రాంతంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆదాయం సృష్టించే వారికి మాత్రమే పంచే హక్కు ఉంటుందన్నారు.



ప్రశాంత్‌కిషోర్ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో తన వ్యాఖ్యలు ద్వారా తెలియజేశారన్నారు. టిడిపి హయాంలో పరిశ్రమలు వచ్చాయని, పలువురు పెట్టుబడులు పెట్టి ఉపాధి కల్పించారన్నారు. రూపాయి పెట్టుబడి లేకుండా రూ.2 లక్షల కోట్ల విలువైన అమరావతిని తెలుగుదేశంపార్టీ సృష్టించిందన్నారు. వైకాపా ఆ మొత్తాన్ని నాశనం చేసిందన్నారు. పేదలకు కేవలం చిల్లర మాత్రమే పంచుతున్నారని తెలిపారు. వైకాపా వంటి పార్టీలను ఓడించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓట్లు పేరుతో టిడిపి చిల్లర రాజకీయాలు : వైకాపా ఆరోపణ

నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త : ఓట్లు పేరుతో టిడిపి చిల్లర రాజకీయాలు చేస్తుందని, ఎటువంటి అవగాహన, జ్ఞానం లేని ఆ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని వైకాపా నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు షేక్.ఖాదర్‌బాషా, కందుల ఎజ్రా, ఎన్.కె.ఆంజనేయులు, పాలపర్తి వెంకటేశ్వరరావు, అచ్చి శివకోటి, మాడిశెట్టి మోహన్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అక్రమ ఓట్లు ఉన్నాయని ఎమ్మెల్యే ఇంట్లో సైతం చనిపోయిన వారి పేర్లను అంతే ఉంచారని, తొలగించలేదని టిడిపి దుర్మార్గపు ప్రచారానికి పూనుకుందన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## అన్నం ఆధ్వర్యంలో 41 రోజుల పాటు సద్ది



బాపట్ల,నవంబర్ 7,ప్రభాతవార్త : ఈ నెల 9వ తేది నుంచి 41 రోజుల పాటు దీక్షా పరులకు సద్దికార్యక్రమాన్ని సోమేశ్వరస్వామి దేవాలయం లో నిర్వహించటం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దీక్షా పరులకు గత 20 సంవత్సరాలుగా స్వామివారి అశీస్సులతో సద్దికార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు.ఆ స్వామివారి కృపతో ఈ ఏడాది కూడా ఈ నెల 9వ తేది నుంచి వచ్చే డిసెంబర్ 19వ తేదివరకు దీక్షా పరులందరికి సద్దికార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సద్దికార్యక్రమం పూర్ణాహుతితో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. పట్టణంలోని అయ్యప్పలు,భవానిలు,శివస్వాములు,దీక్షా పరులు అందరూ ఈ సద్దికార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బిజెపి బలోపేతానికి గ్రామస్థాయి నుంచి కృషి చేస్తాం

బాపట్ల,నవంబర్ 7,ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయినుంచి బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ట్రెజరర్ బి.కృష్ణ చైతన్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కృష్ణ చైతన్య మాట్లాడుతూ నరేంద్ర మోడి దేశ ప్రజల సంక్షేమం



కోసం అహర్నిశలు కష్ట పడుతున్నారన్నారు. దేశ ప్రజలకు పెద్ద పీట వేస్తూ వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా దేశ రక్షణకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దేశం అభివృద్ధి భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు.రాబోవు ఎన్నికల్లో మన రాష్ట్రంలో భారతీయజనతా పార్టీ విజయానికి కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలన్నారు. దాని కోసం ఇప్పటి నుంచే కార్యకర్తలు,నాయకులు బిజెపి బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇటీవల దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన బిజెపి యువమోర్చా జాతీయ కార్యవర్గ సమావేశానికి తాను కూడా హాజరవ్వడం జరిగిందన్నారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర తరుపునబిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ,తదితరులు పాల్గొన్నారన్నారు.

## రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

బాపట్ల,నవంబర్7,ప్రభాతవార్త : రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా ఐదవ ఏడాది రెండవ విడత సిఎం కిసాన్ నగదు పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం స్పందన సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక




ప్రాధాన్యత నిస్తుందన్నారు.రైతుల సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 1లక్షా 91వేల843 మంది రైతు కుటుంబాలకు రూ.79,87 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్థికంగా ఎదగాలన్నారు. రైతులు సంక్షేమ పాలన రాష్ట్రంలో సాగుతుందని శాసన మండల సభ్యురాలు పోతుల సునీత తెలిపారు.వ్యవసాయంలో నిత ్యం పండుగ వాతావరణం కలి ్పంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పంట కోత సమయంలో రైతులను అదుకోవడానికి నగదు పంపిణి చేయడం శుభపరిణామమన్నారు. ఈ క్రాఫ్ బుకింగ్‌నుంచి సున్నా వడ్డీతో పంటల బీమా వర్తింప చేస్తూ రైతులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలించిందన్నారు. రైతులకు ప్రభుత్వం మెలు చేస్తుండగా వరుణుడు కూడా వర్షాలతో సహాకరిస్తుందన్నారు.. పంట కోత సమయంలో ప్రభుత్వం రైతులను అదుకోవడం అని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ మంతెన దశరథ మహారాజు అన్నారు.వైసిపి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు.రైతులకు ఎటువంటి కష్టం రాకుండా ప్రభుత్వం చక్కగా పరిపాలన అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో శాసన సభ్యులు కోనా రఘుపతి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్,ఉద్యాన వనశాఖ ఏడి జెన్నమ్మ,మార్కెటింగ్‌శాఖ ఏడి రమేష్‌బాబు,పశుసంవర్ధక శాఖ అధికారి హానుమంతరావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.


## గుండెపోటుతో వ్యవసాయ కళాశాల విద్యార్థిని మృతి



బాపట్ల,నవంబర్7,ప్రభాతవార్త : గుండెపోటుతో విద్యార్థిని మృతి చెందిన సంఘటన బాపట్ల వ్యవసాయ కళాశాలలో మంగళవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో విజయవాడ రామక ృష్ణాపురం ఎవిఎన్ వీదికి చెందిన దరావత్ రిషిత(21) ఎజిబిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది.ఈ మేరకు మంగళవారం ఉదయం రోజు మాదిరిగానే కళాశాల వసతి గృహంలో కళాశాలకు వెల్లడానికి సిద్దపడుతుండగా ఒక్కసారిగా అయాసం గుండె నోప్పి రావడంతో మంచంమీద కుప్పకూలీ వాంతులు చేసుకుంది.ఈ విషయాన్ని గమనించిన తోటి స్నేహితురాల్లు చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రవేటు వైద్యశాలకు తరలించారు.ప్రాదమిక చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో మేరుగైన చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.వైద్య పరిక్షలు అందించిన వైద్యులు రిషిత గుండె పోటుతో మృతి చెందిందని నిర్ణారించారు.ఈ మేరకు మృతురాలి తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన పిర్యాదు మేరకు పట్టణ సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైఎస్ఆర్ బీమా పేదలకు వరం

కర్లపాలెం,నవంబర్7,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ భీమా పదకం పేద ప్రజలకు వరం వంటిదని మండల పార్టీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు తెలిపారు.కర్లపాలెం మండలం నర్రావారిపాలెం కట్టావాద గ్రామానికి చెందిననూతల పాటి నాని ఇటివల మృతి చెందగా



మంగళవారం భీమా కింద మొదటిగా అందించే రూ.10వేల నగదును పంచాయితీ సెక్రటరీ షమ్మీర్ వైసిపి నాయకులుమార్పు బెనర్జీతో కలిసి బార్య అనితకుఅందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు కోనా రఘుపతి అదేశాల మేరకు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించటం జరిగిందన్నారు. మార్పు బెనర్జీ,యల్లావుల ఎడుకొండలు వ్యక్తిగతంగా కొంత నగదునుఅమెకు అందించారు.మరణించిన నాని వైసిపి పార్టీలో ఎంతో కీలకంగా

## అక్రమ ఓటర్ల చేర్పుపై చర్యలు తీసుకోవాలి

బాపట్లరూరల్,నవంబర్7,ప్రభాతవార్త : బాపట్ల నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో జిరో డోర్ నెంబర్‌పై ఉన్న ఓట్లను పరిశీలించి అక్రమ ఓట్లపై తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఆర్‌డివో కార్యాలయం వద్ద మంగళవారం టిడిపి నాయకులు వేగేశన నరేంద్రవర్మ అధ్వర్యంలో అక్రమ ఓట్లు



తొలగించాలంటూ అర్‌డివో జి.రవీందర్‌కు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు గొలపల శ్రీనివాసరావు,కొల్లూరి వెంకటరావు,మైనార్టీ నాయకులు షేక్ ఫరీద్ మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి సంక్షేమ పథకాల డిస్ప్లే ఆవిష్కరణ

### -మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు సంక్షేమ పథకాల డిసే ్ల బోర్డు ఆవిష్కరణ మొదటి విడత కార్యక్రమం నిర్వహించనున్నట్లు మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ తెలిపారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సంబంధిత సచివాలయ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు జరుగుతుందన్నారు. 9న సాంబశివనగర్ 17వ సచివాలయం, 10న జెండా చెట్టు సచివాలయం 3వ సచివాలయం, 14న కేబిన్‌పేట 5వ సచివాలయం, 15న నాగుల చెరువు 6వ సచివాలయం, 16న జయభారత్‌రెడ్డి నగర్ 7వ సచివాలయం, 17న డిఆర్కే కాలనీ 8వ సచివాలయం, 20న టీచర్స్ కాలనీ 10వ సచివాలయం, 21న ఇందిరాకాలనీ 11వ సచివాలయం,22న ఎస్సీ, ఎస్టీ కాలనీ 16వ సచివాలయం, 23న ఎస్సీ, ఎస్టీ కాలనీ 15వ సచివాలయం పరిధిలోని వార్డులకు సంబంధించి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, ప్రజలు పాల్గొని సంక్షేమ పథకాలకు సంబందించిన వివరాలను తెలుసుకోవాలని కమిషనర్ కోరారు.



## టపాసుల విక్రయానికి అనుమతులు తప్పనిసరి

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పొన్నూరు రూరల్ సర్కిల్ పరిధిలో బాణాసంచా విక్రయాలకు సంబంధిత శాఖాధికారుల అనుమతి తప్పని సరి అని పొన్నూరురూరల్ సిఐ మీసాల రాంబాబు చెప్పారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకే టపాసులు విక్రయించేవారు తప్పనిసరిగా పోలీసులు, ఫైర్, రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా బాణా సంచా విక్రయాలు నిర్వహిస్తే చర్యలు తీసుకొంటామన్నారు. వ్యాపారస్తులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. నిర్ధేశించిన ప్రాంతాల్లో మాత్రమే బాణా సంచా విక్రయాలు జరపాలని కోరారు. పండుగ సందర్భంగా టపాసులు కాల్చేవారు కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. నూలు వస్త్రాలు, మొద్దుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. సిల్క వస్త్రాలను ధరించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



## సచివాలయ వ్యవస్థ ద్వారా పేదలకు మెరుగైన సేవలు: ఎమ్మెల్యే అన్నాబత్తుని

కొల్లిపర,నవంబరు 7 ప్రభాతవార్త: పేద ప్రజలకు సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెలే ్య అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని దావులూరులో రూ.44 లక్షలతో నూతన గ్రామ సచివాలయ భవనాన్ని స్థానిక నేతలతో కలసి ఆయన ప్రారంభించారు.అనంతరం మండల ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి ప్రజా సమస్యలు మరింత త్వరిగతిన తీర్చాలనే సంకల్పంతో ప్రతి గ్రామంలో సచివాల యాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు.ప్రతి గ్రామంలో సచివాలయాలు,వెల్‌నెస్‌సెంటర్,రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వం సుమారు కోటి రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు.అంతేకాకుండా ముఖ్యమంత్రి ఐదో ఏడాది కెండవ విడత రైతు భరోసాను విడుదల చేయడం జరిగిందని దీనిలో భాగంగా తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలానికి సంభందించి 8 వేల 8 మంది రైతులకు 3 కోట్ల 80 లక్షలు,తెనాలి మండలానికి 8 వేల 575 మంది రైతులకు 3 కోట్ల 43 లక్షలు జమ కానున్నట్లు చెప్పారు. .కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి,ఎంపిపి భీమవరపు పద్మావతి,తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత,గ్రామ సర్పంచ్ అంబటి సంధ్యాదేవి,వైసీపీ జిల్లా కార్యదర్శి అవుతు పోతిరెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,నాయకులు అడపా నారాయణరెడ్డి,అద్దంకి వేణుగోపాల్‌గౌడ్,మోర్ల శ్రీను,బొమ్ము శ్రీనివాసరెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్నస్వామిని దర్శించుకున్న నాయకులు

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యతోపాటు పలువురు నాయకులు విఐపి బ్రేక్‌లో దర్శనం చేసుకొన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పొన్నూరు నియోజకవర్గం నుంచి సుమారు 40మందిని ప్రత్యేక బస్సులో వెంకన్న స్వామి దర్శనానికి తీసుకుని వెళ్ళి విఐపి బ్రేక్ దర్శనం చేయించారు. స్వామివారిని దర్శించుకొన్న నాయకులు తన్మయత్వం చెందారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే పెద్ద ఎత్తున నాయకులను స్వామివారి దర్శనానికి తీసుకొని వెళ్ళడం చాలా శుభపరిణామమని పలువురు చెప్పారు. గతంలో ఉన్న ఎమ్మెల్యేలు వారికి సంబంధించిన వారికి మాత్రమే విఐపి బ్రేక్ దర్శనాలయు



లెటర్ల ఇచ్చి చేతులు దులుపుకొనేవారని, ఎమ్మెల్యే కిలారి ఏకంగా సుమారు 40మందిని వెంటబెట్టుకొని వెళ్ళి దర్శనం చేయించడం వల్ల తమ జన్మ ధన్యమైందని పలువురు నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఎమ్మెల్యే ఆయా నియోజకవర్గాల్లో మతాలకు అతీతంగా స్వామివారి దర్శనం చేయంచాలని, తద్వారా స్వామివారు అందరి స్వామిగా కొనియాడబడడం జరుగుతుందని పలువురు స్పష్టం చేశారు. స్వామివారిని దర్శించుకొన్న వారిలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మూకిరి అనీల్‌కుమార్, మంద్రు అనిత, మోపర్తి ప్రమీల, యందేటి వెంకటసుబ్బయ్య, వట్టిప్రోలు రంగారావు, పల్లికల శ్యాంబాబు, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, బొనిగల నాగమల్లేశ్వరరావు, లంకపోతు పిచ్చిరెడ్డి, భవనం వంశీరెడ్డి, దేవరకొండ గోపి, కందుల వెంకటసుబ్బారావు తదితరులున్నారు.

## పక్కాగా ఓటర్ల జాబితా తయారీ

### -నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: ఓటర్ల జాబితా పక్కాగా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకొన్నామని, జనవరి ఐదవ తేదీన పారదర్శకతతో జాబితాను విడుదల చేయడం జరుగుతుందని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ చెప్పారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4,5తేదీలలో ఓటర్ల నమోదుకు, మార్పులకు, చేర్పులకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ప్రత్యేక శిబిరాల్లో వచ్చిన క్లెయిములను పరిశీలించి తగు చర్యలు తీసుకొనే విధంగా ఆయా బిఎల్వోలను




ఆదేశించామన్నారు. రాజకీయపార్టీలకు ఏవైనా సందేహాలున్నట్లయితే తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఒకే డోర్ నెంబరుపై ఉన్న కుటుంబ సభ్యులను వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో వచ్చే విధంగా జాబితా ఉందని కుటుంబ సభ్యులందరినీ ఒకే పోలింగ్ స్టేషన పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని కోరారు. అందుకు అధికారి హరిహరనాథ్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. సమస్యలు పరిష్కరించి, జాబితాను పక్కాగా తయారు చేయడమే లక్ష్యంగా సిబ్బంది మొత్తం శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వైకాపా నాయకులు బొద్దులూరి రంగారావు, గోపిశెట్టి వాసు, టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, మైలా వెంకటరామరాజు, లక్ష్మీనారాయణచౌదరి, పఠాన్ అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

## దైవసేవకులకు గౌరవేతనం ఇప్పించండి!

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: ఏపి ప్రభుత్వం దైవసేవకుల సేవలను గుర్తించి నెలకు రూ.5వేలు చొప్పున గౌరవవేతనం ప్రకటించి అందజేస్తున్నారని, అయితే కొంత మందికి అందడం లేదని, అర్హులందరికీ అందేవిధంగా చూడాలని ఫాస్టర్స్ యూనివర్సిల్ క్రిషియన్ ఫెలోషిఫ్ అధ్యక్షుడు చింతల చౌదరి ప్రభుత్వాన్ని కోరారు. రెండవ విడతలో 2022 సెప్టెంబరు నుండి నవంబరు 16వ



తేదీ 2022వరకు సమయాన్ని ఇచ్చారన్నారు. మా ప్రాంతంలోని దైవ సేవకులు వేతనం కోసం అర్జీలు దాఖలు చేసియున్నారు. అందులో కొంత మందికి డిసెంబరు 2022నుంచి ఇప్పటి వరకు గౌరవ వేతనం అందుతుందన్నారు. అయితే కొంతమంది అర్హులైనప్పటికీ వారికి అందడం లేదని, సంబంధిత అధికారులు అర్జీలను పరిశీలించి అర్హత జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవ వేతనం అందేవిధంగా చూడాలని వారు కోరారు. రెండవ విడత మంజూరు అయిన నాటి నుంచి గౌరవ వేతనం ఇప్పించాలని వారు కోరారు. సమావేశంలో ఫెలోషిప్ కార్యదర్శి రుద్రపాటి పౌలస్, పాస్టర్ కోండ్రు నాని, కోశాధికారి సిహెచ్ శ్యామ్‌ప్రసాద్, పి.అనిల్‌కుమార్, జి.జాన్ వెస్లీ, ఎం.శామ్యూల్ తదితరులున్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని సమాజంలో గుర్తింపు పొందాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. మండల పరిధిలోని ఎంపిపిఎస్ పాఠశాల వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు ఏ విధంగా అవగాహన చేసుకొంటున్నారన్న విషయాన్ని పరిశీలించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల



విద్యాభ్యాసానికి విశేషంగా కృషి చేస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి బోధన చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రగతి కార్డులను పరిశీలించారు. హాజరుపట్టీని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

## వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిన ఘనత రంగాదే

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: వ్యవసాయ రంగాన్ని బోలపేతం చేయడంలో ప్రపంచ రైతు ఉద్యమనేత, భారత రైతు ఉద్యమ పితామహుడు ఆచార్య ఎన్జీ రంగాకే దక్కుతుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా 123వ జయంతిని పురస్కరించుకొని రంగా సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రధాన పోషించాల్సింది వ్యవసాయ రంగమేనని



విశ్వసించిన ఆచార్య ఎన్జీ రంగా ఆ దిశగా అడుగులు వేసి సఫలీకృతులయ్యారన్నారు. వ్యవసాయ రంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. నాటి ఆచార్య ఎన్జీ రంగా ప్రవేశపెట్టిన ప్రణాళికలు నేడు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగాన్ని ఇంకా బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మాజీ ఎంపి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా ఎప్పుడూ వ్యవసాయ రంగం రైతులు, రైతు కూలీల అభివృద్ధి కోసమే ఆలోచన చేసేవారన్నారు. వ్యవసాయ రంగంపై ఇంత శ్రద్ధపెట్టి నాయకుడు మరొకరు లేరనడంలో అతిశయోక్తి లేదన్నారు.తొలుత ఆచార్య ఎన్జీ రంగా, భారతీదేవి సమాధులపై పుష్పగుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా ట్రస్ట్ నిర్వాహకులు రామినేని కిషోర్‌బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వెలగా సుబ్బారావు, గేరా సుబ్బయ్య, షేక్ అబ్దుల్ జలీల్, ఆకుల జానకీబాబు, నన్నపనేని మధుకర్, గోగినేని వెంకయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

## రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,నవంబరు 7 (ప్రభాతవార్త): వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గడచిన నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధి శూన్యమని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని అన్నవరం గొడపాలెంలో మాజీమంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు బాబుకోసం మేము-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



జరిగింది.టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాంబిరెడ్డి మాట్లాడుతూ ఇసుక..సిమ్మెంట్..ఇసుక ధరలు పెరిగి పోయాయని,దీంతో పేదలు గృహాలు నిర్మించుకోవటానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు.చంద్రబాబునాయుడు పాలనలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు.కార్యక్రమంలో టీడీపీ నేత గుడిబండి గోవర్ధనరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు కొల్లి కోటిరెడ్డి,ఉప్పాల సుబ్బారావు,తాతా ఆంజనేయులు,నక్కా సంసోను,తుమాటి రాజేంద్రప్రసాద్,నక్కా అనిల్,తాతా శివయ్య,మేకతోటి పూర్ణచంద్రప్రసాద్,పుట్టి దాసు,కారుమంచి చిట్టిబాబు,గోవతోటి పాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జలపాతాన్ని తలపిస్తున్న రహదారి

## నీరు పారుదల లేక నిల్వ చేరిన వర్షపునీరు, మురుగునీరు, చెత్తాచెదారం ఇష్టానుసారంగా సీసీ రోడ్డు

కారంపూడి, నవంబరు 7 ప్రభాతవార్త: చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మురుగు, వర్షపు నీరు ఏకమై జలపాతాన్ని తలపిస్తోంది మండల కేంద్రమైన కారంపూడిలోని పల్నాడు ఐనాక్స్ సినిమా హాలు సమీపంలోని రోడ్డు అధ్వానంగా ఉంది. మోకాలి లోతు మురుగు, వర్షపునీరు నిల్వ చేరడంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలోని వడ్డెర కాలనీ, యాదవుల బజారు, ముస్లిం బజారులలోని ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు సాయిబాబా గుడివద్ద నుండి సినిమా హాలు



సమీపంలో ఉన్న కాలువ ద్వారా నాగులేరులో చేరుతుంది. వర్షపునీరు కూడా ఈ కాలువ ద్వారానే ప్రవహిస్తుంది. శుక్రవారం కురిసిన వర్షానికి ఎగువ నుండి వచ్చిన వర్షపునీరు కాలువలో చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఇటీవల సినిమా హాలు సమీపంలో నూతనంగా అపార్టుమెంటు



నిర్మాణం జరుగుతోంది. వారి సొంత నిధులతో ఆర్అండ్బీ రోడ్డు నుండి అపార్టుమెంటు వరకు సీసీ రోడ్డు నిర్మించారు. రోడ్డు మధ్యలో ఇరుకైన కల్వర్టు నిర్మించడం వల్ల కల్వర్టులో చెత్తాచెదారం చేరడం మురుగునీరు పారుదల లేక నిల్వ చేరి జలపాతాన్ని తలపిస్తుంది. చెత్తాచెదారం మురుగునీరు నిల్వ చేరడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్వర్టును హైలెవల్ కల్వర్టుగా నిర్మిస్తే మురుగునీరు పారుదల సజావుగా పారుతుందని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై పంచాయతీ ఈఓ కసిన్యానాయక్‌ను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

# కుండపోత వర్షం

## రైతు కళ్లల్లో వెల్లువెత్తిన ఆనందం

కారంపూడి, నవంబరు 7 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి పంట పొలాలు, రోడ్లు జలమయమయ్యాయి. వర్షంతో పత్తి, కంది, మిర్చి పంటలకు ఊరట నిచ్చింది. ఇటీవల మండుతున్న ఎండలకు భూగర్భజలాలు అడుగంటి పోవడం, నీటి సమస్య తలెత్తడంతో రైతులు



ఇబ్బందులు పడ్డారు. ఏకధాటిగా కురిసిన కుండపోత వర్షంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లువెత్తింది. వర్షంతో రోడ్లు, జలమయమయ్యాయి. వాహనదారులు వర్షపునీటితో తీవ్ర అవస్థలు పడ్డారు.

## భౌతికశాస్త్రంలో పీహెచ్‌డి ప్రదానం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు7, ప్రభాతవార్త: వర్సిటీలోని (ఫిజిక్స్) భౌతికశాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు జువ్విగుంట సురేష్‌కృష్ణకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. సురేష్‌కృష్ణ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్ (ఈపిఆర్, ఆప్టికల్ అండ్ ఎఫ్‌టిఐఆర్) ఆఫ్ ట్రాన్సిషన్ మెటల్ అయాన్స్ (వెనిడియం, మాంగనీస్ అండ్ కాపర్) డోప్డ్ జింగ్‌అల్యూమినోబోరోపాస్పేట్ అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించారు. సురేష్‌కృష్ణకు పరిశోధనలో పర్యవేక్షకులుగా ప్రొఫెసర్ చేబ్రోలు లింగరాజు వ్యవహరించారు.

## 'మహోన్నతుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి'

మాచర్ల, నవంబర్ 7 ప్రభాతవార్త: సమాజంలోని మహోన్నత వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రేరణ పొందాలని ఎస్వీకేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు యనమదల వెంకట్రామయ్య అన్నారు. పట్టణంలోని ఎస్వీకెర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన శాస్త్రవేత్తలు సర్ సీవీ రామన్, మేడం క్యూరీల జయంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



వెంకట్రామయ్య విద్యార్థులు పలు విలువైన విషయాలను వివరించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తుల జీవితాలను తెలుసుకోవడం ద్వారా మనలో ఉన్నతస్థానాలకు చేరుకోవాలనే తపన పెరుగుతుందన్నారు. తద్వారా ఆదర్శవంతమైన జీవితం గడపవచ్చన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవడం కష్టమేమీ కాదన్నారు. చెడు మార్గాలకు దూరం ఉంటూ తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని విద్యనభ్యసించాలన్నారు. పరీక్షల్లో మంచి ఫలితాలతో తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావడమే కాకుండా తోటి విద్యార్థులకు, జూనియర్లకు ఆదర్శంగా ఉండవచ్చన్నారు. జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు, సీనియర్ అధ్యాపకుడు కేళం ఆదినారాయణ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్, దాని అనువర్తనాలను వివరించారు. రామన్ పరిశోధన కారణంగా రసాయనిక పదార్థాలలో అనువుల నిర్మాణాలను వివరించడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీమా వేణుగోపాలరావు, యర్రంశెట్టి శశిశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'ఆరోగ్యకర పోటీ వాతావరణంలో ప్రతిభ చూపాలి'



మాచర్ల, నవంబర్ 7 ప్రభాతవార్త: విద్యార్థులు ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో తమ ప్రతిభను చూపాలని ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హిమబిందు అన్నారు. పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం బిగ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ తాడి భాస్కరబాబు, సంస్థ వ్యవస్థాపకుడు చాంద్‌బాషా, పీడీ సుశాంత్, ఎక్స్‌మాస్‌జాన్, సుభాష్‌రెడ్డి, గంగాధరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం అందించాలి'

మాచర్ల, నవంబర్ 7 ప్రభాతవార్త: శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన పోషకాహారం అందించాలని ఏజీపీ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూనగర్ ఒకటో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శిశు సంరక్షణ న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అందరిలాగానే శిశువులకు కూడా అన్ని హక్కులు కల్పించబడతాయన్నారు. వారి సంరక్షణ తల్లిదండ్రులు, ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గంగుల శ్రీనివాసరావు, రామునాయక్, మెట్టు గోవిందరెడ్డి, సీడీపీవో లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## హత్యాయత్నం కేసులో నిందితునికి మూడేళ్ల జైలు

గురజాల, నవంబర్ 7 ప్రభాతవార్త: హత్యాయత్నం కేసులో నిందితునికి మూడేళ్ల జైలు, రూ. 5 వేల జరిమానా విధిస్తూ గురజాల కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017 మే 6వ తేదీన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు చెడు వ్యసనాలకు బానిసై తన భార్యను వేధిస్తూ చీరతో ఉరివేయపోగా స్థానికులు గమనించి కేకలు వేయడంతో వెంకటేశ్వర్లు అక్కడి నుంచి పరారయ్యాడు. భార్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు మంగళవారం కోర్టులో విచారణకు రాగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి బీఎల్వీ శేషాద్రి ఐపీసీ 307 సెక్షన్ కింద మూడేళ్ల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమానా, ఐపీసీ సెక్షన్ 417 కింద మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

## 'సామాజిక పింఛన్లు రూ. 6 వేలకు పెంచాలి'

గురజాల, నవంబర్ 7 ప్రభాతవార్త: రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని సామాజిక పింఛన్లు రూ. 6 వేలకు పెంచాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి



షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గ్రామ వార్డు సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సీపీఐ నేతలు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మందపాటి రమణారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

దుర్గి, నవంబర్ 7, ప్రభాతవార్త: దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పర్యావరణంపై టిడిహెచ్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, లోకల్ టు గ్లోబల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గూడె శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యావరణంపై ఈ పోటీలను




నిర్వహించారు. లోకల్ టు గ్లోబల్ ప్రాజెక్టు నవంబర్ 1 నుంచి 30 వ తేదీ వరకు గ్లోబల్ యాక్షన్‌మంత్‌గా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని దానిలో బాగంగానే విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అంతకముందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకల్ టు గ్లోబల్ ప్రాజెక్టు మాచర్ల నియోజకవర్గ క్లస్టర్ కోఆర్డినేటర్ కోటా యోహాను, ప్రధానోపాధ్యాయురాలు పి.కోటేశ్వరమ్మ, డ్రాయింగ్ టీచర్ జాకబ్‌రాజు, ఉపాధ్యాయులు కృష్ణయ్య, అనంతరామయ్య, చక్రపాణి, విజయరాణి, లక్ష్మీకుమారి,పద్మజ, సుజాతమ్మ, హెచ్ఎసి టీచర్లు శైలజ, నాగలక్ష్మీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

కారంపూడి, నవంబరు 7 ప్రభాతవార్త: పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చినగార్లపాడు గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన దాసరి గంగయ్య(60) ఉదయాన్నే తన గేదెలను మేత మేపడానికి పొలానికి తీసుకువెళ్లాడు. సాయంత్రం వరకు గంగయ్య ఇంటికి తిరిగిరాకపోవడం, గేదెలు మాత్రమే రావడంతో, కుటుంబ సభ్యులు, బంధువులు వెతుకులాట ప్రారంభించారు. దీంతో పొలంలోనే పిడుగుపాటుకు గంగయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున రోదించారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కారంపూడి, నవంబరు 7 ప్రభాతవార్త: కారంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి అధ్యక్షతన బుధవారం జరుగుతుందని ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, గ్రామసర్పంచులు, మండలస్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అంచనాపై బడ్జెట్ ఆమోదం, బంగారుతల్లి పథకంపై సమీక్ష, స్వచ్ఛ సంకల్పం తదితర వాటిపై సమావేశంలో చర్చ జరగనుంది.

# 9న తెనాలికి చేరుకోనున్న సిపిఎం బస్సు యాత్ర

తెనాలి, నవంబర్ 7, ప్రభాత వార్త : అసమానతలు లేని అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్ర ఈనెల 9వ తేదీన గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి ఉదయం 9గంటలకు చేరుకుంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.భావన్నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో భావన్నారాయణ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక మంది మేధావులు, విద్యావేత్తలతో అనేక సదస్సులు నిర్వహించి ప్రణాళిక రూపొందించిందని దానిని



విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడం కోసం మూడు బస్సు యాత్రలను నిర్వహిస్తుందన్నారు. అందులో ఒక బస్సు యాత్ర గుంటూరు జిల్లాలో పర్యటిస్తుందని, జిల్లాలోని ప్రజానీకం యాత్రను జయప్రదం చేయాలని కోరారు. అన్నాబత్తుని పురవేదిక వద్ద బస్సు యాత్ర సభా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 11గంటలకు సభా కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం గుంటూరు, పెదకాకాని, కాజా, మంగళగిరి మీదుగా తాడేపల్లి నుండి విజయవాడకు చేరుకుంటుందన్నారు. మూడు బస్సు యాత్రలు ఈనెల 15వ తేదికి విజయవాడ చేరుకుంటామని ఆ రోజున విజయవాడలో బారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. సిపిఎం పార్టీ తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబు ప్రసాద్ మాట్లాడుతూ రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో విఫలమైన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. తెనాలి పరిసర ప్రాంతాల్లో కాలువలకు నీరు సరిగా రాక మాగాణి భూములు ఎండిపోతున్నాయని, విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలు బాధలు పడుతున్నారని దీనికి తోడు చెత్తపై కూడా పన్ను వేసి ప్రజలను దోచుకుంటున్నారని చెత్తపన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి, హుస్సేన్‌వలి, పి.జోసేఫ్, మాగంటి యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాలో శాంతి వర్ధిల్లాలని సిపిఐ ఎంఎల్ ర్యాలీ

తెనాలి, నవంబర్ 7, ప్రభాత వార్త : యుద్ధం వల్ల అనర్థమని శాంతితోనే సౌభాగ్యమని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.మూర్తి అన్నారు. పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిరశిస్తూ పాలస్తీనాలో శాంతి వర్ధిల్లాలని సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో మంగళవారం తెనాలిలో శాంతి ప్రదర్శన నిర్వహించారు. శివాజీచౌక్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ గాంధీచౌక్ బోసురోడ్డు మీదుగా



చినరావూరు పార్కు వరకు కొనసాగింది. ర్యాలీ నుద్దేశించి పలువురు సిపిఐ ఎంఎల్ నాయకులు ప్రసంగించారు. శాంతితో సౌభాగ్యమని యుద్ధం వల్ల అనర్థమని నినాదాలు చేశారు. పాలస్తీనాలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఎం.పి.రామ్‌దేవ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణకృష్ణ, లోకం భాస్కరరావు, పలువురు మైనార్టీ నాయకులు యుతీ, యువకులు పాల్గొన్నారు.

## రైతు సౌభాగ్యం కోసం పాటుపడిన ఆచార్య రంగా

తెనాలి, నవంబర్ 7, ప్రభాత వార్త : రైతు సౌభాగ్యం కోసం వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు కృషి చేసిన ఆచార్య ఎన్జి రంగా ధన్యజీవి అని రైతు బాంధవుడిగా ఆయనను సమాజం కీర్తిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆచార్య ఎన్జి రంగారావు 123వ జయంతిని పురస్కరించుకుని



ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఐతానగర్‌లోని ఆచార్య ఎన్జి రంగా విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ రైతాంగ పురోభివృద్ధి లక్ష్యంగా పని చేసిన మహానీయుడు ఆచార్య ఎన్జి రంగా అని ఆయన స్వగ్రామం మనకు దగ్గరలో ఉన్న నిడుబ్రోలు కావడం ఈ ప్రాంత రైతాంగానికి గర్వకారణం అన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసం ఆచార్య ఎన్జి రంగా ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. నేటి పాలకులు రైతాంగ ప్రయోజనాలను తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు ప్రాధాన్యం ఇస్తూ తమ నియంతృత్వ దోరణిని చాటుకుంటున్నారని త్వరలోనే ప్రజలు తగు విధంగా బుద్ధి చెబుతారని అన్నారు. ఐతానగర్ వాసి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో సాగునీటి సమస్యతో రైతులు సతమతమవుతున్నారని సకాలంలో సాగునీరు అందక పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడటం నేటి పాలకుల అసమర్థతతకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కన్నెగంటి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, ఈదర రమణ, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గడిగుంటపాలెంలో 2వ రోజు కొనసాగిన 'భవిష్యత్‌కు గ్యారెంటీ' ప్రచారం

తెనాలి, నవంబర్ 7, ప్రభాత వార్త : రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని అన్ని వర్గాలకు ఎటువంటి ప్రయోజనం లేని విధంగా కక్ష సాధింపు దోరణితో వ్యవహరిస్తున్న పాలకులకు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడుతుందని మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర మాజీ



ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గడచిన మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ బాబుతో మేము సైతం కార్యక్రమాన్ని, యువత భవితకు భవిష్యత్‌కు బాబుతోనే ప్రయోజనం చేకూరుతుందని కరపత్రాల పంపిణీతో గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాటం రవికుమార్, గోలి శ్రీనివాసరావు, ఎ.ప్రసాద్, రామనాథం, కొసనం భాస్కర్, వెంకటేశ్వర్లు, సుంకర వెంకటేష్, ముకుందరావు, గిరీష్, సురేంద్ర, లక్ష్మీనారాయణ, ఎం.దుర్గ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ దళాల ముట్టడిలో ఉత్తర గాజా

మిగిలిన ప్రాంతంతో తెగిన సంబంధాలు

భూతల దాడుల విస్తరణకు సైన్యం సిద్ధం

పోరాటానికి హమాస్ సమాయత్తం

భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం

10వేలు దాటిన మృతుల సంఖ్య



**డెయిర్ అల్-బలా, నవంబరు 7:** ఇజ్రాయెల్ దళాలు సోమవారం ఉదయం గాజా నగరాన్ని ముట్టడించాయి. ఉత్తర గాజాతో మిగిలిన ప్రాంతానికి సంబంధాలను తెంచేశాయి. హమాస్ ఉగ్రవాదులు ఉధికంగా ఉండే ఈ ప్రాంతంపై పూర్తిస్థాయి భూతల దాడికి అవి సిద్ధమవుతున్నాయి. మంగళవారం నుంచి దాడులను విస్తృతం చేసే అవకాశం ఉండి. అటు హమాస్ మిలిటెంట్లు పోరాటానికి సిద్ధంగానే ఉన్నారు. దీనితో వీధి వీధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల ప్రాణనష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తం వ్యక్తమవుతోంది. ఆదివారం రాత్రి గాజా మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ స్తంభించిపోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. 'గాజా నగరాన్ని మేం చుట్టుముట్టాం. ఉత్తర గాజా దక్షిణ గాజాగా విభవించాం. ఈ యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశజ మేం మరింత కీలకంగా దాడులు చేయబోతున్నాం' అని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మీడియాకు మీడియాకు వెల్లడించారు. భూతల దాడి మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా 30 మంది సైనికులు మరణించారని తెలిపారు. సోమవారం 450 లక్ష్యాలపై వైమానిక దాడులు చేశామని వెల్లడించారు. దాడుల్లో సీనియర్ హమాస్‌మిలిటెంట్ జమాల్ మూసా చనిపోయాడని తెలిపారు. ఇటు ఇజ్రాయెల్‌పైకి ఇంకా హమాస్‌రాకెట్లను ప్రయోగిస్తూనే ఉంది. ఇప్పటికే సరిహద్దులోని వేలమంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. యుద్ధం కారణంగా ఇప్పటిదాకా గాజాలో మరణించిన వారి సంఖ్య 10 వేలను దాటింది. తూర్పు జెరూసలెంలో ఇద్దరు ఇజ్రాయెల్ పారామిలిటరీ సరిహద్దు పోలీసులను పాలస్తీనా వ్యక్తి కాల్చిచంపాడు. అంతకుముందు వారిద్దరినీ ఈడ్చుకుంటూ వెళ్లాడు. జోర్డాన్ సైనిక కార్గో విమానం ఒకటి సోమవారం గాజా ఉత్తర ప్రాంతంలోని అబ్దుల్లా ఆస్పత్రి సమీపంలో వైద్య సామాగ్రి విడిచి వెళ్లింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమయ్యాక ఇలా జారవిడవడం ఇదే ప్రథమం. ఉత్తర గాజాలో రెండు రోజుల్లో ఏడు నీటిసరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. అత్యంత శక్తిమంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమాసియాలో అమెరికా మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. పాలస్తీనాకు మద్దతుగా తుర్కియేలోని అంకారాలో చేపట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా నిరసనకారులు, అమెరికా సైనిక బలగాలు ఎయిర్‌బేస్‌కి దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు జంట ఫిరంగులను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. రెచ్చిపోయిన నిరసనకారులు పోలీసులపైకి కుర్చీలు, రాళ్లు విసిరారు. పరిస్థితి మరింత దిగజారడంతో పోలీసులు బాష్పబాయువును ప్రయోగించారు.

## యుద్ధానికి స్వల్ప విరామాలపై పరిశీలన

## ఇజ్రాయెల్ కాస్త తగ్గుతోందా?

**జెరూసలేం, నవంబరు 7:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ మొదలై నెలరోజులు పూర్తయింది. కానీ ఇంతవరకు బందీలు విడుదల కాలేదు. గాజాపై భీకర దాడులు ఆగలేదు. ఈ తరుణంలో దాడులకు స్వల్ప విరామాలు ఇచ్చే విషయాన్ని ఇజ్రాయెల్ పరిశీలిస్తోంది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు గాజాపై తమ దాడులు ఆపమన్న ఇజ్రాయెల్.. భీకర ఘర్షణలకు ప్రదేశాల వారీగా స్వల్ప సడలింపులు ఇచ్చేందుకు మాత్రం ముందుకు వచ్చింది. మానవతా సాయం, బందీల విడుదల కోసం గాజాలో వ్యూహాత్మక విరామాలను వెల్లడించింది. 'మానవతా సాయాన్ని సులభతరం చేయడానికి, బందీలను విడిపించేందుకు వ్యూహాత్మక స్వల్ప విరామాలను మా దేశం పరిశీలిస్తోంది' అని తెలిపారు. అమెరికా శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ కూడా ఈ విరామాల గురించి ప్రస్తావించారు. ఈ యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహు మధ్య జరుగుతున్న చర్చల గురించి వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి వస్తున్నప్పటికీ, కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంటోంది. యుద్ధం తర్వాత సుదీర్ఘ కాలం గాజా భద్రతను తాము చూడాల్సి వస్తుందని భావిస్తున్నట్లు నెతన్యాహు అభిప్రాయం వ్యక్తం చేశారు.

గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడుల్ని విస్తరిస్తోంది. హమాస్ ఉగ్రవాదులు అధికంగా ఉండే ఉత్తరగాజాలో పూర్తి స్థాయి భూతల దాడికి సిద్ధమవుతోంది. అటు హమాస్ కూడా పోరాటానికి సిద్దంగానే ఉంది. దీంతో వీధివిధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల భారీగా ప్రాణ నష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోడీ, ఇన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్ చర్యలకు ముగింపు పలకడానికి భారత్ తన శక్తిని ఉపయోగించాలని రైసీ కోరారు. ఇజ్రాయెల్, పాలస్తీనా విషయంలో ఎంతోకాలంగా అనుసరిస్తున్న విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మోడీ ఆయనకు గుర్తు చేశారు.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

# పంజాబ్‌లో రైతులు వ్యర్థాల కాల్చివేతను ఆపేయాలి

## ఢిల్లీ వాయుకాలుష్యంతో 'సుప్రీం' ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశరాజధాని ఢిల్లీలో నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న గాలి నాణ్యత, ప్రజల ఆరోగ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆవేదన చెందింది. ఈ సందర్భంగా వాయు కాలుష్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకోవడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఇది రాజకీయ యుద్ధం కాకూడదని సూచించింది. వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న పంట వ్యర్థాల దగ్ధాన్ని తక్షణమే ఆపాలని ఢిల్లీ పొరుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతాల్లో ఆందోళనకర రీతిలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వాల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్యం కోరల్లో నలిగిపో కూడదు. ప్రతిసారి దీన్ని రాజకీయం చేయకూడదు. పొరుగున్న ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధాలతో యేటా శీతాకాలంలో ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. ఈ పంట వ్యర్థాల దగ్ధం ఆగాలి. ఎలా ఆపుతారో మాకు సంబంధం లేదు. అది మీ పని. కొన్నిసార్లు కఠిన చర్యల ద్వారా, మరికొన్ని సార్లు ప్రోత్సాహకాల ద్వారా ఎలాగైనా సరే ఇది ఆగాలి. తక్షణమే జరగాలి. ఈ రోజు నుంచే ఆ పని ప్రారంభించండి అని ఆ నాలుగు రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కోర్టు పలు సూచనలు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. బస్సులు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి. వాటిని సగం సామర్థ్యంతో నడపండి. ఘన వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోండి అని కోర్టు స్పష్టం చేసింది. సరి, బేసి విధానంపైన కోర్టు స్పందించింది. ఇలాంటి విధానాలు, కాలుష్య నియంత్రణపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు అని అభిప్రాయపడింది. ఇక, పంట వ్యర్థాల దగ్ధాన్ని ఆపే చర్యలపై చర్చించేందుకు యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రభుత్వాలతో కేంద్రం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటు, వాహన ఉద్గారాలు, కాలుష్యానికి కారణమయ్యే ఇతర అంశాలపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అనంతరం దీనిపై తదుపరి విచారణను నవంబరు 10వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీలో గాలి నాణ్యత విపరీతంగా క్షీణిస్తోంది. దీంతో కాలుష్య నివారణకు ఆమ్ ఆద్మీ సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ నెల 13 నుంచి 20 వరకు వాహనాలకు సరిబేసి విధానాన్ని అమలు చేయనున్నారు. అటు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల భౌతిక తరగతుల నిర్వహణను రద్దు చేశారు.

## నోయిడాలో నవంబర్ 10 వరకూ పాఠశాలలకు సెలవు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యకోరల్లో చిక్కుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ఉత్తరప్రదేశ్ నోయిడాలోని అన్ని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. నవంబర్ 10వ తేదీ వరకూ ప్రీ స్కూల్స్ నుంచి 9వ తరగతి వరకు పాఠశాల సెలవు ప్రకటిస్తూ జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు తెరిచే వరకు ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించింది. చలికాలం వచ్చిందంటే చాలా ఢిల్లీ గజగజ వణుకుతోంది. గడ్డకట్టించే చలి ఒక్కటే కాదు, ఊపిరాడనీయని కాలుష్యము అందుకు కారణం. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కాలుష్యం డబ్ల్యుహెచ్ఒ అనుమతించిన స్థాయి కంటే 100 రెట్లు అధికంగా ఉన్నట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా రైతులు పంటలు వేసేందుకు ముందు పొలాల్లోని గడ్డీగాదాన్న తగులబెట్టడం వల్ల ఏర్పడే పొగ గాలిలో కలిసి ఢిల్లీ దిశగా వస్తుంది. ఈ కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడంలేదు. చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. మరోవైపు ఢిల్లీ కాలుష్య సమస్యపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. తక్షణమే పంట వ్యర్థాల కాల్చివేతను నిలిపేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని వేళలా రాజకీయాలు తగవని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత ఆగిపోవాలని మేం కోరుకుంటున్నాం. మీరేం చేస్తారో, ఎలా చేస్తారో తెలియదు. స్టబుల్ బర్నింగ్‌ను నిలిపివేయడం మీ బాధ్యత. తప్పనిసరిగా స్టబుల్ బర్నింగ్ ఆగిపోవాలి. అందుకోసం తక్షణమే ఏదో ఒక చర్య చేపట్టాలి అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత



**టెహ్రాన్,నవంబర్7 :** నోబెల్ శాంతి బహుమతి విజేత నార్గిస్ మొహమ్మది సోమవారం జైల్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఇరాన్‌లో మహిళల హక్కుల కోసం పోరాతున్న ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆనుఆస్పత్రికి తీసుకెళ్లేందుకు జైలు అధికారులు నిరాకరించడంతోనే అధికారుల చర్యను నిరసిస్తూ ఆమె ఈ దీక్షను ప్రారంభించారు. నార్గిస్‌మొహమ్మది ఇరాన్ సంప్రదాయాలకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. న్యాయపోరాటం చేస్తున్న ఆమెను అరెస్టు చేసి జైలు శిక్ష విధించారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న నార్గిస్ తనను ఆస్పత్రికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. మహిళలు హిజాబ్ ధరించడం ఇరాన్ సంప్రదాయం దీనిని వ్యతిరేకించే ఆమెకు హిజాబ్ ధరించి ఆస్పత్రికి వెళ్లాలని జైలు అధికారులు షరతు విధించారు. దీనికి ఆమె అంగీకరించక జైలులోనే దీక్ష చేపట్టినట్లు స్థానిక మీడియా కథనంలో పేర్కొంది. నార్గిస్‌కు వైద్యసేవలను నిరాకరిచడంపై నార్వేజియన్ నోబెల్ కమిటీ స్పందించింది. ఆస్పత్రిలో చేరాలంటే మహిళా ఖైదీలు తప్పనిసరిగా హిజాబ్ ధరించాలనే నిబంధన అమానవీయమని ప్రకటనలో పేర్కొంది. ఇది అనైతికమని ఆమెకు తక్షణమే వైద్య సహాయం అందించాలని అధికా రులను కోరింది. ఇదిలా ఉండగా మహిళా హక్కుల కోసం తన గళమెత్తిన నార్గిస్ ఇప్పటి వరకు 13 సార్లు అరెస్టు అయ్యారు. ఐదుసార్లు శిక్షలను ఎదుర్కొన్నారు. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నార్గిస్ జైల్లోనే ఉద్యమం ప్రారంభించారు. ఆమె చేస్తున్న పోరాటానికిగానూ అక్టోబరు 6న నార్గిస్‌ను నోబెల్ శాంతి బహుమతి వరించింది.

# వారంలో 3 రోజులు ఆఫీసుకి రావాల్సిందే: విప్రో

**బెంగళూరు, నవంబరు 7:** కరోనా మహమ్మారి భయాలు పూర్తిగా తొలగిపోయిన నేపథ్యంలో ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశిస్తున్నాయి. ఇప్పటి వరకు ఇంటి నుంచి పనిచేస్తున్న వారు ఇక నుంచి ఆఫీసుకి రావడాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. మధ్యే మార్గంగా కొన్ని రోజులు ఇంటి దగ్గర, మరికొన్ని రోజులు ఆఫీసుకు వచ్చే హైబ్రిడ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం విదితమే. అయితే ఈ విధానంలో ఉద్యోగులు ఆఫీసుకు రావడం వారి ఇష్టానికి వదిలిపెట్టారు. కానీ ఇప్పుడు దానికీ స్వస్తి పలికేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. తాజాగా విప్రో ఈ మేరకు ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ఇప్పటికే ఇన్ఫోసిస్, టిసిఎస్ ఆ దిశగా చర్యలు తీసుకున్నాయి. నవంబరు 15 నుంచి ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని విప్రో తాజా ఆదేశించింది. వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులోనే పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. వీటిని ఉల్లంఘించిన వారిపై కంపెనీ పాలసీ ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఆఫీసుకు నేరుగా వచ్చి సహోద్యోగులతో కలిసి పనిచేస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వివరించింది. బృంద స్ఫూర్తి, సహచరులతో ప్రత్యక్ష చర్చల వంటివి ఉత్పాదకతను పెంచుతాయని అభిప్రాయ పడింది. టిసిఎస్ ఇప్పటికే వారంలో ఐదు రోజులు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. ఇన్ఫోసిస్ కూడా నవంబరు 20 నుంచి వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని వారి ఉద్యోగులకు తెలియ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పలు ఐటి కంపెనీల ఆదాయాలు, లాభాల్లో క్షీణత నమోదైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టీమ్ వర్క్ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం కంపెనీల నుంచి వ్యక్తమవుతోంది.



## మొబైల్ యూజర్లకు త్వరలో కస్టమర్ ఐడి

**ముంబై, నవంబరు 7:** మొబైల్ సబ్‌స్క్రైబర్లకు త్వరలో ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కస్టమర్ ఐడిని కేటాయించనుంది. మొబైల్ యూజర్ల ప్రాథమిక, యాడ్‌ఆన్ ఫోన్ కనెక్షన్‌లకు సంబందించిన ప్రతిదానికీ ఒకే కస్టమర్ ఐడి ఉంటుంది. వినియోగ దారులను సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత ఆర్థిక ప్రయోజనాలను అందించడం కోసం భారత టెలికమ్యూనికేషన్స్ విభాగం దీన్ని తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ అకౌంట్ ద్వారా వ్యక్తి మెడికల్ రికార్డులు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటాయి. ఇది వైద్య, ఇన్సూరెన్స్ నిపుణులకు ఎంతో ఉపయోగపడుతుంది. అదేమాదిరిగా యూజర్లకు ఉన్న సిమ్ కార్డులను ట్రాక్ చేయడానికి, సులభంగా వినియోగదారులను గుర్తించడానికి మొబైల్ కస్టమర్ ఐడి ఉపకరిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి తొమ్మిది సిమ్‌కార్డులకు మించి వినియోగించకుండా కూడా ఈ ఐడి నంబర్ ద్వారా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం లైసెన్స్ పొందిన ప్రాంతాల వద్ద కృత్రిమ మేధస్సు ఆధారంగా ముఖ గుర్తించి సాంకేతికతలను ఉపయోగించి ఆడిట్ చేస్తేనే పరిమితులకు మించిన సిమ్ కనెక్షన్ల సమాచారం తెలిసే వీలుంది. సిమ్‌కార్డు ఉపయోగిస్తున్న వినియోగదారుల గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి సిమ్ తీసుకునే సమయంలో కుటుంబంలో కనెక్షన్‌ను ఎవరు ఉపయోగిస్తారనే విషయాన్ని కూడా చెప్పాలినస ఉంటుంది. డేటా పరిరక్షణ చట్టం ప్రకారం పిల్లల డేటా విషయంలో తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయనున్నారు. ఇందుకు ఈ కస్టమర్ ఐడి సహాయపడుతుందని తెలిసింది. ప్రభుత్వం ఇటీవల టెలికామ్ కంపెనీలకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం సిమ్ కార్డు విక్రయించే వారి వివరాలను నమోదు చేయాలి. బల్క్ సిమ్ కార్డుల అమ్మకాలను నిలిపివేయాలి. డిసెంబర్ 1 నుంచి ఈ నియమాలు అమల్లోకి రానున్నాయి. గత ఆరు నెలల్లో ముఖ గుర్తింపు సహాయంతో కేంద్రం దాదాపు 60 లక్షల ఫోన్ కనెక్షన్‌లను నిలిపి వేసింది.

## ఆస్క్ ఆటోమోటివ్ లిస్టింగ్ షురూ

**ముంబై, నవంబరు 7:** ఆస్క్ ఆటోమోటివ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.268-282ను నిర్ణయించారు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌గా రానున్న ఈ ఐపిఒతో రూ.834 కోట్లు సమీకరించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.250 కోట్లు సమీకరించారు. నవంబర్‌లో ఇది మూడో ఐపిఒ. ఇప్పటికే ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ప్రొటీయన్ ఇగవ్ టెక్ ఐపిఒలు ప్రారంభమయ్యాయి. ఒఎఫ్ఎస్ కింద ఆస్క్ ఆటోమోటివ్ 2.95 కోట్ల షేర్లను తాజా ఐపిఒలో ఉంచింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఒఎఫ్ఎస్ అయిన నేపథ్యంలో సమకూరే నిధులన్నీ వాటాదారులు, ప్రమోటర్లకే చెందనున్నాయి. కంపెనీకి ఎలాంటి నిధులు వెళ్లవు. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో 50శాతం క్వాలిఫైడ్ కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 63 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ఠ ధర వద్ద కనీసం రూ.1,946 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఆస్క్ ఆటోమోటివ్ గురుగావ్ కేంద్రంగా పనిచేస్తోంది. ద్విచక్ర వాహనాల్లో ఉపయోగించే బ్రేక్-షూ సహా అత్యాధునిక బ్రేకింగ్ వ్యవస్థలను ఈ కంపెనీ తయారు చేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి భారత్ మార్కెట్లో ఈ కంపెనీ వాటా 50 శాతం. అలాగే వాహనాలకు అవసరమైన వివిధ భద్రతా వ్యవస్థలు సహా ఇతర కీలక ఇంజినీరింగ్ సొల్యూషన్లను కంపెనీయే రూపొందించి తయారు చేసి సరఫరా చేస్తోంది. టివిఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్, హీరో మోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో సంస్థలు ఆస్క్ ఆటోమోటివ్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మామాఎర్త్ వంటి బ్రాండ్లతో సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విక్రయిస్తున్న హోనాసా కన్స్యూమర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.324తో పోలిస్తే ఎన్ఎస్ఇలో ఈ షేరు 1.85శాతం లాభంతో రూ.330 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. బిఎస్ఇలో మాత్రం రూ.324 వద్ద ఫ్లాట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఐపిఒలో ఈ కంపెనీ షేర్లు 7.61 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,701 కోట్లు సమీకరించింది. వీటిని బ్రాండ్ విజిబిలిటీ సహా ప్రత్యేక ఔట్‌లెట్ల ఏర్పాట్లు, అనుబంధ సంస్థ బీబ్లంట్‌లో ఇన్వెస్ట్ చేయడానికి వినియోగించనున్నట్లు తెలిపింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** మూడు రోజుల వరుస లాభాల నుంచి స్టాక్ మార్కెట్లు మంగళవారం బ్రేక్ తీసుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నప్పటికీ, పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 16.29 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.05 పాయింట్లు నష్టపోయి 19,406.70 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.27 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 2.12 శాతం తగ్గి 83.37 డాలర్లకు చేరింది.




# వాణిజ్యం

## కోవర్కింగ్ సంస్థ 'వివర్క్' దివాలా పిటిషన్!

**వాషింగ్టన్, నవంబరు 7:** ఒకప్పుడు దాదాపు 47 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఒక వెలుగు వెలిగిన కోవర్కింగ్ స్టార్టప్ 'వివర్క్' మంగళవారం అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలుచేసింది. సంస్థ సిఇఒ డేవడ్ టోల్లే మాట్లాడుతూ, మా గత లీజులను పరిష్కరించి, బ్యాలెన్స్ షీట్‌ను వేగంగా మెరుగుపర్చి దూసుడుగా ముందడుగు వేయాల్సిన సమయం ఇది. మా ఉత్పత్తుల్లో పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నాం. ప్రపంచ శ్రేణి ఉద్యోగుల బృందం కంపెనీకి మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. న్యూజెర్సీ కోర్టులో దాఖలు చేసిన దివాలా పిటిషన్ ఆధారంగా ఈ కంపెనీ చెల్లింపులు చేయాల్సిన మొత్తం 10 బిలియన్ డాలర్ల నుంచి 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. తాజా పిటిషన్‌తో రుణదాతల నుంచి వివర్క్‌కు రక్షణ లభించడంతో పాటు లీజు ఇచ్చిన వారితో చర్చలుజరిపేందుకు అవకాశం లభిస్తుంది. 2010లో ప్రారంభమైన ఈ సంస్థ 2023 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 700 చోట్ల కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఆఫీస్ వర్క్‌లో విప్లవాత్మక మార్పులను వివర్క్ సంస్థ తీసుకొచ్చేందుకు ప్రయత్నించింది. పని ప్రదేశాల్లో క్రాఫ్టెడ్ బీర్ ఏర్పాటు వంటి నిర్ణయాలు తీసుకొంది. 2019లో సాఫ్ట్‌బ్యాంకు ఈ కంపెనీ విలువ 47 బిలియన్ డాలర్లుగా లెక్కించి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. అప్పట్లో ఈ సంస్థ ఐపిఒకు వచ్చేందుకు యత్నించే సమయంలో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో కష్టాలు మొదలయ్యాయి. ఊహించిన దానికంటే కంపెనీ అధిక లీజులు తీసుకోవడం, కంపెనీ సహవ్యవస్థాపకుడు, నాటి సిఇఒ ఆడమ్ న్యూమాన్ సొంత ప్రయోజనాల కోసం పనిచేయడం వంటివి విమర్శల పాలయ్యాయి. ఆడమ్ నిర్ణయాలు, పనితీరు కారణంగా కంపెనీ వేగంగా వార్తల్లోకెక్కింది. ఈ క్రమంలోనే పెట్టుబడిదారుల ఒత్తిడితో అతడిని పక్కనపెట్టారు. ఆ తర్వాత కొవిడ్ వ్యాప్తితో వర్క్‌ఫ్రమ్ హోం విదానం మొదలై చాలా ఆఫీసులు మూతపడ్డాయి. 2021లో వివర్క్ విలువ మరింత పతనమై 9 బిలియన్ డాలర్లకు చేరింది. ఆ సమయంలో ఐపిఒకు వచ్చింది. మరోవైపు కంపెనీ కార్యాలయాలు, విస్తరణ ఖర్చు భారంగా మారింది. ఈ యేడాది తొలి అర్థభాగంలో కంపెనీ బిలియన్ డాలర్ల వరకు నష్టం చవి చూసింది.

## వోల్టాస్ గృహోపకరణాల వ్యాపారానికి 'టాటా'!

**ముంబై, నవంబరు 7:** ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్లో వ్యాపారాన్ని పెంచుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున వోల్టాస్ లిమిటెడ్ కింద ఉన్న గృహోపకరణాల వ్యాపారాన్ని విక్రయించాలని టాటా గ్రూప్ పరిశీలిస్తోందని విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో తన వ్యాపారాన్ని విస్తరించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందని టాటా గ్రూప్ యాజమాన్యం భావిస్తోంది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా టాటా గ్రూప్ మేనేజ్‌మెంట్ ఈ వ్యాపారాన్ని విక్రయించే అవకాశం గురించి చర్చించింది. అయితే జాయింట్ వెంచర్ భాగస్వామి ఆర్సెలిక్ ఏఎస్‌ను ఈ డీల్‌లో చేర్చాలా వద్దా అనేది ఇప్పటి వరకు నిర్ణయించలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఈ ఆస్తిని ఎక్కువ కాలం తన వద్దే ఉంచుకోవాలని భావించవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారంపై టాటా గ్రూప్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. వోల్టాస్ సంస్థ 1954లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 3.3 బిలి యన్ డాలర్లుగా ఉంది. ఈయేడాది వోల్టాస్ కంపెనీ షేర్లు దాదాపు 3శాతం మేర పెరిగాయి. కంపెనీ ఎయిర్ కండిషనర్లు, వాటర్ కూలర్లు, కమర్షియల్ చిల్లింగ్ యూనిట్లను తయారు చేస్తోంది. ఇండియాలోనే కాక కంపెనీ మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియా, ఆఫ్రికాలో కూడా తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. కంపెనీ భారతదేశంలో ఆర్సెలిక్‌తో జాయింట్ వెంచర్‌ను కలిగి ఉంది. వోల్టాస్ బెకో బ్రాండ్ పేరుతో దేశంలో అనేక గృహోపకరణాలను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో వోల్టాస్ బెకో ఆదాయం దాదాపు రూ.96.7 బిలియన్లుగా ఉంది.



# పురాతన కట్టడాలు పరిరక్షించుకోవాలి

## రాయలసీమ పోరాటసమితి రాష్ట్రకన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారం మారినప్పుడు ధార్మిక సంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో డిప్యూటేషన్‌పై వచ్చే అధికారులు ఏకపక్షనిర్ణయాలు తీసుకునిపురాతన కట్టడాలను తొలగించే సంస్కృతికి స్వస్తిపలకాలని రాయలసీమ పోరాటసమితి రాష్ట్రకన్వీనర్, శ్రీవారిభక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. తిరుమలలో వందల సంవత్సరాల చరిత్రకలిగిన పురాతన మండపాల సంపదను టిటిడి అధికారులు ఓ ఇంటితో పోల్చడం, శ్రీవారి భక్తులందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. గతంలో ఏడుకొండల వెంకన్న ఆలయంలో ఆనందనిలయం



అనంతస్వర్ణమయం పేరుతో బంగారు తాపడం చేయాలంటే ఆ గోడకు ఉన్న పురాతన శాసనాలు కనుమరుగైపోతాయని న్యాయస్థానం ఆదేశాలతో ఆ నిర్ణయం విరమించుకున్నారన్నారు. టిటిడి అధికారులు పురాతనమండపాలకు మరమ్మతులు, జీర్ణోద్ధారణ చేయాలన్నా దేశంలో పురాతన సంపదను కంటికి రెప్పలా రక్షిస్తున్న ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సంప్రదింపులు జరిపి వారి సూచనలను పరిగణలోనికి తీసుకుని తగిన జాగ్రత్తలతో పనులు చేపట్టాలని నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఏకంగా ఇప్పుడు తిరుమలలో ప్రాచీన మండపం పార్వేటమండపాన్ని తొలగించి నూతనంగా నిర్మించడం ఎంతవరకు మంచిదని ప్రశ్నించారు.



# పుట్టపర్తిలో సిఎం జగన్‌కు

## జర్నలిస్టుల సన్మానం

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ఇటీవల వైసీపీ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకోవడంతో పుట్టపర్తి పర్యటనలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు జ్ఞాపికను అందజేసి శాలువాతో జర్నలిస్టులు సత్కరించారు. పుట్టర్తిలో సభ మ ఉగిసిన అక్కడి న ఉంచి ఎయిర్‌పోర్టుకు వె ళ్లేందుకు బస్సు వద్దకు సీఎం బయల్దేరుతున్న సమయంలో సీఎంను జర్నలిస్టులు శివారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి), కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి (అనంతభూమి), నివాసులు (ఎన్టీవి), నరేష్ (టివి9), సాయినాథ్‌రెడ్డి (వైఎస్ఆర్ టివి) కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర పాఠశాల విద్యా ప్రభుత్వ సలహాదారుడు సాంబశివారెడ్డి కూడా పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో సిఎం సభ విజయవంతం

## భారీ జన సమీకరణ - వైఎస్సార్సీ శ్రేణులకు ఉత్సాహాన్ని ఇచ్చిన సభ

## - దారిపొడవునా ప్లకార్డులు- టిడిపి, జనసేన, సిపిఐ నేతల హౌస్ అరెస్టులు

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, పియం.కిసాన్ పథకం ద్వారా నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పుట్టపర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని వై జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సీఎం సభ గ్రాండ్ సక్సెస్ సభకు భారీ ఎత్తున జనం తరలిరావడం ఒకే అయితే సభలో సీఎం ప్రసంగానికి జనం నుంచి మంచి స్పందన రావడం చెప్పుకోదగ్గ అంశం. చంద్రబాబు నేతృత్వంలో టిడిపి ప్రభుత్వానికి వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వ పాలన గురించి, తేడాల గురించి చెప్పినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఎం ప్రసంగంలో పలు సార్లు ఈ లలు, కేకలు వేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం లాంటివి చేశారు. సభకు జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో సభ జనంతో కిక్కిరిసిపోయింది. విమానాశ్రయం నుంచి ప్రత్యేక బస్సులో సభ వద్దకు వచ్చే సమయంలోను, సభ నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లే సమయంలోను దారి పొడవునా ఇరువైపులా జనం నిలుచుకొని జై జగన్ జైజై జగన్ అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ చిరునవ్వుతో చేతులు ఊపుతూ జగన్ చూపినప్పుడు ప్రజల ఆనందం వ్యక్తం చేయడం గమనించదగ్గ విషయం. సీఎం ప్రసంగంలో బిజెపి గురించి ఒక మాట అనలేదు. మంగళవారం రోజు అనంతపురం జిల్లా పర్యటనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అయినా సభలో సీఎం ఎ క్కడ కేంద్ర ప్రభుత్వంపైన, బిజెపిపైన విమర్శలు చేయలేదు. అదే సమయంలో సీఎం సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు టిడిపి, జనసేన, సిపిఐ నాయకులను శ్రీ సత్యసాయి జిల్లాలో ఎక్కడికెక్కడ హౌస్ అరెస్టులు చేయడం, నిరసన చేసేందుకు వస్తుంటే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం లాంటి చర్యలు తీసుకున్నారు. టిడిపి నేతలు పల్లె రఘునాథరెడ్డి, గుండుమల తిప్పేస్వామి, కాలవ శ్రీనివాసులు, హనుమంతరాయ చౌదరి తదితర నేతలు, సిపిఐ నేతలు జగదీష్, జాఫర్, మల్లికార్జున లాంటి నాయకులను పోలీస్‌లు ముందస్తుగా అరెస్టు చేయడంపై టిడిపి సిపిఐ నాయకులు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఇదిలా ఉండగా పుట్టపర్తి నియోజకవర్గంతోపాటు కదిరి, పెనుకొండ, దర్మవరం, హిందూపురం, మడకశిర ప్రాంతం నుంచి కూడా వైసీపీ శ్రేణులు, పెద్ద ఎత్తున తరలించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, తదితర ఎమ్మెల్యేలు సభ విజయవంతానికి ప్రత్యేక క ృషి చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు సార్లు పుట్టపర్తి ప్రాంతంలో పర్యటించి సీఎం సభ విజయవంతానికి సన్నాహాలు చేశారు. సభ సక్సెస్ పట్ల వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. వైసీపీ నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. సభకు తరలివచ్చిన ప్రజాప్రతినిధులు పుట్టపర్తి శాసనసభలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ సిహెచ్ చేతన్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి, కదిరి డా.ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్, అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పుడా చైర్మన్ లక్ష్మి నరసమ్మ, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్.జె.రత్నాకర్, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కోసం బస్సు ఆపిన సిఎం జగన్

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** పుట్టపర్తిలో మంగళవారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. సభ ముగిసిన తర్వాత సభా వేదిక కింది భాగంలో కొద్దిసేపు ఇతరులతో సీఎం ముచ్చటించాడు అప్పటికే సభ వేదిక వద్ద నుంచి పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకు వెళ్లే బస్సులోకి కొందరు ప్రజాప్రతినిధులు ఎక్కి కూర్చున్నారు. సీఎం బస్సు బస్సు లేక కూర్చుని కొద్ది దూరం ముందుకెళ్లే సమయంలో బయట ప్రజలకు అభివాదం చేయసాగారు. ఆ సమయంలో దూరంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సీఎం కనిపించారు. వెంటనే సీఎం బస్సును ఆపమని డ్రైవర్‌కి చెప్తూ మరోవైపు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్‌ని పిలువండి అంటూ బస్సులో నుంచి సీఎం చేతులూపుతూ సైగ చేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు బస్సులోకి ఎక్కే వరకు ఆగి బస్సులో తన పక్క నిలబడి తర్వాతే బస్సు ముందు కదలడం చర్చనీయాంశమైంది.

# మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం

## - డీప్ ఫేక్ దుష్పరిణామాలపై దృష్టిసారించాలి

## - కేంద్ర మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు ఎంపి రామ్మోహన్‌నాయుడు లేఖ

**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికతతో వస్తున్న నూతన ఆవిష్కరణలు ఆహ్వానించాల్సి ఉందని అయితే అది సవ్యమైన రీతిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎంపీ రామ్మోహన్‌నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.. నూతన సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ , డీప్ ఫేక్ టెక్నాలజీపై ఆయన తాజాగా స్పందిస్తూ కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు మంగళవారం లేఖ రాశారు.. విశేషం ఏంటంటే ఈలేఖలో సినీ హీరోయిన్ రష్మిక మందన్న ఉదంతాన్ని ప్రస్తావించారు. డీప్‌ఫేక్ టెక్నాలజీతో మానవ ప్రమేయం లేకుండానే అసాంఘిక కార్యకలాపాలకు తెరదీయవచ్చని పేర్కొన్నారు. సినీనటి ఘటనే దేశంలో సామాన్య యువతికి ఎదురైతే, ఆమె భవిష్యత్, కుటుంబ పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. విపరీత సౌలభ్యం అనేది అటు మన ఇంటి ఆడబిడ్డల ఆత్మగౌరవంతోపాటు దేశభద్రతకు కూడ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతిక అనేది ఉత్పాదనలో అదనపు బలంగా ఉండాలి



మినహా, మానవ సంబంధాలకు ప్రమాదం కల్గించే విధంగా ఉండకూడదన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకుని , దేశంలో డీప్ ఫేక్ సాంకేతికత ఇష్టానుసారంగా వినియోగం, నియంత్రణపై నిపుణులైన వారితో పున:పరిశీలన చేయాలని రామ్మోహన్‌నాయుడు కోరారు.

## 'తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైఎస్సార్సీ' టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** మెరుగైన సమాజం కోసం కాదు.. మెరుగైన సంపదకోసమే ఓ టివి ఛానల్ జగన్‌రెడ్డికి బానిసత్వం చేస్తోందని, ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రైవేటు ఛానల్ అంటూ ఆ సంస్థముసుగులో రజనీకాంత్, లోకేష్‌లను వారి కుటుంబాన్ని, బంధనాలు చేస్తుంటే రాజేష్, ఆ తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో ఖండించాలని అతనిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. జగన్‌రెడ్డి లాంటి విషసర్పాలతో పోరాడుతున్న మహానేత విషసర్పాలతో పోరాడుతున్న టిడిపి విమర్శించింది.

# విద్యుత్తు షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం పాములంకలో విషాదం చోటు చేసుకుంది.విద్యుత్తు షాక్‌తో ఇద్దరు రైతులు దుర్మరణం పాలయ్యారు.పాములంకలో విజయంబ,చిరంజీవి అనే రైతులు పసుపు తోటకు పనికి వెళ్ళారు.వారు తోటలో పనిచేసుకుంటూ పసుపు తోటకు రక్షణకు వెసిన ఇనుప కంచెకు తగిలారు.దాంతో విద్యుత్తు ఘాతానికి గురయ్యారు.ఈ కంచెకు విద్యుత్తు తీగ జారిపడిన సందర్భంలో గమనించకుండా రైతులు వాటిపై పడటంతో ఈ ప్రమాదం జరిగిందంటున్నారు. రైతుల మృతితో వారి కుటుంబాల్లో విషాదం నెలకుంది.

మృతి చెందిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవాలని సహా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎపిపై బిజెపి శీతకన్ను అన్నది అవాస్తవం

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం సీతకన్ను వేస్తోందని విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మంగళవారం తొలుత సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించారు. అనంతరం నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసమే నిధులు విడుదల చేస్తున్నా, రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించడం లేదని విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. అయితే ఆ ఆరోపణలు వాస్తవం కాదని వెల్లడించేందుకై జిల్లాలో కేంద్రం నిధులతో చేపడుతున్న పనులను పరిశీలించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే కేంద్రం నిధులతో అనంతపురం నగరంలో జరుగుతున్న సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించడం జరిగిందన్నారు. 491 ఎకరాల్లో సెంట్రల్ యూనివర్సిటీ, రూ.711 కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో తొలిదశలో రూ.299 కోట్లతో రెండు తరగతి గదుల భవనాలు, రెండు బాలుర హాస్టల్ భవనాలు, ఒక బాలికల హాస్టల్ భవనాలు అన్ని విధాలా మౌలిక వసతులతో నిర్మి ంచడం జరుగుతోందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం భూమిని మాత్రమే ఇస్తోందని నిర్మాణం, సిబ్బంది జీతభత్యాలు వంటివన్నీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. రాష్ట్రంపై బిజెపి సీతకన్ను వేస్తోందని విపక్షాలు చేస్తున్న ్న ప్రచారం అవాస్తవమన్నారు. జిల్లా అంతటా కరువు విళయతాండవం చేస్తున్నా కొన్ని మ ండలాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో జిల్లాలో హంద్రీనీవా ద్వారా 3.45 లక్షల ఎకరాకు సాగు నీరు ఇవ్వడంతోపాటు తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నేడు ఆ నీరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, పుంగనూరుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని, వీటిపై జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి సమాధానం చ ప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతు భరోసా రూ.12500 అందిస్తామని చెప్పిన వైఎస్ జగన్ నేడు కేంద్రం అందించే రూ.6వేలతో కలిపి అందిస్తూ రైతులను మోసం చే స్తున్నారనా ్నరు. జిల్లాకొక శీతల గిడ్డంగి కట్టిస్తానన్న హామీ ఏమైందని, రూ.4వేల కోట్లతో ఏర్పాటు చేస్తానన్న, ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు, అవినీతిపై ప్రజల దృష్టి మ ళ్లించేందుకే తనపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, అలాంటి వాటికి తాను సమాధానంచెప్పాల్సిన అవసరం ఏముందని ఆమె ప్రశ్నించారు. బిజెపిని జిల్లాలో పటిష్ట పర్చడంతోపాటు ప్రజా సమస్యలపై పోరాడాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నేతలు కిరణ్‌గౌడ్, లలిత్ తోపాటు కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా

## జగనన్న సంక్షేమ పథకాలు: ఎంపి వంగా గీత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , నవంబర్ 7, ప్రభాతవార్త :** రైతు అభ్యుదయం వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేసో ్తందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం క్రింద 2023-24 సంవత్సరానికి రెండవ విడత సహాయం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లంక ప్రసాద్, జిల్లా అధికారులు, రైతు లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ విధాన గౌతమి హాలులో తిలకించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించి, రైతుల ఖాతాల్లోకి నేరుగా సహాయాల జమకు బటన్ నొక్కిన అనంతరం జిల్లాలోని 1,80,434 మంది రైతులకు 2023-24 సంవత్సరపు రెండవ విడత సహాయంగా ఒక్కొక్కరికి రూ.4వేల రూపాయలు చొప్పున 74కోట్ల 71 లక్షల సహాయం మొత్తం పంపిణీ చెక్కును ఎంపి, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లా్లడుతూ ఏ రైతూ సాగు చేపట్టేందుకు అప్పు చేయవల్సిన పరిస్థితి రానీయకూడదనే ఆశయంలో రాష్ట్రంలోని ప్రతీ రైతు కుటుంబానికి ఏటా రూ.13,500 సాగు ఖరు ్చల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబర్ 15న వైఎస్ఆర్ రైతు భరోసా -పిఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఈ రైతు భరోసా



సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. తొలివిడతగా మే నెలలో రూ.7500 రూపాయలు, రెండవ విడతగా అక్టో్బర్ నెలలో 4000 రూపాయలు, మూడవ విడతగా జనవరి నెలలో 2000 రూపాయలు, చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ పథకం ద్వారా ఏటా 3 విడతల్లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి రెండవ విడత వైఎస్ఆర్ రైతు భరోసా సహాయం క్రింద జిల్లాలో 1,80,434 మంది రైతులకు 74 కోట్ల 71 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం అంశాలతో పాటు రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిసో ్తందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంటలు నష్టపోయినపుడు ప్రభుత్వం అదే సీజన్‌లో పరిహారం అందించి ఆదుకోవడం హర్షనీయమన్నారు. విత్తనాల నుండి విక్రయాల వరకూ రైతన్నలకు చేదోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసు ్తన్న పలు కార ్యక్రమాలు దేశంలో ఆదర్శంగా నిలుసు ్తన్నాయని ఎంపి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఈ విడత సహాయంతో కలిపి కాకినాడ జిల్లాలో 2019-20 నుండి 2023-24 వరకూ గడిచిన 5 సంవత్సరాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద మొత్తం రూ. 1,085 కోట్ల 50లక్షల మొత్తాన్ని రైతేలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిసు ్తన్న ప్రోత్సా హాలు, సహాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్పాదనలు సాధించాలని జిల్లా రైతులను కోరారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చపడుతున్నామని, పటిష్ట నీటి సరఫరా కార్యాచరణతో రబీలో పూర్తి ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రతిపాదిసు ్తన్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు లంక ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లుగా క్రమం తప్పకుండా వైఎస్ఆర్ రైతు భరోసా సహాయాన్ని రైతులకు అందిసు ్తన్నారని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు బాంధవుడిగా నిలుసు ్తన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి ఎన్.విజయకుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ సలహా మండళ్ల సభ్యులు, లబ్ధిదారు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల సమస్యలపై ప్రభుత్వం సానుకూల స్పందన

## - ఎమ్మెల్సీ కల్పలత, అపుస్మా సెక్రటరీ తులసి విష్ణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , నవంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి కోరిక మేరకు ఎమ్మెల్సీ కల్పలత, అపుస్మా నాయకులు విజయవాడలోని సర్వశిక్షా కార్యాలయం విద్యాశాఖ కమీషనర్ సురేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించామని దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రధానగా గతంలో 3 సంవత్సరాలకు ఇచ్చిన రికగ్నిషన్‌ని 8 సంవత్సరాలకు పొడించాలని కోరామన్నారు. కమీషనర్ స్పందిస్తూ గవర్నమెంట్‌కి పంపించామని రాగానే వెంటనే ఆర్డ ర్‌ని ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. పెండింగ్‌లో ఉన్న పాత ఫైల్స్ (రెన్యువల్స్) ఆఫ్ లైన్‌లో చేసే విధంగా కోరామన్నారు. 2024-25 కొత్త ఫైల్స్ ఆన్‌లైన్‌లో సబ్మిషన్‌కు సంబంధించిన ఫీజు తేదీలను, సబ్మిషన్లను పొడిగించమని కోరామని తెలిపారు. 2024-25 కొత్త ఫైల్స్ ఆన్‌లైన్‌లో సబ్మిషన్‌కు సంబంధించిన ఫీజు తేదీలను సబి ్మషన్లను



31-12-23 వరకు పొడిస్తామని చెప్పారని తెలిపారు. పదవతరగతి పరీక్ష ఫీజు గడువు తేదీలను నవంబర్ 20 వరకు పొడిగించాలని కోరామన్నారు. అన్ని అంశాలకు కమీషనర్ సానుకూలంగా స్పందించి అమలు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. వారి వెంట అపుస్మా జనరల్ సెక్రటరీ తులసి విష్ణు ప్రసాద్, అపుస్మా జాయింట్ ట్రెజరర్ కాటూరి వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్ వంశీ పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా జగన్ పాలన : మంత్రిధర్మాన

**ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా) నవంబర్ 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి రాజ్యాంగ బద్ధంగా పరిపాలన అందిస్తున్నారని మంత్రి దర్మాన ప్రసాదరావు అన్నారు. కాబట్టే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించలేని స్థితిలో ఉన్నాయని ఆక్షేపించారు. మంగళవారం ఆముదాలవలసలో వైఎస్సార్‌సిపి సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి దర్మాన మాట్లాడుతూ విశాఖ రాజధాని పట్ల స్థానికులకు ఆసక్తి లేదని టీడీపీ నేతలు అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. స్థానిక ప్రయోజనాలు టీడీపీకి అవసరం లేదని అందుకే వాళ్లు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని దుయ్యబట్టారు. వలస వచ్చిన టీడీపీ నేతలు మాత్రమే విశాఖ రాజధానిని వ్యతిరేకిస్తున్నారని వ్యాఖ్యానించారు. విశాఖలో రాజధాని వస్తే ప్రజల ఆదాయం పెరగడంతో పాటు వేలాది మందికి ఉపాధి కూడా లబిస్తుందన్నారు.

తెలంగాణలో తప్పుడు పని చేసి అర్థాంతరంగా రాజధాని పేరుతో అమరావతి వచ్చి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అమరావతి ధనవంతుల రాజధాని మాత్రమేనని ప్రజలది కాదని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని చేస్తే భవిష్యత్‌లో ప్రాంతీయ విబేధాలు తలెత్తి తెలంగాణ తరహాలో తిరగబడే ఉద్యమాలు వస్తాయని హెచ్చరించారు. విశాఖను పరిపాలనా రాజధాని చేయాలని జగన్ నిర్ణయం సరైనదేనన్నారు.

మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు చంద్రబాబు ఏనాడైనా మేలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు అవుతోంది అనడానికి ఒక మత్స్యకారుడు పార్లమెంటులో అడుగుపెట్టడమే నిదర్శనమన్నారు. చంద్రబాబుకు బానిసత్వం చేసేవారే టీడీపీలో మిగిలారని అపహస్యం చేశారు.

# ఈటల అమరవీరుల బాణం



గజ్వేల్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

- ఫాంహౌస్ కోసమే కాళేశ్వరం కట్టారు
- దళితులను మోసం చేసిన వ్యక్తి కెసిఆర్
- రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తన ఫాంహౌజ్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం గజ్వేల్‌లో ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలుచేసిన సందర్భంగా కిషన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్ళు ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌కే వస్తున్నాయన్నారు. దళితున్ని సిఎం చేస్తానని దళితులకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కెసిఆర్ కాదా అని విమర్శించారు. పక్కనే భద్రాచలం రాములోరి కల్యాణానికి కెసిఆర్ వెళ్లరు కానీ మజ్లిస్ నేతలు దావత్‌లకు పిలిస్తే మాత్రం వెళ్తారని ఎద్దేవ చేశారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల జనాలు అమరవీరులు వదిలిన బాణం ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను కలువడు, ఈటల రాజేందర్ గజ్వేల్‌కు రాగానే కెసిఆర్ కామారెడ్డికి పారిపోయాడన్నారు.

ఎన్నో త్యాగాలు, ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఈరోజు ఓ కుటుంబం పాలైందని, కెసిఆర్ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్ళీ ఏలాలనుకుంటుందని, భూములు, బిల్డింగ్‌లు కొనాలనుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవినీతిమయం అయ్యిందని, కల్వకుంట్ల కుటుంబం పాలైందని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కట్టకట్టుకొని బిఆర్ఎస్‌లోకి పోయారని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీయే అని, బిఆర్ఎస్‌తో బిజెపికి ఇప్పటి వరకు పొత్తు పెట్టుకోలేదు, భవిష్యత్తులో పెట్టుకోబోదన్నారు.

కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడమే కాదు ఢిల్లీలో బిఆర్ఎస్ వాళ్ళకు మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్, బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జశ్వంత్‌రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, శశిధర్‌రెడ్డి, నందన్‌గౌడ్, బండారు మహేష్, మనోహర్ యాదవ్, నాగుముదిరాజ్, గుంటుకు శ్రీను, గాడిపల్లి అనూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం

- సాగునీరు లేక ఎండిపోతున్న పత్తి, మిరప, వరి పంటలు
- రైతుల ఉసురు ఈప్రభుత్వానికి తగులుతుంది : మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను ఆదుకోవటంలో ఘోరంగా విఫలమైందని, సాగునీరు అందకపోవటంవలన పత్తి, మిరప, వరి పంటలు ఎండిపోయి పెట్టుబడులు నష్టపోయిన రైతులు కన్నీరు పెడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా, కరువు మండలంగా కూడా ప్రకటించకుండా రైతులపట్ల దారుణంగా వ్యవహరిస్తోందని తెలుగుదేశం పార్టీ నేతలు ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జె అన్నవరం, రెడ్డినాయకతండ గ్రామాల్లో మంగళవారం పర్యటించిన మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఎ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సాగునీరు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి సాగుచేస్తున్న రైతుల ఆవేదనను ఆలకించారు. అనంతరం రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ విత్తనం దగ్గరి నుండి ఎరువులు, పురుగుమందులు, నాట్లు, కలుపుతీత పనులకు వరికి రూ.40 వేలు, పత్తికి రూ.50 వేలు, మిరి ్చకి లక్ష రూపాయల వంతున పెట్టుబడులు పెట్టిన రైతులు సాగునీరు అందక కన్నీటి పర్యంతం అవుతుంటే ప్రకృతి వైపరిత్యాలకు నిధిని ఏర్పాటుచేస్తామని, పంటల బీమా పథకాన్ని కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లుచెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి రైతులను నట్టేట ముంచుతున్న వైనం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. రెడ్డినాయకతండలో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన స్కీమ్‌ను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వలన దాదాపు 200ల ఎకరాల్లో వరి, 150 ఎకరాల్లో పత్తిఎండిపోతుంటే రైతుల గోడును ఆలకించే నాధులు లేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోటార్లుపెట్టి సాగునీరు పంట పొలాలకు ఇవ్వాలన్నా సరిపడే కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం కొట్టుమిట్లాడుతుందని దుయ్యబట్టారు. మొన్న క్యాబినెట్‌లో కనీసం రైతుల గురించి ఆలోచించని జగన్ ప్రభుత్వం రైతులను మాయమాటలతో మోసగిస్తోందని ఆరోపించారు. తన తాబేదార్లకు లంచం చేకూర్చటంలో ఉన్న ఉత్సాహంలో పది శాతమైనా రైతులపట్ల జగన్ చూపిఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదన్నారు. చంద్రబాబు హయాంలో ముక్త్యాల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపనచేసి రైతులకు సాగునీరు అందించాలని కృషిచేస్తే, ఈప్రభుత్వం స్కీమ్‌ను కావాలని స్థలం మార్పుచేసి వేదాద్రిలో తిరిగి శంకుస్థాపన చేసి పట్టించుకోకపోవటంతో కంచెల-వేదాద్రి స్కీమ్ నిలిచిపోయిందని విమర్శించారు. జగ్గయ్యపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను పూర్తిగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

జగ్గయ్యపేట పట్టణంలో కంప్యూటర్ రంగంలో ప్రతి ఒక్క మనిషికి కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరాన్ని గుర్తించి యువతీ, యువకులు మూడు నెలల ఉచిత శిక్షణను ట్యాలీ కోర్సుతో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ మంగళవారం తెలిపారు. ఈకోర్సులో శిక్షణ పొందటం ద్వారా ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాలు పెరుగుతాయని ఆసక్తికలిగిన వారు స్థానిక తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. బికాం డిగ్రీని 2021, 2022, 2023 సంవత్సరాల్లో చదివిన యువత సెల్ : 9912288628 నెంబర్‌ను సంప్రదించాలి.

## ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రజల పక్షాల పోరాడుతూనే ఉంటానని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ కారణం తెలంగాణ ప్రజలను కెసిఆర్ వాగ్దానాలు ఇచ్చి మోసం చేస్తున్నాడన్నారు. కెసిఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా ఎన్నో నిరాహార దీక్షలు, ధర్నాలు చేశామన్నారు. 3800 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశామన్నారు. ఇవన్ని కెసిఆర్ నియంత పాలనను అంతం చేయడానికే అన్నారు. ఇప్పుడు కెసిఆర్‌ను గద్దె దించే అవకాశం వచ్చిందన్నారు. అది మనకు కాకుండా మరో పార్టీకి అవకాశం వచ్చిందన్నారు. అలాంటప్పుడు మనం ఆ పార్టీని బలోపేతం చేద్దామా అంటూ ప్రశ్నించారు. లేకపోతే మన పోటీకి దిగి ఓట్లు చీల్చి మళ్లీ కేసిఆర్‌ను గద్దెనెక్కి ద్దామా అన్నారు. మనకు స్వార్థ రాజకీయాలే ముఖ్యమా? అంటూ ప్రశ్నించారు.

**వైఎస్సార్‌టిపికి నేతల మూకుమ్మడి రాజీనామాలు**

వైఎస్సార్‌టిపికి ఆ పార్టీ నేతలు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన షర్మిల వెంటనే తెలంగాణను విడిచిపెట్టి వెళ్ళిపోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు గట్టు రాంచందర్‌రావు, బోయిన్‌పల్లి సత్యవతి, నింబూరి గౌతమ్‌ప్రపసాద్‌తోపాటు వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు, రాష్ట్ర నాయకులు పాల్గొని రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌షర్మిల ఒంటెద్దు పోకడలతో పార్టీ శ్రేణుల మనోభావాలు పరిగణనలోకి తీసుకోకుండా తన నిర్ణయం ప్రకటిం చారన్నారు. అందరీని ఎమ్మెల్యేలుగా నిలబెడతానని తమతో ఖర్చుపెట్టించి చివరకు తమను రోడ్డుపై నిలబెట్టిందని మండిపడ్డారు. షర్మిల తీరును నిరసిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధులతోపాటు 100మంది 90మంది జిల్లాల కోఆర్డినేటర్లు రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణలో పెరిగిన కౌలు ధరలు

**ఎకరానికి రూ.4 వేలు పెంపు**

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో కౌలు ధరలు పెరిగాయి. నీటి లభ్యత, భూసారం, సీజన్‌ను బట్టి ఏటా కౌలు ధరలు మారుతున్నాయి. పత్తి ఏడాదికి ఒకే పంటకు ఒకటే కౌలు ధర ఉంటోంది. వరి, ఇతర పంటలు వానాకాలం, యాసంగి సీజన్లకు వేర్వేరుగా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఐదేళ్లుగా ఏటా ఎకరానికి 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ కౌలు పెరుగుతుండడంతో కౌలు రైతులకు ఆర్థిక భారం పెరుగుతోంది. రాష్ట్రం లోని సిరిసిల్లా తదితర జిల్లాల్లో నీటి వసతి ఎక్కువగా ఉన్న భూములకు ఎకరానికి 14 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ కౌలు రేట్లు పెరిగాయి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో 8 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలు వరకూ కౌలు ధరలు పెరిగాయి. మరోపక్క కౌలు రైతులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించకపోవడంతో వారు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ పథాన్ని కూడా పొందలేకపోతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా రైతు బంధు, రైతు బీమా వంటివన్నీ భూయజమానులకే దక్కుతున్నాయి. భూములు కౌలు రైతుల పేర్లు మీద ఉండకపోవడం, కౌలు ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడంతో బ్యాంకులు కూడా పంట రుణాలు ఇవ్వడం లేదు. దీంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటుగా అప్పులు తీసుకుంటుండటంతో ఆర్థికంగా నష్టాల పాలవుతున్నారు. దీనికి తగినట్లుగా తాజాగా భూముల కౌలు రేట్లు పెరగడంతో వారి పరిస్థితి దయనీయంగా తయారైంది.

## పౌర సరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ అధికారులతో

# రైస్ మిల్లర్లు కుమ్మక్కు

**రూ. వేల కోట్ల బియ్యం విదేశాలకు తరలింపు**

**ఎఫ్‌సిఐ సభ్యులు ఆరోపణ**



**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ అధికారులతో కుమ్ముక్కైయిన మిల్లర్లు వేల కోట్ల రూపాయలు విలువగల బియ్యాన్ని తమిళనాడు కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు తరలిస్తున్నారని ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటి (తెలంగాణ) సభ్యులు సత్య మూర్తి, బూర సురేందర్‌గౌడ్, మహ్మద్ రిజ్వాన్, గౌతమ్ ఆరోపించారు. సంవత్సరాల తరబడి వేల కోట్ల రూపాయలు కుంభకోణం జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పుల పాలై ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సివల్ సప్లైయి, ఎఫ్‌సిఐ అధికారులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కైయి ప్రభుత్వ గుడౌన్లలో స్థలం లేదనే వంకతో 80 వేల మెట్రిక్ టన్నుల బియాన్ని తమిళనాడులోని నాగపట్నం కేంద్రంగా చేసుకుని విదేశాలకు తరలిస్తూ వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందిరికి వాటాలు వెళుతున్నాయని, ఎన్నికలను పురస్కరించుకుని నిధులు కూడా సమకూర్చుతున్నారని వారు దుయ్యబట్టారు. ఇదే సాకుతో మిల్లర్లు బ్లాక్ మార్కెట్‌లో బియ్యాన్ని విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని వారన్నారు. ఈ భారీ కుంభకోణంపై ఈ మేరకు రాష్ట్ర హైకోర్టులో ఫిటిషన్ వేయడం జరిగిందని, తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. ఒక దశలో వారు సిఎం కెసిఆర్‌ను పక్కదారి పట్టించామని ప్రకటించారని బహిరంగంగానే ప్రకటించారని వారు ఈ సందర్బంగా గుర్తు చేశారు.

## సిద్దిపేట జిల్లాలో జోరుగా నామినేషన్లు దాఖలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు దాఖాలు చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో ధర్మాజిపేట ప్రతాప్‌రెడ్డి, పిల్లి సాయికుమార్, రామకృష్ణ, జక్కుల సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూజల హరికృష్ణ నామినేషన్ దాఖాలు చేశారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి సలకం మల్లయ్య బహుజన సమాజ్ పార్టీ, అది వేణుగోపాల్ యుగ తులసి పార్టీ, రఘునందన్ రావు బిజెపి, దూపాల నరేష్ ప్రజాయక్త పార్టీల నుంచి నామినేషన్లు దాఖాలు చేశారు. గజ్వేల్ నుంచి ఈటల రాజేందర్ బిజెపి, ఈటల జమున బిజెపి నుంచి నామినేషన్లు దాఖాలు చేశారు.

# అసమర్థ పాలకుల వల్లే పూర్తికాని ప్రాజెక్టులు

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలకుల వల్లనే హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి కాలేదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.మంగళవారం రోజున పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ కుర్చీవేసుకుని మరీ కట్టిస్తానని గొప్పలు చెప్పుకున్నారే తప్ప పని చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

ప్రాజెక్టు పూర్తి చేయడం పక్కన పెడితే ప్రాజెక్టు కోసం సేకరించిన భూ నిర్వాసితులకు న్యాయం చేయకపోగా వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారన్నారు.రానున్న ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించుతామన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఎన్నికలల్లో కలిసి పని చేస్తున్నాయని స్పష్టం చేశారు. సిపిఐకి ఒక్క శాసనసభ సీటుతోపాటు రెండు ఎమ్మెల్సీలు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఒప్పుకుందన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శంకర్, వివిధ జిల్లాల అధ్యక్షులు మంద పవన్ ,మర్రి వెంకటస్వామి, బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, శ్రీనివాస్,నాయకులు వెంకటరెడ్డి, అశోక్, జాగీర్ సత్యనారాయణ,వేల్పుల శ్రీనివాస్, కొమురయ్య, జేరిపోతుల జనార్ధన్, సుదర్శన చారి, గూడ పద్మ, రజిని, రమాదేవితో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



కూనంనేని సాంబశివరావుకు బి-ఫామ్ అందజేస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ

## కూనంనేనికి బి-ఫామ్ అందించిన నారాయణ

నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో నామినేషన్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి సీపీఐ తరపున పోటీ చేస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష సంయుక్తంగా బీ ఫామ్‌ను మంగళవారం అందజేశారు. బీ ఫామ్‌ను అందుకున్న కూనంనేని నేడు(బుధవారం) నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా అసెంబ్లీలో పేదలు, కార్మికులు కర్షకులు సామాన్యుల గొంతును వినిపించేందుకు సీపీఐని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విశాలాంధ్ర దినపత్రిక విలేఖరిగా కొత్తగూడెంలో తన ప్రస్తానాన్ని ప్రారంభించిన కూనంనేని సాంబశివరావు ఆ తరువాత కమ్యూనిస్టు పార్టీలో హోల్‌టైమర్‌గా పనిచేస్తున్నారని వారు గుర్తు చేశారు. 1987లో కొత్తగూడెం మండల ప్రజాపరిషత్ అధ్యక్షునిగా విజయం సాధించారని.. 2009లో కూనంనేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో సీపీఐ తరపున కొత్తగూడెం నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని చెప్పారు. ఆ తరువాత సీపీఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేశారు.

2022 సెప్టెంబర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివ రావు ఎన్నికయ్యారని నారాయణ అన్నారు. ఆయన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నారని వారు తెలిపారు.

## రూ. కోట్ల విలువైన ప్లాట్ల కబ్జాదారు కాంగ్రెస్‌పార్టీ మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు

బాధిత కృష్ణానగర్ ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 7, ప్రభాతవార్త:** కోట్లాది రూపాయలు విలువగల ప్లాట్లను అక్రమించుకుని తమపై దాడులకు, వేధింపులకు పాల్ప డుతున్న మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావుపై కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం, ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని బాధిత కృష్ణానగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆయనపై 550 మంది బాధితులు ఎన్నికల్లో పోటి చేస్తారని హెచ్చరించారు. మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులు వి.సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, భవనేశ్వర్‌రెడ్డి, లక్ష్మి, సువర్ణ, పరుశురామ్, సాల్మన్ తదిత రులు మాట్లాడుతూ కాప్రా రెవెన్యూ మండలం పరిధిలోని వంపుగూడలోని 62 ఎకరాల్లో వేసిన వెంచర్లో తాము ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రేమ్‌సాగర్‌రావు ఎమ్మెల్సీగా ఉండటంతో ఆయన కళ్లు తమ ప్లాట్స్‌పై పడ్డాయని, తమ ప్లాట్స్ అక్రమించుకోవడమే కాకుండా తమపైన దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## రైళ్లలో టపాసులు, పేలుడు స్వభావ వస్తువులు నిషేధం

**ద.మ.రైల్వే సూచన**

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికులు రైళ్లలో టపాసులు, మండే స్వభావం కలిగిన వస్తువులను వెంట తీసుకుని వెళ్లొద్దని ద.మ.రైల్వే సూచించింది. రైళ్లలో, రైల్వే స్టేషన్లలో ఇలాంటి పదార్థాలను తీసుకుని వెళ్లడం వల్ల ప్రయాణికుల భద్రతకు తీవ్ర ముప్పుగా పరిగణించడమే కాకుండా ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంది. ఈమేరకు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రైళ్లలో పేలుడు స్వభావం కలిగిన పదార్థాలు, టపాసులు వంటి ప్రమాదకర వస్తువులను తీసుకుని వెళ్లడాన్ని నియంత్రించడం కోసం అన్ని ప్రధాన స్టేషన్ల వద్ద రైల్వే భద్రతా సిబ్బంది ప్రత్యేక బృందాలను, క్విక్ రియాక్షన్ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ బృందాలు సాధారణ దుస్తుల్లో ఉండి స్నిఫర్ డాగ్స్ సాయంతో నిషేధిత వస్తువును తీసుకుని వెళ్లే ప్రయాణికులపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా, నిఘా కోసం సిసిటివిని ఏర్పాటు చేసి 24 గంటల పాటు శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన సిబ్బందితో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రయాణికులకు సురక్షిత రైలు ప్రయాణాన్ని నిర్ధారించడానికి రైలు ప్రయాణికుల సహాయాన్ని కోరుతుందని ద.మ.రైల్వే విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14